పెరిగాయి. దానితో, తమ పెద్దలు కూలీ పనులకు వెళ్లడం అంతగా ఇష్టపడక పోయినప్పటికీ, దేవ్‌లా తరం ఎదిగే నాటికి మారిన ఆర్థిక, సామాజిక పరిస్థితులలో అన్ని ప్రాంతాల, అన్ని తెగల ఆదివాసులు కూలీ పనులకు వెళ్లడం పెరిగింది. ఆమెకు యుక్తవయసు వచ్చే నాటికి ఆ ప్రాంతంలోని అనేక గ్రామాలలో విప్లవ ప్రజాసంఘాలు బలపడ్డాయి. కానీ కామ్రేడ్ దేవ్‌లా గ్రామం, దాని చుట్టు పక్కల గ్రామాలలో సంఘ కార్యకలాపాలు పెద్దగా నడిచేవి కావు.

కామ్రేడ్ దేవ్‌లా, వరుసైన యువకునితో తమ పెద్దలు కుదిర్చిన వివాహాన్ని చేసుకుంది. పెళ్లి అయ్యాక దేవ్‌లా కసంసూర్ ఏరియాలోని అత్తారింటికి రేగడిగుట్టకు చేరింది. వారికి ఒక పాప పుట్టింది. కాపురం సాఫీగా సాగుతుండగానే కుటుంబ కలహాలలో భాగంగా ఇంటి వాళ్లే దేవ్‌లా చేతబడి చేస్తుందనే ఆరోపణలు చేశారు. కుటుంబాలలో కానీ, ఊర్లలో కానీ ఇంకే ఆరోపణలు ఎదురైనా తప్పు ఒప్పుకోవడాలు, దండగలు చెల్లించడాలతో ఆదివాసలు సర్దుకోవచ్చు కానీ చేతబడి ఆరోపణ ఎదురైందంటే మాత్రం అది తిరుగులేని ఆయుధం. దాన్ని తట్టుకోవడం ఎంత మాత్రం సాధారణ విషయం కాదు. కుటుంబం నుండి, ఊరి నుండి బహిష్కరణే వారికి తప్పని శిక్ష. ఆ శిక్ష తెగ పెద్దలు ప్రత్యక్షంగా విధిస్తారు లేద ఆ కుటుంబం మీద వత్తిడి తెచ్చి తమ కక్ష సాధించుకోవడంలో భాగంగా 'చేతబడి' ఆరోపితులను ఊరి నుంచి పంపించేసి 'పీడ' విరుగడ చేసుకుంటారు. వినని మొండి ఘటాలుంటే ఏదో కుట్ర పన్ని వారిని సజీవంగా తుదముట్టిస్తారు. ఆస్తిపై అలాగే సంతానంపై హక్కు లేని దేవ్‌లా చేతబడి ఆరోపణ ఎదురయ్యాక తన పొత్తిళ్లలోని చిన్నారిని తండ్రి వద్దే వదిలి అత్తారింటి నుండి తల్లిగారింటికి చేరక తప్పలేదు. అదే ఆమె జీవితంలో ఒక కీలకమైన మలుపుకు దారి తీసింది. తనపై వచ్చిన తప్పుడు ఆరోపణలతో కుమిలిపోతూ తల్లిగారింటికి వస్తే అక్కడ కుటుంబీకుల ఈసడింపులు, గ్రామస్థుల నిరాదరణ మధ్య దేవ్‌లా దిక్కుతోచని స్థితిలో తన భవిష్యత్ గురించి ఎంతగానో ఆలోచించేది.

గడ్‌చిరోలీ జిల్లా ఏటపల్లి తాలూకా కసంసూర్ ఏరియాను ఆనుకొనే దేవ్‌లా గ్రామం ఉండడంతో ప్రజల రెండు ప్రాంతాల ప్రజల మధ్య చుట్టరికాలు ఎక్కువే ఉండేవి. కసంసూర్ ప్రాంతం నుండి సంఘాల నాయకులు ఫుల్‌బొడ్డి సహ చుట్టు పక్కల గ్రామాలకు వివిధ సందర్భాలలో విప్లవ ప్రచార కార్యక్రమాల కేంపెయిన్‌లకూ వెళ్లేవారు. అలా వెళ్లినవారితో దేవ్‌లాకు మంచి పరిచయాలు ఏర్పడినాయి. దానితో అమె ఇక తన జీవితానికి సరైన మార్గం దొరికిందని ఎంతో సంతోషించింది. సంఘ నాయకుల ద్వార ఆమె ప్రాథమిక విప్లవ రాజకీయాలు తెలుసుకుంది. అందులో భాగంగా ఆమె స్త్రీ పురుషులు సమానమనే ప్రజాస్వామిక భావనను అర్థం చేసుకుంది. మగాళ్ల పెత్తనం కింద ఆడాళ్లు పడి ఉండాల్సిన అవసరం అదనేది అమెను బాగా ఆకట్టుకుంది. 'న స్త్రీ స్వాతంత్ర మర్హతి' అన్న మనుస్మృతి నీతి ఆదివాసులలోనూ బలంగానే పాతుకుపోయింది. ఇక దానిపై పోరాడాలనే దేవ్‌లా నిశ్చయించుకుంది. కానీ,



# ఝంకార్

సంచిక : 35 జూలై-డిసంబర్-2021

దండకారణ్య చేతనా నాట్య మంచ్ సాహిత్య - సాంస్కృతిక పత్రిక

మీ నెత్తుటితో తడిసిన జెండా విశ్వ వీధులలో ఎగరేస్తాం!



విజయం తథ్యం' అంటూ ప్రగాఢ విశ్వాసంతో, పూర్తి భరోసాతో చేర్చిన సందేశం గెరిల్లాలకు ఎంతో స్ఫూర్తిని ఇస్తుంది. వారిద్దరూ తుదివరకూ భారత నూతన ప్రజాతంత్ర విప్లవ విజయానికై ఎంతగానో ఆకాంక్షించారు.

కామ్రేడ్ భుజంగారావుగారు విప్లవోద్యమంలో రాష్ట్ర స్థాయి కేడర్‌గా గుర్తింపు పొంది విప్లవ బాధ్యతలు నిర్వహించగా అమ్మ రాజకీయ స్థాయి జిల్లా స్తాయిగా పార్టీ గుర్తించడంపై తాను స్పందిస్తూ తనకు ఏ స్తాయీ అవసరంలేదనీ, తుదివరకూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సభ్యురాలుగానే గుర్తింపు కలిగి ఉండడమే తనకు సర్వోన్నతమనీ, సగర్వంగా, సంతోషంగా ఉంటుందనీ కాదనలేని జవాబిచ్చిన లలితగారు చివరివరకూ గొప్ప అంకిత భావంతో, విశ్వసనీయమైన ఒక పార్టీ సభ్యురాలుగానే ఉంటూ క్షణ క్షణం విప్లవాన్ని కాంక్షిస్తూ తుదిశ్వాస విడిచింది. చివరి రోజులలో గుల్బర్గాలోని తన కుమారుడి నివాసంలో గుండెపోటుతో కన్నుమూసిన ఆలూరి లలిత గారి విప్లవ సేవలు చిరస్మరణీయం. ఆమెకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ వినమ్రంగా తలవంచి విప్లవ జోహార్లర్పిస్తోంది.

**ఎర్రమందారాలు**

## పితృస్వామ్యంపై తుదివరకు పోరు వదలని విప్లవ వీరాంగన కామ్రేడ్ రూపీ అమర్ రహే



కామ్రేడ్ రూపీ గడ్‌చిరోలీ జిల్లా ధరోనా తాలూకా ఫుల్‌బొడ్డి ఊళ్లో ఒక మాడియా తెగ పేద ఆదివాసీ కుటుంబంలో పుట్టింది. ఆమెకు తమ తల్లి తండ్రులు దేవ్‌లా అని పేరు పెట్టుకున్నారు. అందరాదివాసీ పేద ఆడపిల్లలలాగే దేవ్‌లా చదువు సంధ్యలకు నోచుకోకుండా చిన్నతనం నుండే శ్రమజీవిగా పెరిగింది. ఇంట్లో అన్ని పనులు చేస్తూనే అడవిలో ఇప్పపూలు, తునికి పండ్లు, సేకరించుకోవడం, కందమూలాలు తవ్వుకొని తేవడం, పెద్దవాళ్లతో కలిసి పొలం పనులలో పాల్గొనడం చేసేది. దేవ్‌లా కూలీ పనులకు ఎదిగేనాటికే ఆ ప్రాంతంలో విప్లవోద్యమం ఫలితంగా వెదురు నరికే కూలీ రేట్లు, తునికి ఆకు కోత కూలీ రెట్లు దేశంలో మరెక్కడా లేని విధంగా ప్రజా పోరాటాలతో

లోటే. కానీ, విప్లవోద్యమం కచ్చితంగా అమరుల త్యాగాలకు వన్నె తెచ్చే ఎర్రజెండాను మరింత ఎరుపెక్కించే నూతన వారసులను సృష్టించుకుంటుంది. దండకారణ్య విప్లవోద్యమ చరిత్రలో కామ్రేడ్ శోబ్రాయ్ అందించిన విప్లవ సేవలు అజరం, ఆయన ఆశయాలు అమరం అని నిరూపిస్తుంది.

## కామ్రేడ్ ఆలూరి లలిత (అమ్మ) అమర్ రహే



21 నవంబర్ ఆదివారం నాడు కామ్రేడ్ ఆలూరి లలిత గారు తన 76వ యేటా గుండెపోటు తో తుదిశ్వాస విడిచారు. ఆమె మరణం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీ విప్లవ జోహార్లర్పిస్తోంది. వారి బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపం తెలియచేస్తూంది.

కామ్రేడ్ లలిత, భుజంగారావులకు ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు కాగా వారు తమ ముగ్గురు కూతుళ్లను విప్లవోద్యమంలోకి నడిపించగలిగిన ఆ తల్లి తండ్రులు తమ ఏకైక కొడుకును వదలి దశాబ్ద కాలం రహస్య జీవితంలో ఉంటూ పార్టీ అప్పగించిన విప్లవ బాధ్యతలన్నీ పట్టుదలతో నెరవేర్చారు. వారిద్దరూ వామపక్ష భావాలతో విప్లవోద్యమం పక్షమే నిలుస్తూ దృఢంగా నిలిచారు. 1985-86 నుండి దాదాపు దశాబ్ద కాలం వరకూ దండకారణ్య ఉద్యమ నాయకత్వానికి కామ్రేడ్స్ భుజంగారావుగారు పెద్దన్నగా, లలితగారు అమ్మగా ఉంటూ గురుతరమైన విప్లవ బాధ్యతలు నిర్వహించారు. పార్టీ ఏర్పరిచిన రహస్య డెన్‌లలో ఉంటూ శతృవు కళ్లు కప్పి అద్భుతంగా తమ విప్లవ సేవలు కొనసాగించారు. రహస్య జీవితంలో పెద్దన్నతో పాటు తానూ ప్రభాత్ పత్రికా నిర్వహణలో ఉంటూ పోలీసుల కళ్లు కప్పి పెద్ద పెద్ద బండిల్స్ నగరం నుండి అడవికి చాకచక్యంగా చేరవేయడంలో ఆమె పోషించిన పాత్ర విప్లవోద్యమంలో ప్రతిభావంతమైన మహిళల సేవలకు ఒక పర్యాయాలు పెద్దన్నతో అమ్మ అడవిలో లేనప్పటికీ ఆయన గెరిల్లాలతో పంచుకున్న చెదిరిపోని అనభవాలు ఆ తర్వాత ఆయన ఆమెతో పంచుకున్న ప్రజాయుద్ధ స్మృతులు తుదివరకూ ఆమెకు ఎంతో ప్రేరణగా నిలిచాయనడానికి ఆమె చివరి దశలో (2017లో) గెరిల్లాలకు అందచేసిన సందేశమే చాటిచెపుతుంది. ‘మన పార్టీ నాయకత్వంలో భారత విప్లవోద్యమ

## సంపాదకీయం

# పీఎల్‌జీఏ నాయకత్వంతో ఆపరేషన్ సమాధాన్–ప్రహార్‌ను తిప్పి కొట్టిన విప్లవ ప్రజలకు విప్లవ జేజేలు

ఐదు దశాబ్దాలకు పైగా మన దేశంలో ప్రజాయుద్ధానికి నాయకత్వం వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) 2 డిసెంబర్ 2000 నాడు ప్రజా విముక్తి గెరిల్లా సైన్యాన్ని నిర్మించింది. 'విప్లవ పార్టీ లేకుండా విప్లవమే లేదు' అంటూ విప్లవ పార్టీ ప్రాముఖ్యతను ఎత్తిపట్టిన మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ బోధనకు, 'ప్రజా సైన్యం లేకుండా ప్రజలకు ఏమీ లేదు' అంటూ మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ మావో చేసిన బోధనను అన్వయిస్తూ చేసిన విప్లవ కృషి ఫలితంగా పీఎల్‌జీఏ ఆవిర్భవించింది. ఇప్పటికీ ఆ వీర పీఎల్‌జీఏకు సరిగ్గా 20 ఏళ్లు పూర్తయ్యాయి. అది నేడు భారత పీడిత ప్రజల ఆశాదీపంగా, ప్రపంచ విప్లవ ప్రజలకు ఆదర్శంగా ప్రపంచ ప్రజాసైన్యాలలో ఒక డిటాచ్‌మెంట్‌గా నవయవ్వన ప్రాయంలో ఉంది. అది భారత దోపిడీ పాలక వర్గాల విప్లవ అణచివేత కేంపెయిన్‌ల మధ్య పుట్టి రాటుతేలుతూ పురోగమిస్తున్నది. దాని సమూల నిర్మూలనకు సామ్రాజ్యవాదులతో కలిసి భారత పాలక వర్గాలు వేగిరపడుతున్నవి. కానీ, అది సాధ్యం కాదనీ, సీపీఐ (మావోయిస్టు) నాయకత్వంలో ఏర్పడిన ఆ వీర పీఎల్‌జీఏకు అండగా నిలిచి కళా సాంస్కృతిక రంగాలలో మనం దృఢంగా పోరాడుదామని ఈ యేడాది వేడుకల సందర్భంగా మరోమారు శపథం చేద్దాం.

2020 డిసెంబర్ 2 నుండి 2021 డిసెంబర్ 2 వరకు పీఎల్‌జీఏ వార్షిక వేడుకలు ఘనంగా జరుపాలనీ కేంద్ర సైనిక కమీషన్ విప్లవ ప్రజాసంఘాలకు, విప్లవ ప్రజలకు, విప్లవ ప్రజాకమిటీలకు (జనతన సర్కార్)కు పిలుపునిచ్చింది. ఆ పిలుపును అందుకున్న మా విప్లవ ప్రజా కళా సాంస్కృతిక సంస్థ ***'చేతనా నాట్య మంచ్'*** గత ఆరు మాసాలకు పైగా యావత్ దండకారణ్య ఉద్యమ ప్రాంతంలో ఆ వేడుకల నిర్వహణలో ఉత్సాహంగా నిమగ్నమైంది. దండకారణ్యంలో దోపిడీ పాలక వర్గాలు మోహరించిన లక్షలాది 'భద్రతా బలగాల' తుపాకుల నీడల మధ్యనే అవి వేలాది విప్లవ ప్రజల అండదండలతో కొనసాగాయి. ......... పాటలతో, .......ఆటలతో విప్లవ ప్రజలను అలరించాయి ..........యుద్ధ గీతాలతో పీఎల్‌జీఏ విజయాలను గానం చేసింది. గడచిన రెండు దశాబ్దాలలో ప్రజాయుద్ధ నిర్వహణలో తమ నులి వెచ్చని నెత్తుర్లను ధారపోసిన సాంస్కృతిక సైనికులతో సహా ప్రజా యుద్ధ వీరులందరికీ 'చేనామం' ముందుగా పేరు పేరునా వినమ్రంగా విప్లవ జోహార్లర్పించింది.

దోపిడీ పాలక వర్గాలు ముఖ్యంగా వర్తమాన బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తులు



చిక్కిన కామ్రేడ్ శోభ్రాయ్‌కి మాత్రం ఎలాంటి వైద్యం అందకుండా నిలిపివేసి అనేక చిత్రహింసల పాల్జేసి తుదకు హైద్రాబాద్‌లో వైద్యుల సమక్షంలోనే 'హత్య' చేశారు. ఇదే పోలీసులు అందించిన అత్యంత కుట్రపూరితమైన హంతక సేవగా నమోదైంది. ఆయన అరెస్టు వార్త విన్న ఆయన కన్న తండ్రి గుండె చెరువు చేసుకొని రెండు దశాబ్దాల తరువాత తన కొడుకును కళ్లార చూసుకొని కడుపునిండా మాట్లాడుతానని గంపెడు ఆశతో ఆస్పత్రికి చేరితే నిర్దాక్షిణ్యంగా పోలీససులు తండ్రి ద్వారా వారి మెరుగైన వైద్య సేవల గుట్టు ప్రపంచం ముందు వెల్లడవుతుందనీ గ్రహించి కడసారి కన్న కొడుకును చూసే అవకాశాన్ని కూడ కాలదన్నారు. ఆస్పత్రి గేట్ల ముందు పోలీసుల పిలుపుకై పడిగాపులు కాస్తున్న శోభ్రాయ్ తండ్రి బాపుకు గుండెపోటుతో కొడుకు మరణించాడనే వార్తను చేరవేశారు. ఆ వృద్ధ తండ్రి గుండెలు బాదుకుంటూ, పోలీసుల ఘాతుకానికి బలైన తన కుమారుడి శవాన్ని తీసుకొని పుట్టెడు దుఃఖంతో స్వగ్రామం చేరాడు.

కా. శోభ్రాయ్ పార్థివ శరీరానికి కొండపల్లిలో బంధు మిత్రులు, ప్రజల సమక్షంలో అత్యంత విషాదకర వాతావరణంలో అంత్యక్రియలు నిర్వహించారు. కొండపెల్లి ప్రజలకు గతంలో కూడ తమకు పని చేసి తమ మధ్య అసువులు బాసిన ప్రజావీరుల చరిత్రలు తెలుసు. కామ్రేడ్ పులి మధునయ్య, కనుకయ్యలాంటి వారిని ఎరిగిన వారు గడ్డం మధూకర్ అంత్యక్రియల సందర్భంగా మరోమారు వారందరినీ తలుచుకొని ప్రత్యేక తెలంగాణ ససాధించుకున్నామన్న మాటే కానీ వేలాది యువ కిశోరాల నెత్తుటి త్యాగాలను సొమ్ము చేసుకొని విద్రోహంతో ఆవిర్భవించిన దొరల తెలంగాణలో ఖాకీల చేతిలో తమ బిడ్డల హత్యలు తప్పడం లేదనీ జనం తెలంగాణే జనం బిడ్డల రక్షణకు పూర్తి హామీనిస్తుందనీ ముచ్చటించుకున్నారు. ఈరోజు తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న ఆ ప్రజాస్వామిక తెలంగాణ కోసం, కామ్రేడ్ శోభ్రాయ్ తన లక్ష్యంగా నిలుపుకొని 22 సంవత్సరాలు అవిశ్రాంతంగా, అలుపెరుగని పోరు చేసిన ప్రజల ప్రజాస్వామిక భారతదేశం కోసం మనమంతా పోరాడుదాం. అదే మనం అమరులకు అర్పించే నిజమైన నివాళి అవుతుంది. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తులు దేశంలో మావోయిస్టు విప్లవోద్యమాన్ని నామరూపాలు లేకుండా సమూలంగా నిర్మూలించాలనే విధ్వంసకర లక్ష్యంతో 'సమాధాన్' పేరుతో ఒక ప్రత్యేక సైనిక ఆపరేషన్‌ను ఐదేళ్ల కాలవ్యవధితో రూపొందించి అందులో భాగంగా ప్రహార్ పేరుతో నిర్ణయాత్మక కేంపెయిన్‌లను నిర్వహిస్తున్న సమయంలో అర్ఫన్‌మౌలా శోభ్రాయ్ మన మధ్య లేకపోవడం మనకు వెంటనే పూడ్చుకోలేని ఒక పెద్ద

అనుభవాన్ని గడించాడు. సీ4ఐ (కమాండ్, కంట్రోల్, కమ్యూనికేషన్, కో-ఆర్డినేషన్)లో తన రంగానికి న్యాయం చేకూర్చిన నేర్పరి ఆయన. 2012లో డీకేలో ఏర్పడిన రెండవ బెటాలియన్‌లో కామ్రేడ్ శోబ్రాయ్ కమ్యూనికేషన్ మాన్‌గా చేరి రెండేళ్లు అందులో పని చేశాడు. ఆ తరువాత ఆయన తిరిగి జోన్ కమ్యూనికేషన్ విభాగానికే బదిలీ అయ్యాడు. యుద్ధం ద్వార యుద్ధాన్ని నేర్చుకుంటూ యుద్ధ అవసరాలు తీర్చడంలో ఒక నమూనాగా నిల్చిన మన శోబ్రాయ్ సదా మనకు చిరస్మరణీయుడు. ఆయన డజన్‌ల సంఖ్యలో పీఎల్‌జీఏ శతృవును దునుమాడిన జీరగూడ సహ అనేక యుద్ధ చర్యలలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. అలాంటి యువ విప్లవకారుడు, నిపుణత కలిగిన టెక్నీషియన్, నిష్ణాతుడైన కమ్యూనికేషన్ మాన్, చురుకైన గెరిల్లా, అనేక రకాల సాంకేతిక పనులలో పారాంగతుడైన కార్మిక వర్గ ఉత్తమ పుత్రుడు, ప్రజల ప్రేమను, కేడర్లతో మంచి ఐక్యతను పార్టీ నాయకత్వ అపార విశ్వాసాన్ని చూరగొన్న నిబద్ధత కలిగిన శోబ్రాయ్ ఒక ఆదర్శ కమ్యూనిస్టు.

కామ్రేడ్ శోబ్రాయ్ తన యవ్వన ప్రాయంలో వివాహం చేసుకున్నాడు. కానీ, ఆ జంట మధ్య వైవాహిక జీవితానికి కావలసిన అన్యోన్యత కొరవడడంతో ఒక ప్రజాస్వామిక వాతావరణంలో వారిద్దరు చర్చించుకొని పార్టీ అనుమతితో 2020 చివర్లో విడిపోవడానికి నిర్ణయం తీసుకున్నారు. కామ్రేడ్ శోబ్రాయ్ తన యూనిట్‌తో పాటు అన్ని పనులలో ఉత్సాహంగా పాల్గొంటున్న సమయంలోనే అనారోగ్య బారిన పడ్డాడు. అప్పటికే పార్టీలో కొంత మంది కామ్రేడ్స్ ద్రోహానికి గురై విషప్రయోగానికి గురికాగా వారు కోలుకోవడానికి వైద్యపరంగా చికిత్స చేయడంలో నిమగ్నమైన డాక్టర్లకు దివారాత్రులు సహకరిస్తూ, మానసికంగా వారి మనో నిబ్బరాన్ని పెంచడానికి మంచి కృషి చేశాడు. ఆ క్రమంలో ఆయన 2021 మే చివర్లో జబ్బుపడ్డాడు. ఇక ఆ జబ్బు నుండి ఆయన కోలుకోలేకపోయాడు. గెరిల్లా డాక్టర్లు ఆయనను కాపాడుకోవడానికి అహర్నిషలు ఆయనకు వైద్య సేవలు అందించారు. అయినప్పటికీ ఆ జబ్బు కుదుటపడకపోవడంతో ఆయన్ని మెరుగైన వైద్యానికి పార్టీ బయటికి పంపింది. కానీ, జూన్ 2నాడు ప్రయాణంలోనే మార్గమధ్యంలో వరంగల్ సమీపంలో ఆయన శతృవు చేత చిక్కాడు.

కొరోనా మహమ్మారీ బారీనపడి నక్సలైట్లు మృత్యువాత పడుతున్నారనీ శోబ్రాయ్ కూడ కొరోనా పీడితుడేననీ, వారు బయటకు వస్తే వారికి ప్రభుత్వం అన్ని రకాల మెరుగైన వైద్యాన్ని అందిస్తుందనీ గోబెల్స్ ప్రచారాన్ని లంఖించుకున్న పోలీసులు ప్రమాదవశాత్తు వారి చేతికి



ప్రకటించిన 8 మాసాల నిర్ణయాత్మక ప్రహార్ (దాడి) కేంపెయిన్ మధ్యనే పీఎల్‌జీఏ వార్షిక వేడుకలు జరుపుకోవాలనీ, ఆ సైనిక కేంపెయిన్‌ను ఓడించాలనీ పీఎల్‌జీఏ కోరింది. చేనామం కార్యకలాపాలన్నీ బ్రాహ్మణీయ హిందుత్వ పాలకుల దాడులను, కుట్రలను గేలి చేస్తూ అత్యంత అంకితభావంతో విప్లవ ప్రజల మధ్య తన కార్యక్రమాలకు పూనుకుంది.

సరిగ్గా ఈ కాలంలోనే మరోవైపు పొరుగునున్న తెలంగాణ రాష్ట్రంలో దోపిడీ పాలక వర్గాల బంటు కేసీఆర్ టీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 16 విప్లవ, ప్రగతిశీల, ప్రజాస్వామిక, హక్కుల ప్రజాసంఘాలను నిషేధించి తన ఫాసిస్టు స్వభావాన్ని చాటుకోవడమే కాకుండా ఆ చర్య ద్వార ప్రజాస్వామిక తెలంగాణ ప్రాసంగికతను ప్రజలు మరింత స్పష్టంగా గుర్తించి దాని కోసం పోరాడేలా చేసింది. ప్రహార్ దాడికి, ప్రభుత్వ నిషేధానికి మధ్య విడదీయరాని సంబంధం ఉంది. చాలా కాలంగా ఆ సంస్థలపై ఆ రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రకటిత నిషేధం ఈ చర్యతో  లాంచనంగా అధికారిక ప్రకటనపై ముద్ర వేసుకోవడంతో పాటు నిన్నటివరకు భారత నూతన ప్రజాతంత్ర విప్లవోద్యమంలో తలమానికంగా ఉన్న ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రజల వద్దకు నిర్ణయాత్మక ఫాసిస్టు ప్రహార్ దాడి ఘాతుకాలు వెళ్లకూడదనీ, ఆ ప్రజలకు వాటి వివరాలు అందకూడదనీ, వారు ప్రజాయుద్ధం పక్షాన నిలవకూడదనే ఒక దూరదృష్టితోనే పాలకులు ఆ దుర్మార్గానికి పాల్పడ్డారు. ఈ ఫాసిస్టు చర్యను 'చేతనా నాట్య మంచ్' తన ఆట పాటల ద్వార సాంస్కృతిక ప్రదర్శనల ద్వార దండకారణ్య ప్రజల మధ్య తీవ్రంగా ఖండించి నిషేధ ఎత్తివేతకై నడుం బిగించిన సమస్త ప్రజాస్వామిక, లౌకిక, విప్లవ శక్తులతో, సంస్థలతో భుజం భుజం కలిపి నడుద్దామనీ, గొంతు కలిపి నినదిద్దామనీ విప్లవ ప్రజలను కోరింది. నిషేధిత ప్రజా సంస్థలలో విప్లవ రచయితల సంఘం, ప్రజా కళా మండలి కూడ ఉండడం గమనార్హం. అవి విప్లవ ప్రజలకు విప్లవావశ్యకతను తెలియచెప్పే సాహితీ కళా సంస్థలు మాత్రమే. అవి సాయుధ సంస్థలు కానే కావు. అవి విశాల ప్రజారాసుల మధ్య చట్ట బద్ధంగా భారత ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను పదునెక్కిస్తున్న పూర్తి ప్రజాస్వామిక పోరాట సంస్థలు. కానీ బహిరంగంగా వాటి ఉనికినే భరించలేక పోతున్న తెరాస ప్రభుత్వం నిషేధిత చర్య ద్వారా తన ఫాసిస్టు స్వభావాన్ని చాటుకుంది. నిషేధం పూర్తిగా అమలులోకి రాకముందు నుండే ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రజా రచయితలను, కళాకారులను కటకటాల వెనుకకు తోయసాగింది. జనం కోసం కలం పట్టి, కాలుకు గజ్జె కట్టి, పాటకు దరువులేస్తూ, పాదం కలుపుతూ తమ ఆటపాటలతో విప్లవ ప్రజలను అలరించిన రచయితల, కళాకారుల విడుదలకు మనమూ పూనుకుందామనీ, మనమూ నినదిద్దామనీ, మనమూ నిలబడుదామనీ సోదర సాంస్కృతిక సంస్థగా, గత 20 సంవత్సరాలుగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర దోపిడీ ప్రభుత్వ నిషేధాన్ని అనుభవిస్తూ, లక్షలాది ప్రజల మధ్య విప్లవాన్ని గానం చేస్తూ, పీడిత ప్రజల తక్షణ విప్లవావశ్యకతను

వివరిస్తున్న 'చేనామం' మీతో మేమంటూ ప్రతిజ్ఞ చేసింది. 'అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతి నాపలేరు. అరెస్టులను సాగించి విప్లవాన్ని ఆపలేరు' అంటూ 1980లలోనే అమర కవి, కళాకారుడు, గాయకుడు కామ్రేడ్ చెఱబండరాజు వినిపించిన అమర గీతాన్ని గుర్తు చేసుకుంది.

విప్లవ సాహితీ సాంస్కృతిక సంస్థల శక్తినెరిగిన దోపిడీ పాలకులు సరిగ్గా సమాధాన్-ప్రహార్ దాడుల మధ్య తమ నిషేధాస్త్రాన్ని ప్రయోగించాయి. సాంస్కృతిక సైనికులైన రచయితలు, కళాకారులు తమ కలాల ద్వార, కళల ద్వార, సాయుధ సైనికులకు శక్తిని, ఉత్సాహన్ని ఇవ్వడమే కాదు, ప్రజల మనసులను హృదయాలను సాయుధం చేసే గొప్ప ఆయుధాలనే ఎరుకతోనే సైనిక ప్రహార్ సంచాలకులు నిషేధాస్త్రాన్ని ప్రయోగించారు. అయితేనేం! ఆ నిషేధ ఎత్తివేత డిమాండ్ ఒక చట్టబద్ధ, శాంతియుత సమరంగా రంగం మీదికి వచ్చింది. వేలాది కంఠాలు నిషేధం ఎత్తివేయాలని నినదించాయి. అడవులలో మేమూ గొంతెత్తాం.

దశాబ్దాల నిషేధం మధ్యనే నెత్తుర్లు చిందిస్తున్న మా సంస్థ కళాకారులు జనం మధ్య సాయుధ విప్లవ రాజకీయాలను ఊరూరా, వాడ వాడా వినిపిస్తూ పీఎల్‌జీఏ రక్షణలో వార్షిక ఉత్సవాల సందర్భంగా ప్రహార్ ఓటమికై దృఢంగా నిలిచింది. ఆపరేషన్ ప్రహార్‌ను ఓడిద్దామనీ అడవులు ప్రతిధ్వనించేలా నినదించింది. అందుకు వందలాది రచయితలతో, కళాకారులతో కార్యశాలలను నిర్వహించింది. వేలాది ప్రజా కళాకారులతో సామూహిక నృత్య రూపం 'కళాగజ్జెప్'లను జరుపుకుంది. ఇంకా అనేక కళారూపాలను సృష్టించింది. తుదకు తన లక్ష్యంలో పీఎల్‌జీఏతో కలిసి విజయం సాధించింది. 8 మాసాల సైనిక నిర్ణయాత్మక దాడి ప్రహార్ ఓటమి పాలైందని దండకారణ్య సైనిక కమీషన్ చేసిన ప్రకటనతో సంతోషించి ఇక ఆ వేడుకల నిర్వహణకు సన్నద్ధమైంది. రండి, విజయ వేడుకలను చురుకైన ఆత్మరక్షణలో ఘనంగా జనం మధ్య జరుపుకుందాం. ఇంకెన్ని ప్రహార్లు ఎదురైనా ప్రజాయుద్ధం అజేయమని నినదిద్దాం. అందుకు ఎంతటి త్యాగానికైనా మేం సంసిద్ధం అంటూ అమరుల త్యాగాలను సంస్మరించు కుందాం.

గమనిక: ఈ సంచిక విడుదలకు కొద్ది ముందు తెలంగాణలో ప్రజాసంఘాలపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఎత్తివేసిందనే వార్త వెలువడింది. దండకారణ్యంలో ప్రహార్ దాడి ఓటమితో పాటు నిషేధ ఎత్తివేత పోరాటంలో సాధించిన ప్రజల విజయానికి మా విప్లవ జేజేలు.

సంపాదక మండలి.



డెంటిస్టుగా పరిష్కరించడం నేర్చుకున్నాడు. పూర్తిగా చెడిపోయిన పుప్పి పండ్లు ఎనీస్థీషియా ఇచ్చి తీసేయడం, సిమెంట్ వేయడం, కొత్త పండ్లు బిగించడానికి కొలతలు తీసుకొని వాటిని ఫిక్స్ చేయడం, స్కేలింగ్ చేయడం మున్నగు పంటి సమస్యలను పరిష్కరించడంలో నేర్పరి అయ్యాడు మన బేర్‌ఫుట్ డాక్టర్ శోబ్రాయ్. ఆయన యూనిట్‌లో ఆయనే జనరల్ డాక్టర్ బాధ్యతలు చూసేవాడు. జనరేటర్‌ల రిపేరింగ్‌లో తనకు తానే సాటిగా ఎదిగాడు. ఈ విధంగా ఎన్నో రకాలుగా అనుభవ సుసంపన్నుడైన శక్తియుక్తులు కలగిన ఒక డైనమిక్ కామ్రేడ్ *అర్ఫన్‌మౌలా* (జాక్ ఆఫ్ ఆల్ ట్రేడ్స్) మన శోబ్రాయ్. ఈరోజు ఆయన భౌతికంగా మన మధ్య లేని లోటును ఆయన నుండి శిక్షణ పొంది ఎదిగి వచ్చిన కామ్రేడ్స్ ఆయన ఆదర్శాలను, పట్టుదలను, సేవాభావాన్ని, అంకితభావాన్ని పూర్తిగా జీర్ణం చేసుకొని ఆయన ఆశయాల మార్గంలో పురోగమించడం ద్వారానే పూర్తవుతుంది.

పార్టీలో పెరుగుతున్న అవసరాల రీత్యా కామ్రేడ్ శోబ్రాయ్‌ని పార్టీ 2017లో దక్షిణ సబ్‌జోన్‌కు బదిలీ చేసింది. అక్కడ కొద్ది రోజులు 9వ ప్లాటూన్‌లో ఉండి ఆ తరువాత అక్కడ కమ్యూనికేషన్ విభాగ బాధ్యునిగా బాధ్యతలు చేపట్టాడు. అక్కడ కూడ అనతికాలంలోనే పార్టీ కేడర్ల, పీఎల్‌జీఏ గెరిల్లాల, విప్లవ ప్రజల అపార విశ్వాసాన్ని చూరగొన్నాడు. కమ్యూనికేషన్ రంగంలో వస్తున్న అనేక విప్లవాత్మక మార్పులను కామ్రేడ్ శోబ్రాయ్ చాలా అధ్యయనం చేసేవాడు. తనకు ఇంగ్లిష్ భాషపై పట్టు లేనప్పటికీ దానిని అర్థం చేసుకోవడానికి పట్టుదలగా కృషి చేసేవాడు. ఆయన డీకే కామ్రేడ్స్‌తో పాటు పరిసర జోన్‌ల కామ్రేడ్స్‌కు శిక్షణనివ్వడమే కాకుండా ఆ రంగానికి సంబంధించిన అక్కడి అవసరాలను కూడ తీర్చేవాడు. సమయం చిక్కినపుడు లేద ప్రజా ద్రోహులను శిక్షించే ప్రత్యేక కేంపెయిన్‌ల సందర్భంగా ప్రజాపనిలో నిమగ్నమైన కామ్రేడ్స్ వెంట ఉంటూ గ్రామాలలోని మార్పులను వారికి వివరిస్తూ పోలీసు ఇన్ఫార్మర్లను శిక్షించడంలో వారికి తోడ్పడేవాడు. శత్రువు నుండి దాడులలో గెరిల్లాలు స్వాధీనపరుచుకున్న దయాగ్రాంలను, సెట్లను, మొబైల్ ఫోన్ల ఆప్‌లను నిశితంగా పరిశీలించి వాటిని అర్థం చేసుకొని వాటికి ప్రతిగా ప్రజాయుద్ధంలో అనేక నూతన టెక్నిక్‌లను అభివృద్ధిపరిచేవాడు. ఇలా ఆయన అన్ని రంగాలలో ప్రవేశాన్ని గడించి తనదైన రంగంలో నిష్ణాతుడై ప్రజాయుద్ధ అవసరాలను తీర్చడంలో సర్వస్వాన్ని ధారపోసిన మంచి విప్లవ కమ్యూనిస్టు ఆయన. ఆయన ప్రజాయుద్ధంలో భాగమై అనేక దాడులలో గెరిల్లాల వెంట ఉంటూ వారి కమ్యూనికేషన్ అవసరాలను తీరుస్తూ తానూ యుద్ధ చర్యల

ఆయన అందుబాటులో ఉన్నాడంటే చాలా భరోసాగా ఉండేవారు. విప్లవకారుల గాలింపు చర్యలలో భాగంగా గ్రామాల్లోకి పోలీసులు వచ్చి పిచ్చి కోపంతో ప్రజలు నీళ్లు తాగే బోరింగ్‌లను చెడగొడితే ఊరి ప్రజలు వచ్చి ఆ ఘాతుకాన్ని శోబ్రాయ్‌కి చెప్పుకొని దానిని బాగుచేసివ్వాలనీ ఆయన్ని తమ వెంట తీసుకెళ్లేవారు. వారి రేడియోలు, గడియారాలు, మొబైల్ ఫోన్‌లు ఇలా దేనికి మరమ్మత్తు కావలసి వచ్చినా నిస్సంకోచంగా ఆయన వద్దకు చేరిపోయెవారు. ప్రజలను లోబర్చుకోవడానికి పోలీసులు గత అనేక సంవత్సరాలుగా విప్లవోద్యమ ప్రాంతాలలో *సివిక్ ఆక్షన్ ప్రోగ్రాం* ల పేరుతో అమలు పరుస్తున్న బూటకపు సంస్కరణలలో భాగంగా ససోలార్ లైట్లు, బ్యాటరీలు, పెద్ద పెద్ద పానెల్‌లు అందించి చేతులు దులుపుకుంటున్నారు. కానీ, అవి తొందరలోనే చెడిపోయి రిపేరింగ్ కావలసి వచ్చేది. అడవిలో వాటిని రిపేర్ చేసి ప్రజలకు అందించేవారు మావోయిస్టులు తప్ప మరెవ్వరూ ఉండరు. అందుకే ప్రజలు అలాంటి పనులకు తాము అమితంగా ప్రేమించే శోబ్రాయ్ వద్దకే చేరుకునేవారు. ఆయన కూడ తనకు ఎంతటి పనుల వత్తిడిలో ఉన్నప్పటికీ ప్రజల పనులు చేసిపెట్టడానికి ఎంతో ఆసక్తి కనపర్చేది. ఆపరేషన్ హాకా సమయంలో మాడ్ ఆదివాసుల సమస్యలను తెలుసుకోవడానికి కీర్తి శేషులు బీడీ శర్మ గారు తన మిత్రులతో మాడ్ వస్తుండగా దారిలో వారి వాహనం బురదలో దిగబడిపోయి వారు ఎటూ పాలుపోక నిశ్చేష్టులై నిలబడిపోగా ఆ దారిన వెళ్తున్న శోబ్రాయ్ గమనించి వెంటనే ఊరి రైతులను తీసుకెళ్లి వారి వాహనాన్ని బయటకు లాగించిన ఘటన వారు ఎన్నటికీ మరిచిపోలేదు. వారికి శోబ్రాయ్ తెలియదు. కానీ శోబ్రాయ్ వారిని గుర్తు పట్టి వారి మిషన్ నిర్విఘ్నంగా త్వరగా పూర్తవ్వాలని బాధ్యతగా సహకరించాడు. ఆయన తన శక్తి మేరకు తోటి కామ్రేడ్స్‌కు ఎవరికైనా వారు ఆపదలో ఉన్నపుడు పూర్తి సేవాభావంతో ఆదుకునేవాడు. అమరుడు కత్తి మోహన్‌రావు బైపోలార్ జబ్బుతో మతిస్థిమితం కోల్పోయి వ్యవహరిస్తున్నపుడు కామ్రేడ్ శోబ్రాయ్ సోదర విప్లవకారుడిగా ఆయనకు అందించిన సేవలు తుదివరకు కామ్రేడ్ మోహన్‌రావు గుర్తు చేసుకునేవాడు. ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఏ విప్లవకారుడికి ఏ సమస్య వచ్చినా అది తనదేనన్న గొప్ప కామ్రేడ్లీ భావనతో వారికి సేవలందించే వాడు. ఆయన విప్లవ ప్రజలతోనూ అంతే సేవాభావంతో, నమ్రతగా ఉండేవాడు.

కామ్రేడ్ 2017లో పార్టీ అవసరాల కోసం డెంటల్ విభాగంలోకి ప్రవేశించి పండ్ల సమస్యలతో బాధపడుతున్న వందలాది మంది కామ్రేడ్స్ పండ్ల సమస్యను ఒక మంచి అనుభవం ఉన్న



స్మరణ

ఎర్రమందారాలు

# బహుముఖ ప్రజ్ఞాశాలి కామ్రేడ్ శోబ్రాయ్ విప్లవ సేవలు విస్మరణీయం, అనుసరణీయం



కా. శోబ్రాయ్ (గడ్డం మధూకర్) కోమురం భీం అసిఫాబాద్ జిల్లా, పెంచికలపేట మండలం, కొండపల్లి గ్రామంలో 38 సం. క్రితం ఒక పేద రైతు కుటుంబంలో విమల, బాపులకు పుట్టాడు. మధూకర్ 9వ తరగతి వరకు చదువుకున్నాడు. 1999లో తన 16 ఏళ్ల వయస్సులోనే విప్లవోద్యమంలో చేరాడు. కా. గడ్డం మధూకర్ బాబాసాగర్ స్కూల్‌లో చదువుతూ ఉద్యమంలో చేరాడు. ఆయన మొదట1999లో సిర్పూర్ దళంలో దళ సభ్యుడుగా పనిచేశాడు. అక్కడ ఆయన స్క్రీన్ ప్రింటింగ్ నేర్చుకొని, కరపత్రాలు ప్రచురించాడు. 2000 సం.లో బోథ్ దళానికి బదిలీ అయి ఆ సంవత్సరం చివరి వరకు అక్కడే పని చేసాడు. ఆయనలోని చురుకుదనం, కొత్త విషయాలు నేర్చుకోవడంలో జిజ్ఞాస, కష్టపడే మనస్తత్వం, అంకిత భావం గుర్తించిన పార్టీ ఆయన్ని దండకారణ్యానికి బదిలీ చేయాలని నిర్ణయించింది. పార్టీ నిర్ణయాన్ని స్వాగతించి ఎంతో సంతోషంగా ఆయన దండకారణ్యానికి వెళ్లడానికి సిద్ధమయ్యాడు.

2001 జనవరిలో అదిలాబాద్ నుండి కామ్రేడ్ మధూకర్ దండకారణ్యానికి చేరుకొని అక్కడ ఆయన శోబ్రాయ్ పేరుతో తుదివరకు టెక్నికల్ రంగంలోనే తన విప్లవసేవలను అందించాడు. కామ్రేడ్ శోబ్రాయ్ పాఠశాలలో చదువుకున్నది తక్కువే కాని విప్లవోద్యమంలో తన స్వంత చొరవతో, పట్టుదలతో, చాలా కష్టపడి అనేక కొత్త విషయాలను నేర్చుకోవడమే

కాదు, వాటిలో మంచి ప్రావిణ్యాన్ని సంపాదించాడు. నిజానికి పట్టభద్రులైన మేధావులు సైతం అబ్బురపడే విధంగా తనలోని ప్రజ్ఞాపాటవాలను విప్లవోద్యమానికి అంకితం చేశాడు. దండకారణ్యానికి చేరిన కామ్రేడ్ శోబ్రాయ్ మొదట 2002లో అక్కడ ఆయుధాల తయారీ కోసం నిర్వహించిన పైలట్ ప్రాజెక్ట్‌లో పాల్గొని వందలాది తుపాకులు తయారు చేయడంలో భాగమై ఆ పనిలో మంచి పట్టు సంపాదించాడు. అక్కడి నుండి ఏఓబీకి అదే టీంలో సభ్యుడిగా వెళ్లి అక్కడ కూడ ఆయుధాల తయారీలో భాగమయ్యాడు. ఆయుధాల తయారీలో ఉన్నపుడే ఆయన జనరేటర్‌ల రిపేరింగ్‌లో కొంత ప్రవేశం పొందాడు. అదే సమయంలో దండకారణ్యంలో పెంపొందుతున్న యుద్ధ అవసరాలను తీర్చుకోవడానికి పార్టీ ఏర్పాటు ఏర్పర్చిన కమ్యూనికేషన్ విభాగంలోకి కామ్రేడ్ శోబ్రాయ్‌ని పార్టీ బదిలీ చేసింది. ఇక ఆయన చివరివరకు అందులోనే ఉండి ఆ రంగానికి అద్భుతమైన సేవలు అందించాడు.

కామ్రేడ్ శోబ్రాయ్ కేవలం 9వ తరగతివరకే పాఠశాల విద్యనభ్యసించినప్పటికీ తన పూర్వ జీవితంలో ఎన్నడెరుగని ఎలక్ట్రానిక్ కాంపొనెంట్స్ నుండి మొదలుకొని కలర్‌కోడ్ సహ అందులోని అన్ని విషయాలపై మంచి అవగాహనను పెంపొందించుకొన్నాడు. ప్రజాయుద్ధ అవసరాలను తీర్చడానికి డయాగ్రాంల సహాయంతో అనేక నూతన పరికరాలను తయారుచేసేవాడు. ఒక సమయంలో గెరిల్లాలకు అత్యంత అవసరమైన ఫ్లాష్‌లను సమకూర్చుకోవడంలో ఎదురైన ఇబ్బందులలో నుండి ఆయన పార్టీతో చర్చించి పెద్ద ఎత్తున వాటిని తన టీంతో వాటిని తయారు చేసి గెరిల్లాల చేతికి అందించాడు. తనకు కమ్యూనికేషన్ రంగంలో పట్టు ఏర్పడుతున్న క్రమంలో దండకారణ్యంలోని అనేక సైనిక ఫార్మేషన్‌లకు చెందిన పదుల కొద్ది ఆదివాసీ కామ్రేడ్స్‌కు ఆ రంగంలో తర్ఫీదు ఇచ్చి వారిని మంచి కమ్యూనికేషన్ మాన్/విమన్‌లుగా మలిచాడు. పార్టీ అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తూ విప్లవ రాజకీయాలను అభ్యసిస్తు ఉద్యమంలో పూర్తి నిబద్ధతతో కొనసాగుతున్న కామ్రేడ్ శోబ్రాయ్ ఎదుగుదలను చూసిన పార్టీ ఆయనను 2006 నాటికి ఏసీ స్థాయికి ప్రమోట్ చేసింది.

దండకారణ్య ఉద్యమాన్ని సమూలంగా నిర్మూలించే దుష్ట తలంపుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యక్ష మార్గదర్శకత్వంలో స్థానిక ప్రజా వ్యతిరేక దుష్ట రాజకీయ నేత మహేంద్ర కర్మ ముందు నిలిచి ప్రారంభించిన శ్వేత బీభత్స సల్వాజుడూం కెంపెయిన్‌ను ఎదుర్కోవడానికి పార్టీ యూనిఫైడ్ కమాండ్‌లను ఏర్పర్చి చేపట్టిన ప్రతిఘటనా కేంపెయిన్‌లో భాగమైన శోబ్రాయ్ దుష్ట పోలీసులను



శిక్షించడానికి సోదర కమ్యూనికేషన్‌మాన్‌లతో కలిసి ఒక నూతన ఆయుధంగా రిమోట్‌లను తయారుచేసి గెరిల్లాలకు అందించడంలో విశేషమైన కృషి చేశాడు. ఆ సమయంలోనే మరోవైపు గ్రామాలపై విచ్చలవిడిగా దాడులు చేస్తూ ప్రజలను ఊచకోత కోస్తున్న జుడుం గూండాలను, ఎస్‌పీఓ (స్పెషల్ పోలీస్ ఆఫీసర్)లను శిక్షించడానికి మిలీషియాకు, చిన్న చిన్న ఆక్షన్ టీంలకు శతృవు పసికట్టని విధంగా ఉండే కనిపించని మారణాయుధంగా బూబీట్రాప్‌లను అభివృద్ధి చేశాడు. కేంద్ర, రాష్ట్ర పోలీసు కమాండో బలగాలను ఎదుర్కొంటున్న గెరిల్లాలకు యుద్ధ చర్యల సందర్భంగా వార్తలను చేరవేయడానికి రన్నర్‌లను వినియోగించడం కాకుండి వాకీ టాకీ సెట్లను పార్టీ సమకూర్చిన పిదప ఇక వాటి గురించి వందలాది మందికి శిక్షణ ఇచ్చి మంచి కమ్యూనికేషన్ మాన్‌లుగా తీర్చిదిద్దాడు. సెట్‌ల రిపేరింగ్‌లో మంచి నిష్ణాతుడయ్యాడు. వాటి వాడకానికి సంబంధించి కోయలో నోట్సులు తయారు చేసి వారికి అందించాడు. నూతన ఎత్తులకు ఎదుగుతున్న ప్రజాయుద్ధ అవసరాలను కమ్యూనికేషన్ రంగంలో తీర్చడంలో ఆయన విప్లవ పట్టుదలతో అలుపెరుగని కృషి చేస్తూ ఆ రంగానికి బాధ్యుడుగా ఎదిగి డీవీసీ స్థాయి కామ్రేడ్‌గా 2012 నాటికి గుర్తింపు పొందాడు. పీఎల్‌జీఏ శతృవుపై జరుపుతున్న దాడుల స్థాయి పెరుగుతూ శతృవు నుండి రకరకాల నూతన కమ్యూనికేషన్ పరికరాలను స్వాధీనపరచు కుంటుండడంతో విస్తారమైన యుద్ధ భూభాగంలో సైనిక చర్యల, విప్లవ సందేశాల సమన్వయానికి బేస్ సెట్లను వినియోగంలోకి తేవడంలో ఆయన చూపిన పట్టుదల ప్రశంసనీయమైనది. కమ్యూనికేషన్ సెట్స్, రిమోట్‌లు, బూబీట్రాప్‌లు, ఫ్లాష్‌ల తయారీతో పాటు దాడులలో శతృవు వినియోగించే అన్ని రకాల కోడ్‌లను డీకోడ్ చేసే మెలుకువలు కూడ నేర్చుకున్నాడు. దీనితో శతృవు బెంబేలుపడిపోతూ తమ సంకేతాలను నూతన పద్ధతులలో ట్రాన్స్‌మీట్ చేయనారంభి ంచాడు. దానిని అర్థం చేసుకున్న కమ్యూనికేషన్ విభాగపు కామ్రేడ్స్ పోలీసులపై గెరిల్లాలు జరిపిన దాడులలో స్వాధీనమైన డిజిటల్ సెట్లను పోలీసులకు దీటుగా ప్రజాయుద్ధంలో గెరిల్లాలు వాడుకునే ఒక మంచి కమ్యూనికేషన్ పరికరంగా మలిచి అందించారు. అందులో కామ్రేడ్ శోబ్రాయ్ దాని మెలుకువలను అర్థం చేసుకోవడానికి అంతర్జాలాన్ని జల్లెడ పట్టాడు. తుదకు అందులో సఫలమయ్యారు. వారందరినీ పార్టీ అభినందించింది.

సృజన శీలి కామ్రేడ్ శోబ్రాయ్ ఏ రంగంలోనైనా సునాయసంగా ప్రవేశించి ఆ రంగంలోని జ్ఞానాన్ని, మెలుకువలను అట్టే నేర్చుకోగల దిట్ట. ఆయన బస చేసిన గ్రామాల్లోని ప్రజలకు

డాక్టరేట్ పట్టా పొందారు. పీహెచ్‌డీ చేసిన తర్వాత ఆయన ఉద్యోగం చేయాలని భావించలేదు. దోపిడీకి తావులేని సమాజ స్థాపనకై పీడిత ప్రజలలో కృషి చేయనారంభించారు. చదువుకునేటప్పుడే ఆయన మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వైపు ఆకర్షితులయ్యారు. దానిని విస్తారంగా అధ్యయనం చేసారు. విద్య పూర్తి చేసుకున్న తర్వాత దిల్లీలో కార్మికుల మధ్య పని ఆరంభించారు. దిల్లీలో జనరల్ వర్కర్స్ యూనియన్ స్థాపకులలో ఆయన ఒకరు. ఈ యూనియన్‌లో కార్మికులను సంఘటితం చేసారు. ఈ కాలంలో, 1998-99 మధ్య ఆయన మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ (ఎంసీసీ) సభ్యులకు పరిచయం అయ్యారు. 2001లో ఆయన బిహార్ పార్టీలో భాగమయ్యారు. ఎంసీసీ కార్యకర్తగా ఆయన గ్రామాలలో రైతాంగాన్ని సంఘటితం చేయసాగారు. ఆయన పరిశోధన చేసే కాలంలో పశ్చిమ చంపారన్ జిల్లాలో థారూ, ఒరాన్ ఆదివాసుల, దళితుల, భూమిలేని రైతుల దుర్భర పరిస్థితులను చూసి కదిలిపోయారు. అక్కడి రైతాంగం భూస్వామ్యం నుంచే కాకుండా బందిపోటు దొంగల నుంచి కూడా పీడనను ఎదుర్కొంటున్నారని అర్థం చేసుకున్నారు. దాంతో ఆ ప్రాంత ప్రజలు భయంతో ఉండేవారు.

ఆ ప్రాంతానికి ఆయన వెళ్లగానే 'జన్ శిక్షా కేంద్ర్' (ప్రజా విద్యా కేంద్రం) పేరుతో నాలుగు స్కూళ్లను ప్రారంభించారు. అందులో దళిత, ఆదివాసీ పిల్లలకు విద్యను అందించనారంభించారు. ఆ స్కూళ్లలో స్కూల్ విద్యతో పాటు సామాజిక మార్పు గురించిన విద్యను కూడా అందించారు. ఆ స్కూళ్లలో చదివిన కొంతమంది విద్యార్థులు తర్వాతి కాలంలో వర్గ పోరాటంలో సైతం భాగమయ్యారు.

ఆ కాలంలో బిహార్‌లో విముక్తి ప్రాంతాల పర్‌స్పెక్టివ్‌తో విప్లవోద్యమ కృషి కొనసాగుతున్నది. ఆయన ఆ ప్రాంత ప్రజల మధ్య విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేశారు. ప్రజాపునాదిని అభివృద్ధి చేసారు. క్రాంతికారీ కిసాన్ కమిటీలను, గెరిల్లా దళాలను ఏర్పరచారు. ఆయన విప్లవ కృషి ప్రారంభించిన తొలిరోజుల్లో ఒక సంఘటన చోటు చేసుకుంది. బందిపోటు దొంగలు సుందర్‌పూర్ స్కూల్‌కు పక్కనున్న ఒక మైనారిటీకి చెందిన కుటుంబంపై దాడి చేసారు. ఆ ఇంటి పురుషులు ఆ సమయంలో పనికి వెళ్లారు. ఇద్దరు ఆడపిల్లలు, తల్లి మాత్రమే ఉన్నారు. బందిపోట్లు వారిపై లైంగిక దాడికి ప్రయత్నించారు. ఆ మహిళలు కేకలు పెట్టారు. ఆ కేకలు విని కామ్రేడ్ ఆశోదా ఒక కర్ర పట్టుకుని తన తోటి విద్యార్థులు, ఆ పరిసరాల్లోని ప్రజలతో కలిసి ఆ ఇంటి వైపుగా వెళ్లారు. దౌర్జన్యాన్ని ఆపమని బందిపోట్లను హెచ్చరించారు. దానితో అక్కడ నెలకొన్న వాతావరణంలో ఒక ఎర్ర సైనికుని శక్తివంతమైన గర్జనతో, గ్రామ ప్రజల ప్రతిఘటనతో బందిపోట్లు కలవరపడి పరుగు లంకించుకున్నారు. ఆయన ఆ కుటుంబాన్ని అదే రోజు రాత్రి స్కూల్‌కు తీసుకొచ్చి చాలా రోజుల పాటు అక్కడ ఆశ్రయం కల్పించారు. ఈ



అప్పటికే గడ్‌చిరోలీ, బండారా, చంద్రపూర్ సహ విదర్భ ప్రాంతంలోని విప్లవోద్యమాన్ని అణచివేయడానికి పాలకులు 'ఆక్షన్ ప్లాన్' రూపొందించారు. స్థానిక ఆదివాసీ యువకులతో సీ-60 (క్రాక్ కమాండోస్)అనే ప్రత్యేక కమాండో ఫోర్స్ ఏర్పడింది. కామ్రేడ్ దేవ్‌లా ఊరి పక్కనున్న పెద్ద గ్రామం కార్వప్పలో పోలీస్ స్టేషన్ నెలకొంది. 1991 నుండి 1994 మధ్య గడ్‌చిరోలీ ఉద్యమం చాలా గడ్డు కాలాన్ని ఎదుర్కొంది. కానీ, సరిగా అదే సమయంలో యవ్వన ప్రాయంలో ఉన్న మన దేవ్‌లా పితృస్వామ్యంపై పోరాటానికి, ఆ ఉక్కు సంకెళ్ల నుండి మహిళల విముక్తి కోసం అత్యంత అంకితభావంతో తన జీవన సమారానికి విప్లవ మార్గాన్నెంచుకుంది. కామ్రేడ్ దేవ్‌లా ఏటపల్లి దళంలో చేరిపోయింది. అక్కడ ఆమె చంద్రకళగా తన పేరు మార్చుకుంది. అది 1998వ సంవత్సరం. దళ జీవితం ఆమెకు ఎంతగానో నచ్చింది. దళంలో ఆడ మగ ఏ భేదం లేకుండానే వ్యవహరించడం చూసి ఇక ఈ జీవితంలె ఎన్ని సమస్యలు ఎదురైనా వెనుతిరిగేది లేదనే గట్టి నిర్ణయం తీసుకునేలా చేసింది. జీవితంలో శ్రమజీవిగా బతుకుతున్న దేవ్‌లాకు దళ జీవితం ఏమాత్రం కష్టమనిపించలేదు. పైగా తనకు దళంలో ఓ పలక, బలపంతో పాటు పైంటు, షర్టు, షూ, టోపీ, తుపాకితో ముస్తాబై తనకు తాను సైనిక యూనిఫాంలో చూసుకునే సరికి ఇక ఈ ప్రపంచాన్నే జయించవచ్చునే విశ్వాసం ఆమెలో కలిగింది. రోజు రాజకీయాలు వినడం, అనేక గ్రామాల ప్రజలతో కొత్తగా పరిచయాలు ఏర్పడడం, వారిలో తనకు తెలిసిన బంధు మిత్రులుండడం, వారి సమస్యలు తెలుసుకోవడం, తన జీవితంతో వాటిని సరిపోల్చుకోవడం లాంటి అనుభవం ఆమెలో ఒక గొప్ప మార్పుకు పునాదులు వేసింది. ఇక తన గురించి తెల్సినవారు, తనను ఈసడించుకున్న వారు, తనను నిరాకరించిన వారు కూడ 'చేతబడి' మాటే మరిచారు లేద ఆ మాట ఎత్తుకోవడానికి సాహసించడం లేదు. పైగా తనకు అనూహ్యమైనది. ఆ ప్రజల ఆదరణను ఆమె ఎన్నటికీ చెదిరిపోని జ్ఞాపకాలుగా తన హృదయంలో నిలుపుకుంది. ఇక విప్లవోద్యమమే తన సర్వస్వం అనుకుంది.

విప్లవోద్యమంలో చేరి చంద్రకళగా మారిని పిదప తోటి సభ్యులతో ఏర్పడిన పరిచయాలు, చనువులో నుండి ఒక కామ్రేడ్ తనతో వివాహ ప్రతిపాదనను ముందుంచగా ఆమె చాలా ఘర్షణ పడింది. విడిపోయిన భర్త వద్ద పెరుగుతున్న పాప, ఆ పాపకు, ఆమెను కన్న తండ్రికి తెలియకుండా తాను తిరిగి వివాహం చేసుకోవడం ఎంత వరకు న్యాయం అనే ప్రశ్న ఆమెను వెంటాడుతోంది. ఔను. తన భర్త ఎవరి అనుమతితో తిరిగి రెండవ పెళ్లి చేసుకున్నడు. అనుమతి మాట దేవుడెరుగుర, కానీ, కనీసం తనకు ఎలాంటి కబురైనా లేదే. అలాంటపుడు తానెందుకు అలా ఆలోచించడం! అనే తర్కం కూడ తనలో నలుగుతోంది. సరే, ఇక ఆ ప్రశ్నకు పార్టీయే సరైన మార్గం చూపుతుందనే పూర్తి నమ్మకంతో తన అంతరంగాన్ని బాధ్యుల ముందు తెలిపింది. బాధ్యుల ఆమోదంతో తిరిగి వివాహమాడి తన తోటి సభ్యున్ని తన జీవిత సహచరుడిగా

ఎన్నుకుంది. కానీ, ఆ వైవాహిక బంధం ఎక్కువ కాలం కొనసాగలేదు. వైవాహిక జీవితంలో ఎదురైన పురుషాధిక్యతను చంద్రకళ భరించలేకపోయింది. దానితో ఆయన నుండి విడాకులు తీసుకుంది. తిరిగి తాను విప్లవ సహచరులతో స్వతంత్రంగా ఉంటూ తనకు అప్పగించిన పనులను భరోసాతో పూర్తి చేస్తూ ఎదిగసాగింది. దళంలో అందరి విశ్వాసాన్ని చూరగొంది. పార్టీ నాయకత్వం కూడ ఆమెలోని నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతను గుర్తించి ఆమెను అత్యంత ముఖ్యమైన విభాగానికి మార్చాలని నిర్ణయించింది. ఆమెకు ఇష్టమైతే, అవసరం అనుకుంటే, మరో వివాహం కూడ చేసుకోవచ్చని తెలిపింది. ఆ విషయాన్నే బాధ్యులు ఆమె ముందు ప్రస్తావించగా విప్లవోద్యమంలో పార్టీ ఏ బాధ్యతలు ఇచ్చినా సంతోషంగా స్వీకరిస్తానని తెలిపింది. ఇక పెళ్లి విషయంలో తనకు అప్పటికే జీవితంలో ఎదురైన రెండు రకాల చేదు అనుభవాల నుండి ఇకపై యోగ్యుడైన కామ్రేడ్‌తో పార్టీ జరిపిస్తే తనకు అభ్యంతరం లేదంది.

కామ్రేడ్ చంద్రకళ పార్టీ నిర్వహణలోని ఆయుధాల తయారీ విభాగానికి బదిలీ అయింది. అడవిలో, ఆదివాసీ తెగలో పుట్టి పెరిగిన ఆమెకు పట్టణ జీవితం ఎంతో వింతగా తోచింది. ఆమెకు మహా నగరాలలోని జీవితం పూర్తిగా కొత్త కావడంతో అక్కడి వాతావరణంలో అడ్జస్టు కావడానికి కొంత టైం పట్టింది. అయితే, ఆమె వెళ్తున్న చోట, ఆ పనిలో ఒటరిగా ఉండడం కాకుండా జంటగా ఉండడం బాగుంటుందనీ, చాలా కాలంగా పార్టీలో నమ్మకంగా పనిచేస్తూ వివిధ స్థాయిలలో బాధ్యతలు నిర్వహిస్తూ ఆ రంగానికి బదిలీ అయిన కామ్రేడ్‌తో చంద్రకళకు తిరిగి పార్టీ వివాహం చేయడంతో జంటగా వారు అక్కడ సెటిల్ అయ్యారు. ఆదివాసీ జీవితం నుండి విప్లవ జీవితంలోకి ప్రవేశించి, ఒక గెరిల్లాగా ప్రజల మధ్య నూతన జీవితాన్ని ప్రారంభించిన చంద్రకళకు పట్టణంలో రహస్య యంత్రాంగంలో ఒక కార్మికురాలుగా యంత్రాలపై పని చేయడం తానెన్నడూ ఊహించని కొత్త అనుభవాన్ని అందిస్తోంది. రోజూ ఎదురయ్యే అనేక యక్ష ప్రశ్నలకు కుశల సమాధానాలు ఇస్తూ డెన్ నిర్వహణలో అనుభవాన్ని గడించింది. మరోవైపు అక్కడి టెక్నికల్ పనులలో రాణిస్తూ పార్టీ విశ్వాసాన్ని చూరగొని ఏసీ స్థాయికి ఎదిగింది.

రౌర్కెలాలోని టెక్ యంత్రాంగం 2007 ప్రారంభంలో శతృవుకు బహిర్గతమైంది. దానితో పోలీసులు అక్కడి వర్క్‌షాప్‌తో పాటు అందులో పనిచేసే విప్లవకారులను అరెస్టు చేశారు. వారిలో చంద్రకళ జంట కూడ ఉంది. అక్కడి నుండి వారందరినీ ఆంధ్రప్రదేశ్‌కు తరలించారు. పోలీసు కస్టడీలో ఎదురైన చిత్రహింసలు ఆమెను బలహీనపరచలేదు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు అనేక తప్పుడు కేసులలో వారిని ఇరికించి వరంగల్, చర్లపల్లి జైళ్లలో దాదాపు మూడేళ్లకు పైగా నిర్బంధించారు. జైలు జీవితం ఆమెను ఏమాత్రం కుంగదీయలేదు. పైగా దోపిడీ వ్యవస్థలో ఖైదీల జీవితాలను ఆమె అర్థం చేసుకోవడానికి అది తోడ్పడింది. తమ బ్యారక్‌లోని మహిళా



'నిర్మలమైన నీ మనసు
ఆత్మీయమైన నీ పలకరింపు
బాధల్లో ఉన్నవారిని అక్కున చేర్చుకొనే ఆపన్నహస్తం
ఒడిదుడుకుల్లో ఉద్యమాన్ని నిలబట్టే అకుంఠిత దీక్ష
'గోపాలం పంతులు'గా ప్రజల్లో
నీ వేసిన ముద్ర
ఎప్పటికీ మా కాదర్శం'.

(తనకంటూ ఏదీ ఆలోచించకుండా ఉన్నతమైన ఆదర్శాలతో జీవించిన కా. యస్.వి. జ్ఞాపకాలతో....)

## కేంద్ర కమిటీ సభ్యులు అమరులు కామ్రేడ్ చింతన్‌దాకు రెడ్‌సెల్యూట్స్!



సీపీఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్ నరేంద్ర సింగ్ (ఆశోదా, చింతన్‌దా) ఒక పట్టణంలోని ఆసుపత్రిలో 2020 జనవరి 6న అంతిమశ్వాస విడిచారు. ఆయన దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. 2018 నుంచి కోమాలో ఉన్నారు. ఆయన వయసు 74 సంవత్సరాలు. ఆయన బిహార్ రాష్ట్రంలో తూర్పు చంపారన్ జిల్లా, కేసరియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. ఆయనకు ఒక సోదరి ఉన్నారు. ఆయన అవివాహితులు. పోలీసుల తీవ్రమైన చిత్రహింసలతో సుదీర్ఘకాలం అనారోగ్యంగా ఉంటూ, కోమాలోకి వెళ్లి తుదకు 2020 జనవరి 6న అంతిమశ్వాస విడిచిన కామ్రేడ్ చింతన్‌దాకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీ వినమ్రంగా విప్లవ జోహార్లర్పిస్తున్నది. ఆయన ఆశయాలను పరిపూర్తి చేస్తుందని శపథం చేస్తోంది.

స్వగ్రామంలోనే ఆయన ప్రాథమిక విద్య పూర్తి చేసారు. దిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఉన్నత విద్య అభ్యసించారు . హిమాలయ ప్రాంతంలో బిహార్-నేపాల్ సరిహద్దున తెరాయి ప్రాంతంలో నివసించే థారూ ఆదివాసీ ప్రజలపై ఆయన పరిశోధన చేసి

ఒకవైపు కా. మున్నా అమరత్వం, మరోవైపు కా. యస్.వీ. అమరత్వం. రెండింటినీ ఎలా సంభాలించుకుంటుందో? మానసికమైన ఒంటరితనంతో ఎంత తల్లడిల్లిపోతుందోననిపిస్తుండగా ఆమె విలేకరులతో మాట్లాడిన విషయాలు అందాయి. లతక్క నిజంగా గోపాలం మాస్టారీ ఆశయాలకు, మున్నా జ్ఞాపకాలకు ప్రాణం పోసింది అని మురిసిపోయాను. అక్కకు నా విప్లవాభివందనాలు.

కామ్రేడ్ యస్.వీ. అమరత్వం మా అందరికీ విషాదమే. బెల్లంకొండ ఏసన్న అన్నట్లు 'ఎన్ని గొంతులు పెగలకుండా పూడుకొనిపోయాయో, ఎన్ని బడబాగ్నులు బద్దలయ్యాయో ఊహించడం కష్టమే'.

కామ్రేడ్ యస్.వీ. అమరత్వం నుండి మేమింకా తేరుకోకముందే మరొక పిడుగులాంటి వార్త. పార్టీకి మరో భారీ నష్టం. ఉత్తర గడ్‌చిరోలీ డివిజన్‌లో నవంబరు పదమూడవ తేదీన మహారాష్ట్ర సీ-60 కమాండోలు వెంటాడుతూ, వేటాడి కాల్పులు జరుపుతూ హతమార్చిన మర్దిన్‌టోల ఘటనలో మన ప్రియతమ కామ్రేడ్స్, ప్రజల ముద్దు బిడ్డలు ఇరవై ఏడు మంది అమరులవ్వటం-వారిలో కేంద్రకమిటీ సభ్యుడు కా. దీపక్ దా అమరత్వం పార్టీకి వెంటనే కోలుకోలేని దెబ్బ.

కా. దీపక్ దాదాని చూసింది, మాట్లాడింది రెండేసార్లు. కానీ ఎంతో పరిచయం ఉన్న కామ్రేడ్‌లా నాపై ముద్ర వేశాడు. ఒకరకంగా తన మాటల్తోనే అక్కున చేర్చుకొనే స్వభావం కలవాడు. అందుకే తొలిసారి పరిచయమైనప్పుడే ఆయనంటేనే ఒక ప్రత్యేకత ఉన్నవాడిలా నాలో భావం ఏర్పడింది. 'జ్వాలాగ్రహి' అనే తన కలంతో వెలువడే సాహిత్యం విప్లవ శక్తులు అభిమానించేవిగా, విప్లవ ప్రతిఘాతక శక్తులకు వాడిగా, వేడిగా, పదునుగా గుచ్చుకొనేవిగా ఉండేవి.

ఎంతో రాజకీయ పరిణితి ఉన్న కా. సాకేత్, కా. దీపక్ దాదా, నగ్జల్బరీ తరం నాయకుడు కా. అంబర్ దాదా, మా తరం నాయకుడు ఆదివాసీ ముద్దుబిడ్డ కా. హరిభూషణ్ దాదాల అమరత్వం నేడున్న విప్లవోద్యమ పరిస్థితిలో తట్టుకోలేని బాధని, పార్టీకి తక్షణమే పూడ్చలేని నష్టాన్ని కలిగించినవి. ఒక పక్క రోజూ వెంటాడే శతృవు, మరో పక్క వెటరన్ సీరియస్ అనారోగ్యాలు. మరోపక్క అన్నీ మరిచిపోయే విప్లవ ప్రజల ఆదరాభిమానాలు, వారి పోరాటాలు; సకాలంలో సరైన వైద్యసౌకర్యాలు అందకుండా చేస్తూ, తిండి పదార్థాల్లో విష ప్రయోగాలు చేస్తూ పార్టీ నాయకత్వాన్ని పాశవికంగా హత్య చేస్తున్న ఈ ప్రభుత్వాల ఫాసిస్టు నిర్బంధాన్ని, ప్రతిఘాతుక విప్లవ ఎత్తుగడలను ప్రజలు తప్పక తిప్పికొట్టి తీరుతారు. అమరులు నెలకొల్పిన ఆదర్శాలను, ఆశయాలను తుదికంటా కొనసాగిస్తారు. తమ జీవితాల్లో తప్పక ఆచరించి నిరూపిస్తారు.



ఖైదీల జీవితాలు తెలుసుకొని ఎంతగానో చలించిపోయేది. జైలులో అనేక మందితో ఆమెకు మంచి పరిచయాలు ఏర్పడినాయి. వాయిదాలకు వెళ్లి రావడంతో కోర్టుల వ్యవహారాలు, అక్కడి న్యాయమూర్తుల అన్యాయ తీర్పులు ఆమెకు అర్థమైనాయి. తుదకు ప్రజాహిత వకీల్ల కృషితో వారందరూ 2009 చివర్లో బెయిల్‌పై విడుదలై ఉద్యమ ప్రాంతంలోకి తరలి వచ్చారు. కామ్రేడ్ చంద్రకళ తిరిగి తనకు తెలిసిన తనదైన దండకారణ్యానికి రావడంతో ఎంతో ఊరటగా భావించింది. దండకారణ్యంలోని గడ్‌చిరోలీ టెక్నికల్ విభాగంలో కొంతకాలం పని చేసి తిరిగి పార్టీ అవసరాల రీత్యా దక్షిణ బస్తర్‌కు బదిలీ అయింది.

కామ్రేడ్ రూపీ జైలు నుండి విడుదలై వచ్చే సరికి యుక్త వయసుకు వచ్చిన ఆమె కూతురు తల్లి బాటలోనే గడ్‌చిరోలీ విప్లవోద్యమంలో చేరింది. ఆ వార్త విన్న కామ్రేడ్ రూపీ ఎంతో సంబురపడింది. తన రక్తం పంచుకు పుట్టిన బిడ్డ తన తండ్రిని కాదనీ, తన బాటలోనే సాయుధం కావడం నిజంగా తనకు ఎంతో ఆనందంగా ఉందనీ అందరితో ఆ ఆనందాన్ని పంచుకుంది. ఆ అమ్మాయి విప్లవోద్యమంలో ఎదురయ్యే కష్టాలకు ఓర్చుకోలేక అనతి కాలంలోనే ఉద్యమాన్ని వదలి వెళ్లడంతో తిరిగి మురికి కూపంలాంటి జీవితాన్నే కోరుకుందనీ తనకు మనసులో ఎంతో బాధేసినప్పటికి పైకి మాత్రం ఎక్కడున్నా విప్లవోద్యమానికి సహకరించాలనే సందేశాన్ని చేర్చింది.

దక్షిణ బస్తర్‌లో రూపీగా పేరు మార్చుకొని తన సహచరునితో పాటుగా టెక్నికల్ విభాగం బాధ్యతలు చేపట్టింది. అక్కడే కామ్రేడ్ రూపీ దాదాపు దశాబ్ద కాలానికి పైగా పని చేసి అందరి అభిమానాన్ని చూరగొంది. ఆదివాసీ కుటుంబంలో పుట్టి పెరిగి విప్లవకారిణిగా మారి విద్యాబుద్ధులు నేర్చుకొని వివిధ బాధ్యతలు చేపట్టి పలు రంగాలలో అనుభవాన్ని గడించిన రూపీకి తుపాకులు తయారుచేయడంలో, బాగు చేయడంలో తనపై తనకు విశ్వాసం బలపడింది. ఇంకా అనేక విషయాలలో అర్థం చేసుకునేది, నేర్చుకునేది ఎంతో ఉందనే వాస్తవాన్ని గుర్తిస్తూనే తనకు తెలిసిన మేరకు నమ్మకంగా పని చేయడం ఆమెలోని విప్లవ తత్వానికి నిదర్శనం. దక్షిణ బస్తర్‌కు ఆమె బదిలీ అయి వచ్చాక యేటేటా తీవ్రమవుతున్న ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడుల మధ్య తరచుగా యంత్రాలతో పాటుగా కదలికలో ఉంటూ రహస్యంగా రక రకాల ఆయుధాలు తయారు చేసి యుద్ధ భూమిలోని గెరిల్లాలకు అందించడంలో ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసేది. రణరంగంలో గెరిల్లాలు ఒక కసాల్‌పాడ్ దాడిని, మరో మింప దాడిని లేద జీరగూడ లాంటి దాడులను సఫలం చేసి శతృవు నుండి స్వాధీనం చేసుకున్న ఆయుధాలు, మందుగుండుతో వచ్చేసరికి కామ్రేడ్ రూపీ ఎంతో మురిసిపోయేది. తాము తయారు చేసిన నాటు ఆయుధాలతోనే యుద్ధ భూమిలో శతృవుతో సాహసంగా పోరాడి ఆధునిక ఆయుధాలను వశపరచుకున్న గెరిల్లాలను మనసార అభినందించేది. అందుకే గెరిల్లా యుద్ధం ఒక రాజకీయ యుద్ధం అని

అది సంప్రదాయ ఆయుధాలతోనే శత్రువుతో పోరాడి వాడి ఆధునిక ఆయుధాలను వశపర్చుకుంటుందనీ, తనకు అవసరమైన నూతన ఆయుధాలను గెల్చుకుంటుందనీ తాను విన్నది సమరభూమిలో నిజమవుతుందనీ రూపీ సంబురపడేది. తనకు శారీరకంగా, మానసికంగా ఎన్ని సమస్యలు ఎదురైనా ఇక తాను ఆ రంగాన్ని వదలననీ, చివరి వరకూ అక్కడే ఉంటూ గెరిల్లాలకు ఆయుధాలు సమకూరుస్తాననీ తనకు పార్టీ అదే పని అప్పగించిందనీ, దానినే కొనసాగిస్తాననీ ఎవరడిగినా సంతోషంగా చెప్పేది. అదే విధంగా కామ్రేడ్ రూపీ తుది వరకు అదే రంగంలో అవే యంత్రాల మధ్య ఆయుధాల తయారీలో నిబద్ధతగా నిమగ్నమై రణరంగ అవసరాలు తీర్చిన వీరాంగనగా నిల్చింది. వయసుతో పాటు వచ్చే శారీరక రుగ్మతలతో కామ్రేడ్ రూపీ చివరి రోజులలో గర్భాశయ క్యాన్సర్‌కు గురైంది. దానిని సకాలంలో అర్థం చేసుకోలేక పోవడంతో విపరీతమైన రక్తస్రావానికి గురై ఎప్రిల్ 28నాడు ఆ యంత్రాల మధ్యనే సహచర గెరిల్లాలను వదలి తుదిశ్వాస వదిలింది. కామ్రేడ్ రూపీ మరణంతో విప్లవోద్యమం ఒక సీనియర్ మహిళా కామ్రేడ్‌ను కోల్పోవడమే కాకుండా సాధారణ ఆదివాసీ జీవితం నుండి వచ్చి అనేక రంగాలలో అనుభవం సంపాదించి యంత్రాలపై పని చేసి కార్మికురాలుగా ఎదిగి నమ్మిన ఆశయాల సాధనకై తుది వరకూ పోరాడింది. జీవితంలో ఎదురైన పితృస్వామ్యాన్ని ఎదిరించడానికి సాయుధమైన దేవ్‌లా దాదాపు రెండు దశాబ్దాలకుపైగా విప్లవోద్యమంలో దృఢంగా నిలిచి విప్లవ జీవితంలోనూ పురుషాధిక్యతతో ఎక్కడా రాజీ పడకుండా బలమైన సోదర సహచరుల బలమైన ఐక్యతా సాధించే దిశలో గట్టిగా పోరాడింది. కామ్రేడ్ రూపీ మన మధ్య లేదు. కానీ, ఆమె నడిచిన దారి, గడించిన పోరాట అనుభవాలు, పోరాడిన తీరు నూతన తరాలకు ఒక మంచి విప్లవ మార్గదర్శకాన్ని అందించింది. ఆ అమర నారి రూపీ జ్ఞాపకాలను, ఆదర్శాలను, పోరాట అనుభవాలను ముందురు తీసుకెళ్లడం ద్వారానే మనం ఆమెకు నిజమైన నివాళిని అర్పించగలం. కామ్రేడ్ రూపీ అమర్ రహే అంటూ మనం ఆమె పని చేసిన పట్టణ వాసుల

**చరిత్ర తెలుసుకోలేని వారు చరిత్ర నిర్మించలేరు – అంబేడ్కర్**

**రాజకీయ ఉద్యమాలను గమ్యానికి చేర్చేవి**

**సాంస్కృతిక ఉద్యమాలే– బాబా సాహెబ్ అంబేడ్కర్**



చేసేవాడు. కష్టకాలాల్లో (అరెస్టులు, అమరత్వాలు) గుండె నిబ్బరం పెంచే విధంగా ఓదార్పు ఇచ్చేవాడు. తప్పులను నిశితంగా విమర్శిస్తూనే దాన్నుండి బయటపడే విధంగా సహాయ, సహకారాలు అందించేవాడు.

ఎవరైనా నాయకత్వం దగ్గర మాట్లాడాలంటే మొదట ఒకలాంటి బెరుకు అనిపిస్తుంది. కానీ యస్.వీ. దగ్గర అలాంటివేవి లేని ఒక ప్రజాస్వామికమైన రాజకీయ వాతావరణం, ఏ విషయమైనా ఫ్రీగా చెప్పుకునే స్వేచ్ఛ ఉండేది. అది ప్రజలకైనా, కేడర్లకైనా. అందుకే తను కలుస్తాడంటేనే కొండంత విశ్వాసమొచ్చేది. తనతో ఏవేవో పంచుకోవాలనే ఆరాటం పెనుగులాడేది'

నిజం! అక్షరాలా నిజం! దాచేపల్లి అనుభవాలు వాస్తవాలు. ఉన్నతమైన కమ్యూనిస్టు విలువలు, ఆదర్శాలు పుణికిపుచ్చుకున్న కా. యస్.వీ. జీవితాచరణ మనకందరికీ ఆదర్శం. కామ్రేడ్ యస్.వీ. నుంచి మనం నేర్చుకోవాల్సిన, ఆచరించాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. అందుకే కా.యస్.వీ. అంటేనే తరగని విప్లవానుభవాల గని.

అవకాశం ఉన్నంత మేరకు అందుబాటులో ఉన్న ఏ.పీ. కామ్రేడ్స్‌ను వీలు చేసుకొని కలవటం, దూరంగా ఉన్న వారిని గుర్తు పెట్టుకొని లెటర్స్ ద్వారా యోగక్షేమాలు తెలుసుకోవటం, వారిలో ఉత్సుకతను నింపే విధంగా ఎపి ఉద్యమ రిపోర్టును తెలిపేవాడు. అలా నాకు రాసిన లెటర్ లోని కొన్ని వాక్యాలు.....

“నీ ఉత్తరం చూడగానే కాసేపు పాత దినాల్లోకి వెళ్ళిపోతాను. నీ అల్లరి మాటలు, అమరుడు యమ్.ఆర్.గారి పెద్దరికపు మాటలు గుర్తుకు వచ్చి నవ్వుకుంటాను”.

“ప్రతి సమావేశంలోనూ మెదడు భావాల సంఘర్షణను ఎన్నో రెట్లు పెంపొందించుకొని ఎంతో కొంత అదనపు జ్ఞానాన్ని సముపార్జించుకుంటుంది”

“ఎప్పుడూ రెండు భావాల మధ్య సంఘర్షణ జరగాలి. అప్పుడే నూతనమైన భావాలు ఉద్భవిస్తాయి. అవే మన ఆలోచనా పరిధిని పెంచటానికి దోహదం చేస్తాయి”.

ఏ.పీ. నుంచి చాలా దూరంగా పని చేస్తున్న కామ్రేడ్స్ కుటుంబాల క్షేమ సమాచారాన్ని తీసుకుంటూ కామ్రేడ్స్‌కు పంపటం, అలాగే కామ్రేడ్స్ చేత లెటర్స్ రాయించేవాడు. “ఇప్పుడున్న పరిస్థితుల్లో కుటుంబాలను కలవలేము, కనీసం ఉన్నామా?! లేమా? అని ఇంటివారికి తెలియాలి కదా! మనమీదే ఆశలు పెట్టుకున్న వారికి కనీసమైన ఊరట కలిగించే కబురుండాలి కదా!” చివరిసారి కలిసినప్పుడు అన్న మాటలు.

నిజం. ఏ సమయంలో ఏం జరుగుతోందో తెలీని పరిస్థితుల్లో పిల్లల మీదున్న మమకారం తల్లిదండ్రులకు నిరంతరం ఆందోళనకు గురి చేస్తుంది. ఈ సమయంలో లతక్కా ఎలా ఉందో?

విడిపోతున్నప్పుడు ఇంకొద్ది సేపు తనతో గడపాలని మనసు ఆరాటపడింది.

2016 అక్టోబర్ నెలలో ఏఓబీలో జరిగిన రామగూడ ఎన్‌కౌంటర్ అప్పటి భారతదేశ విప్లవోద్యమ చరిత్రలోనే పెద్ద ఘటన. ఎంతో విప్లవోద్యమ అనుభవం ఉన్న కామ్రేడ్స్‌ను కోల్పోయిన ఈ ఘటనలో కామ్రేడ్ యస్.వీ. కొడుకు కామ్రేడ్ మున్నా కూడా అమరుడయ్యాడు. కంటి ముందే కన్న కొడుకు నేలకొరిగినా బాధను పంటి బిగువున అదిమి పట్టుకుని కర్తవ్య దీక్షలో లీనమైనాడు. ఈ ఘటన అనంతరం కొద్ది మంది కుహనా మేధావులు 'పీఎల్‌జీఏ అంటే చావు సైన్యమని' ప్రచారం చేశారు. 'త్యాగాలు లేకుండా చరిత్ర పురోగమనం ఉండదు. ఈ విషయం వాళ్ళు అర్థం చేసుకోరు, మాది అజేయమైన సైన్యం. వాళ్ళు తమ స్వార్థ ప్రయోజనాలకు, డబ్బు సంచులకు అమ్ముడుపోయే మేధావులు. ఈ నష్టం మా సుదీర్ఘ ప్రయాణంలో, లక్ష్య సాధనలో చిన్న అవరోధమే; అనివార్యమే ప్రజలే చరిత్ర నిర్మాతలు' అని సూటిగా, దీటుగా జవాబు చెప్పాడు.

కా. యస్.వీ. మంచి రచయిత. ఆయన రచనలు కూడా చాలా సింపుల్‌గా అందరికీ అర్థమయ్యే విధంగా ఉంటాయి. అలాగే కామ్రేడ్స్‌కు కూడా రాతల్లో సలహాలు, సూచనలు అందించేవాడు. అలా నేను కలిసిన ఒక సందర్భంలో నేను రాసిన ఒక లెటర్‌ను చూపించాను. ఆ లెటర్‌లో ఒకచోట 'మార్క్సిజం కార్మికవర్గానికి దిశా నిర్దేశం చేస్తుంది' అని రాశాను. దాన్ని ఒకటికి రెండుసార్లు చదివిన కామ్రేడ్ యస్.వి. 'కార్మికవర్గం' అన్నచోట 'పురోగామి శక్తి' పెట్టమని, పురోగామి శక్తి అంటే చాలా విస్తృత అర్థముంటుందని సలహా ఇచ్చాడు.

పీ.ఎల్.జీ.ఏ. ఇరవయ్యవ వార్షికోత్సవం సందర్భంగా పార్టీ వెలువరించిన సావనీర్ పుస్తకంలో కామ్రేడ్ యస్.వి. 'పీ.ఎల్.జీ.ఏ. పురోగమిస్తుంది' అని రాసిన వ్యాసపు హెడ్డింగ్ చూసిన నాకు అందరూ వెరైటీగా హెడ్డింగ్ పెడితే ఈయనేంటి? ఇంత పింపుల్ గా పెట్టాడని నా చిట్టి బుర్రకు అనిపించింది. ఆ వెంటనే గతంలో తనిచ్చిన విశ్లేషణ గుర్తుకొచ్చి 'ఆ...' అని నా బుర్రకు ఒకటి అంటిచ్చాను. కా. యస్.వీ.కి కొరియర్‌గా పనిచేసిన దాచేపల్లి ఆర్.కే. గురించి తన మాటల్లో...

'మూడు నెలలకొకసారి నా రూమ్‌కి వచ్చేవాడు. ఒక్కోసారి నాలుగు, ఐదు నెలలకు. ఒకసారి కలిశాడంటే మళ్ళీ ఎప్పుడు కలుస్తాడోనన్న ఆత్రుతతో ఆయన కోసం ఎదురుచూసే వాడిని. కలిసిన ప్రతిసారి రోజువారి పనులను, రాజకీయ, సిద్ధాంత అధ్యయనానికి నిర్దిష్టంగా ప్లాను చేసేవాడు. విడిపోయేటప్పుడు కూడా అంతే. అలా కామ్రేడ్స్ ఉత్సుకతను పెంచేవాడు. పనులు పురమాయించటమే కాకుండా పనిలో నైపుణ్యం, రాజకీయ స్ఫూర్తి కలిగించే విధంగా డీల్



## ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ సాకేత్‌కు అరుణాంజలి!



అక్టోబర్ 14. భారతదేశ విప్లవోద్యమ చరిత్రలో మరో విషాదకరమైన రోజు. ఆ రోజున భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) మరో నాయకున్ని కోల్పోయింది. ఒక ఆత్మీయుడు, స్నేహశీలి, ఓదార్పు, నిరాడంబర, నిస్వార్థజీవి, కష్టకాలాల్లో కామ్రేడ్స్‌కు ఆత్మవిశ్వాసం నింపే ఒక ఆపన్నహస్తం, సాధారణంగా కోపతాపాలు ప్రదర్శించని సౌమ్యశీలి, అన్వేషి, ఆర్గనైజర్, ఒడిదుడుకుల్లో ఉద్యమాన్ని నిలబట్టే సైద్ధాంతిక-రాజకీయ వ్యూహకర్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రామకృష్ణగా చిరపరిచితుడైన క్యాడర్ల, ప్రజల ప్రియతమ నాయకుడు, కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సాకేత్, రామకృష్ణ, శ్రీనివాస్ (యస్.వి.), గోపాలం మాష్టారు (అక్కిరాజు హరగోపాల్) కోలుకోని కిడ్నీ జబ్బుతో 2021వ సంవత్సరం అక్టోబర్ 14వ తేదీన ఉదయం 6.30 నిమిషాలకు అమరత్వం చెందాడు. ఆ మహోన్నత ఉద్యమస్ఫూర్తికి తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తూ....

పదిహేనవ తేదీ ఉదయం 6.45 నిమిషాలకు రేడియోలో వచ్చిన పిడుగులాంటి మరణ వార్త మనసును కుదిపేసింది. ఈ వార్త నిజం కాకపోతే ఎంత బాగుండును?! అని మనసులో పదే పదే అనిపించింది. 'నిజమే' అని రూఢీ అయ్యేకొలదీ మనసంతా ఒకలాంటి ఒంటరితనం, వెలితి ఆవహించింది. విప్లవోద్యమంలో అమరత్వం మామూలే అయినప్పటికీ జీర్ణించుకోవటం కష్టంగా ఉంటుంది. అందునా పరిచయం ఉన్న కామ్రేడ్స్ అమరత్వం చెందితే మరీనూ. ఆ బాధను 'పదాలు'లోకి మార్చడం కష్టమే అవుతుంది. ప్రజల కోసం, సమాజ మార్పు కోసం జీవితాన్ని త్యాగం చేయడమంటే హిమాలయ పర్వతం కన్న ఉన్నతమైనది. అటువంటి వారి జీవితం ప్రత్యేకించి ఆదర్శంగా ఉంటుంది. విప్లవోద్యమంలో అసువులు బాసిన ప్రతి విప్లవకారుడి, విప్లవకారిణీల జీవితాల్లో అనేక సాధారణాంశాలు, కొన్ని ప్రత్యేకాంశాలు ఉంటాయి. అవి

విప్లవకారులందరికీ ఆదర్శంగా ఉండడంతో పాటు పార్టీని మరింత బోల్షివీకరించేందుకు ఎంతగానో తోడ్పడతాయి. అలా మన ప్రియతమ నాయకులు కామ్రేడ్ ఆర్.కే. విప్లవ జీవితం కూడా ఎంతో ఆదర్శప్రాయమైనది. ఆర్.కేగా నాకు తెలిసిన అజరామరమైన ఆ అమరమూర్తి సాకేత్ గురించి నాలో పొటమరిస్తున్న జ్ఞాపకాలు....

కామ్రేడ్ ఆర్.కే. పూర్వీకులది గుంటూరు జిల్లాలోని చారిత్రాత్మకమైన పల్నాడు ప్రాంతంలోని పిడుగురాళ్ళ మండలం గుత్తికొండ గ్రామం. తండ్రి రెంటచింతల మండలం తుమృకోట గ్రామంలో హెడ్మాష్టారుగా పనిచేస్తూ స్థిర పడ్డారు. గామాలపాడులో ఒక స్కూలు మాష్టారిగా ప్రారంభించిన విప్లవ ప్రస్థానాన్ని ఆర్.కే. అంచెలంచెలుగా ఎదుగుతూ భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహించే శీర్షనేతల్లో ఒకరిగా అగ్రస్థానానికి ఎదిగారు. ఉన్నత విద్యనభ్యసించిన కా.యస్.వీ. మట్టినీ, మట్టినే అంటిపెట్టుకున్న మనుషులనూ అపారంగా ప్రేమించాడు. ఆ రెండింటికీ మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని గ్రహించాడు. ఆ మట్టి మనుషుల కోసం జీవితాంతం విప్లవించాడు. మట్టి నుంచి మనిషిని వేరు చేయలేరనీ దిక్కులు పిక్కటిల్లేలా నినదించాడు. ఒకటా?! రెండు సంవత్సరాలా?! తను జీవించినంత కాలం ఆ మట్టి మనుషుల శ్రేయస్సే పరమావధిగా భావించి పని చేసిన నిరంతర ఆశాజీవి, నిరంతర స్వాప్నికుడు నేనెరిగిన కామ్రేడ్ ఆర్.కే.

శ్రమజీవులకు మార్గదర్శకమైన మార్క్సిజాన్ని నమ్మి, ఆచరించి లక్షలాది యువతను తనతో కలుపుకొని పని చేసిన విప్లవకారుడు ఆర్.కే. మార్క్సిజానికి కాలం చెల్లిందని చేసే కుహన మేధావుల ప్రచారాన్ని తన ఆచరణ ద్వార తిప్పికొడుతూ 'మార్క్సిజం అజేయమైనద'ని ప్రకటించిన అలుపెరగని, అవిశ్రాంత విప్లవ కార్యకర్త, నాయకుడు, ఆలోచనాపరుడు మన సాకేత్.

ప్రకృతితో మనిషి పోరాడినట్లు నిజమైన సమాజ మార్పు కోసం మనిషి వర్గపోరాటమే కీలకమైన లింకుగా పోరాడాలని నేర్పినవాడు గోపాలం మాస్టార్. అది గామాలపాడు గానీ, గుత్తికొండబిలం గానీ, మంజీరా గెస్ట్‌హౌస్ గానీ, ఎక్కడైనా సరే! ఏ సమయంలోనైనా సరే! నమ్మిన ఆశయం పట్ల ఉన్న దృఢమైన పట్టుదలలో వ్యవహరించినవాడు అక్కిరాజు. ఆ పట్టుదలతోనే లక్షలాది ప్రజలను పోరు ప్రవాహంలో కలిపిన ప్రియతమ నాయకుడు గోపాలం పంతులు గారు. ఆయననెరిగిన వారందరికి ఆయనొక ఆశాకిరణమై నిలిచిన ఉన్నత ఆదర్శమూర్తి. ప్రజలకు హాని జరిగితే తట్టుకోలేని సున్నితత్వం ఆయనిది. మార్క్సిజం నేర్పిన ప్రతిక్షణం 'ప్రజలు' 'ప్రజలు' అని పరితపించే నిరంతర విప్లవ స్వాప్నికుడు ఆయన. అశేష పీడిత ప్రజల బాధల్లో బాధై, మాటల్లో మాటై, చర్చల్లో చర్చై, విప్లవ ఆటు-పోటుల్లో ఉద్యమాన్ని నడిపిన ఓటమిలో నిరాశ, గెలుపులో అహం ఎరుగని ప్రతిభామూర్తి మన ఆర్.కే. ఆయన తన జ్ఞాపకాలతో ఎంతగా ముద్రవేశాడు?! ఇప్పటికీ, ఎప్పటికీ మనతో ఉన్నట్టే, మాట్లాడుతున్నట్టే ఆయన మనలో



మహిళా కామ్రేడ్స్‌కు కేటాయించేవాడు. వారి ఎదుగుదల, ఆరోగ్యం, కుటుంబ విషయాలను చాలా ఓపికగా మాట్లాడేవాడు. తనున్నంతసేపు, మాట్లాడుతున్నంతసేపు 'మనకంటూ పట్టించుకునేవారు ఒకరున్నార'నే ఆత్మవిశ్వాసం, ఓదార్పు, కలిగించేవాడు. అలా ఎపి నుంచి రిలీవ్ అయిన (2005) మీటింగు సందర్భంలో సమయం తక్కువున్నప్పటికీ కా. రమణ డి.సి.యం (శేషాచలం ఎన్‌కౌంటర్‌లో అమరురాలైంది) కా. దీప (తాయమ్మ కరుణ), కా. శాంతి, నాతో ఆర్గనైజేషన్ విషయాలు మాట్లాడి 'చర్చలు విఫలమై శత్రు నిర్బంధం పెరిగింది' కనుక చాలా జాగ్రత్తలు తీసుకొని పని చేయాలని ధైర్యం చెప్పి అందరికీ వీడ్కోలు పలికాడు.

తనకంటూ ఏదీ ఆలోచించని నిస్వార్థజీవి కామ్రేడ్ యస్.వి. ఏపీ నుంచి రిట్రీట్ అయ్యి నేను దండకారణ్యం వచ్చిన ఏడు సంవత్సరాలకు ఒక ఉదయాన కలవటమైంది. మనిషి ఎంతలా ఉన్నాడంటే అసలు తనేనా?! కాదా?! అన్నంత ఎముకల గూడులా. మాట్లాడుతానని కబురు పంపిస్తే తన మకాంకు వెళ్ళాను. రాళ్ళు, రప్పలు, రక్తం పీల్చే దోమలు. చూడగానే 'అర్రె!' అనిపించింది. 'ఏంటి యస్.వీ. దోమతెర కట్టుకోలేదా?' అని అడిగాను. 'సాయంత్రం కడతార'ని చెప్పాడు. మాట్లాడుతూనే క్షణం వదలకుండా కుడుతున్న దోమల దెబ్బకు తన కిట్టులో నుండి టవల్ తీసి 'బాగా కుడుతున్నాయ్ కాళ్ళకు కప్పుకో' అని నాచేతికిచ్చాడు. 'టవల్ కదా!' అన్నప్పుడు 'ఏం కాదులే!' అన్నాడు. ఎంత ఔన్నత్యం...... ఎంత ఉదాత్తత ఉన్నాయో? యస్.వీ.లో. ఈ సంఘటన ఎప్పటికీ మరపురాని గుర్తుగా మిగిలిపోయింది. తన పేరు స్ఫురణకు వచ్చినప్పుడల్లా ఆనాటి అనేక సంఘటనలు కళ్ళముందు కదలాడుతూ ఉంటాయి.

ఆ సమయంలోనే కుటుంబ విషయాలు చెప్పి నా చేత ఇంటికి లెటర్ రాయించాడు. ఎన్నో మైళ్ళ దూరంలో ఉన్న నాకు కుటుంబ సమాచారం తెలియటం గానీ నా సమాచారం కుటుంబానికి తెలియటం గానీ అసాధ్యమనుకున్న నాకు యస్.వి. ఇచ్చిన సలహాతో నేను ఇంటికి లెటర్ రాయటం, తక్కువ సమయంలోనే అమ్మ నుంచి రిప్లై రావటం చాలా సంతోషమేసింది.

మరల ఐదు సంవత్సరాలకు పార్టీకి ప్రపోజల్ పెట్టుకుని కలిశాము. కలిసిన రోజు దూరం నుంచే యస్.వి.ని చూసిన నాకు తట్టుకోలేక కళ్ళ వెంబడి నీళ్ళు కారాయి. చేతులు కలుపుతూనే 'ఏడ్వద్దు ధైర్యంగా ఉండాలి' అని సముదాయించాడు. అప్పుడు పార్టీ మాకిచ్చిన రెండు రోజులు కూడా పూర్తి కాకుండానే విడిపోవాల్సి వచ్చింది. కలిసున్న ఆ కొద్ది పాటి సమయంలోనే చాలా విషయాలు మా ముందుకొచ్చాయి. ఏపీ, ఏఓబీల ఉద్యమ పరిస్థితి-శత్రు ఎత్తుగడలు, సీరియస్ నిర్బంధంలో కూడా మనవాళ్ళు చేస్తున్న కృషి చెప్తుంటే... ఒక్కసారిగా ఏపీకి పోయినట్టనిపించింది.

నిస్వార్థమైన తన విప్లవ సేవలను అందించాడు. శత్రు దాడులు, అనారోగ్యం, శరీరం సహకరించకున్నా సరే నడకలో వెనుకపడ్డ కామ్రేడ్స్‌కు అన్ని విధాలా సహాయపడుతూ వారిని ఉత్సాహపరిచేవాడు.

కామ్రేడ్ యస్.వీ. కి ఉన్న పేర్లలన్నిటిలోకి రామకృష్ణ అనే పేరు బాగా ప్రాచుర్యం పొందింది. 1992వ సంవత్సరంలో వెల్దుర్తి ఏరియాలో కృష్ణానది ఒడ్డున ఉన్న చంద్రవంక దగ్గర జరిగిన ఎన్‌కౌంటర్‌లో అమరుడైన కమాండర్ పేరే రామకృష్ణ. ఆ కామ్రేడ్ స్ఫూర్తితో కామ్రేడ్ యస్.వీ. రామకృష్ణ పేరు పెట్టుకున్నాడని విన్నాను. ఈ ఎన్‌కౌంటర్‌లో రామకృష్ణతో పాటు జిల్లా కమిటీ సభ్యుడు ఏసన్న, మాధవీలత, నలుగురు జాలర్లు అమరులయ్యారు. ఎన్‌కౌంటర్ జరిగి సంవత్సరాలు గడిచినా గానీ అప్పటికప్పుడు జరిగిన సంఘటనగా ఇప్పటికీ ప్రజలు చెపుతుంటారు. అందుకే చంద్రవంక పేరు వినగానే ఆ సంఘటనలో లేనప్పటికీ ఘటన తాలూకు భావోద్వేగం మనసులో ఏర్పడుతుంది.

1999వ సంవత్సరంలో కొయ్యూరు బూటకపు ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీలను హత్య చేసిన పోలీసులు పార్టీపై రకరకాల తప్పుడు ప్రచారాన్ని లంఖించుకున్నారు. ఈ ప్రచారాల మధ్యనే శతృవర్గాల దిమ్మ తిరిగి పోయేంతగా పార్టీ నూతనంగా ఏర్పాటు చేసిన 'ప్రజా గెరిల్లా సైన్యం'లో ఆయన ముఖ్య భూమిక పోషించాడు. బూటకపు కొయ్యూరు ఎన్‌కౌంటర్‌కు కారణమైన అప్పటి హెూం మంత్రి మాధవరెడ్డిని గెరిల్లాలు అంతమొందించడంలో ఎస్.వీ చేసిన మోటివేషన్ మరువలేనిది.

ప్రజాకంటకుడు, దుష్ట రాజకీయ నాయకుడు కారంచేడు దళితుల నరసంహారానికి కారకుడైన దగ్గుబాటి చెంచురామయ్యను, వేంపేంట దళితుల మారణహెూమానికి కారకుడు భూస్వామి బుడ్డా వెంగళరెడ్డిని, రామాపురం ప్రజావ్యతిరేకులు అచ్చిరెడ్డి, అంకిరెడ్డిలను, ఉమేష్‌చంద్ర లాంటి క్రూరులైన పోలీసు అధికారుల నిర్మూలన, నరహంతక మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై జరిగిన గెరిల్లా దాడులకు రూపకల్పన చేయడంలో నిర్ణయాత్మక పాత్ర వహించి వర్గపోరాటాన్ని ముందుకు నడిపించటంలో కీలకమైన పాత్ర పోషించినవాడు ఆర్‌కే.

కామ్రేడ్ యస్.వీ. పరాధీన కులంలో పుట్టి పెరిగినప్పటికీ కూడా ఆ దోపిడీ వర్గపు భావజాలం దరిచేరనీయకుండా అందరితో చాలా సౌమ్యంగా, స్నేహంగా, నిర్మలంగా వ్యవహారించేవాడు. ఏ విషయమైనా నిశితమైన ఆలోచనతో, అందరికీ నచ్చిన ఆచరణతో నడిచిన, నిలిచిన ఆర్‌కే మనందరికీ ఆదర్శప్రాయుడు.

మహిళా ఉద్యమమన్నా మహిళా కామ్రేడ్స్ అన్నా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకు నడిపించిన కా. యస్.వి. తన పనులరీత్యా ఎంత బిజీగా ఉన్నప్పటికీ దొరికిన అతి కొద్ది సమయాన్ని



నిలిచిపోయాడు. అందుకే తన అమరత్వ వార్తతో ఎన్ని లక్షల మంది కంటతడి పెట్టారో? ఎంత మంది తల్లుల ఆర్తనాదాలు నింగికెగిశాయో? ఎంత మంది ఆడబిడ్డల ఆశలు అగ్నిజ్వాలలయ్యాయో? పరాయివాళ్లు సైతం ఆయన త్యాగాన్ని కీర్తించక తప్పలేదు.

మొట్టమొదట నాకు కామ్రేడ్ ఆర్.కె. పరిచయం అంటే నేను దళంలోకి వచ్చిన కొత్తలో అది గుంటూరు జిల్లా ప్లీనం సందర్భంగా ప్లీనం తయారీ పనుల్లో అందరూ తలమునకలై ఉండగా 'ఎవరో పెద్దాయన వస్తాడం'టని మా సీనియర్ కామ్రేడ్ చెప్పగా తెలిసింది. కొద్దిరోజులకు ఆ పెద్దాయన రావటం, ప్లీనం మొదలవటం జరిగింది. ఆ సమయంలో ప్రతిరోజూ ఒక సంఘటన నన్ను ప్లీనం వేదికకు దూరం నుంచే అమితంగా ఆకర్షించింది. ఆ పెద్దాయన క్షణం తీరిక దొరకగానే తనకు ప్రొటెక్షన్‌గా వచ్చిన మహిళా కామ్రేడ్‌కు స్కూలు చెప్పేవాడు. అది కూడా చాలా నిదానంగా, ఒత్తులు, పొల్లులు ఎలా పలకాలని తను ఉచ్ఛరిస్తూ చెప్పేవాడు. ఇది గమనించిన నాకు 'అబ్బా' నాయకులు ఇలా కూడా ఉంటారా?' అని నాలో నేను ఎంతో ముచ్చటపడ్డాను. ఆ కామ్రేడ్స్, ఈ కామ్రేడ్స్ పిలుస్తుండగా తెలిసింది ఆ పెద్దాయన పేరు శ్రీనివాస్ అని. షార్ట్‌గా యస్.వీ. అని పిలుస్తారని. తర్వాత్తర్వాత ఆ పెద్దాయనతో నాకు పరిచయం ఏర్పడింది. నా పేరుతో కాకుండా నన్ను అప్పుడప్పుడు 'అమ్మాయ్' అని పిలిచేవాడు. 'అమ్మాయ్' అనే పిలుపుతో నా ఒళ్ళంతా పులకరించిపోయేది. ఒక్కసారిగా అమ్మా, నాన్న, అన్నాయ్ పిలిచినట్లనిపించేది. అందుకే 'అమ్మాయ్' అని పిలిచిన ప్రతిసారి రెక్కలు కట్టుకొని యస్.వీ. ముందు వాలేదాన్ని. అలా యస్.వీ. అంటే మనసులో చెదిరిపోని అభిమానం, గౌరవం ఏర్పడింది. (నన్ను 'అమ్మాయ్' అని అమరులు యమ్.ఆర్.గారు, యస్.వీ.నే పిలిచేది.) తర్వాతర్వాత ఎస్.వీ పేరుతోనే పిలిచేసాగాడు.

కేడర్లను, ప్రజలను అమితంగా ప్రేమించే కామ్రేడ్ యస్.వీ. వారి కష్టసుఖాల్లో పాలు పంచుకొనేవాడు. ప్రతి సమస్యను నిశితంగా పరిశీలించి, దానికి సరైన పరిష్కారం చూపేవాడు. అందుకే కామ్రేడ్ యస్.వీ. అంటే అందరికీ ఎనలేని గౌరవం, అభిమానం కూడా. ప్రజలతో ఎంతైతే మమేకమవ్వాలో అంతగా తాదాత్మయం చెందేవాడు. కాబట్టి ఎన్ని సంవత్సరాలు గడిచినా యస్.వీ. ని ఎవరైనా ఎలా మరచిపోగలరు! ఆయన వారి మనోఫలకం పై సదా జీవించే ఉంటాడు.

గుంటూరు జిల్లాలో దాచేపల్లి ఏరియా చిన్న చిన్న తుప్పలు మాత్రమే ఉన్న మైదాన ప్రాంతం. ఒకవైపు కృష్ణా నది, నది అంచమ్మటి సిమెంటు ఫ్యాక్టరీలు, ఊర్ల అంచున ముగ్గు మిల్లులు, పిడుగురాళ్ళ సున్నపుబట్టీలు, నాపరాయి క్వారీలు ఉండేవి. అక్కడి చిన్న చిన్న పరిగకంప పొదల్లో దళం మకాం ఉండేది. అవికూడా లేనిచోట పత్తి, మిర్చి, కంది చేలల్లోనే మకాం వేసేది. రోడ్డు, రైల్వేలైను, కమ్యూనికేషన్ వ్యవస్థ, పోలీస్టేషన్లు కూతవేటు దూరంలోనే ఉ

న్నప్పటికీ ప్రజలు దళాన్ని కంటికి రెప్పలా కాపాడుకునేవారు. ఆ ప్రజలకు విప్లవ పార్టీ పట్ల అంకిత భావంతో కూడిన అంతటి బాధ్యత, విశ్వాసం కలిగించింది కామ్రేడ్ యస్.వినే. రామాపురం, గామాలపాడు, పొందుగల, శ్రీనగర్, బట్రుపాలెం, పిన్నెల్లి, మాదినపాడు, తుమ్మలచెరువు గ్రామాలలో 'గోపాలం పంతులు'గా తిరుగుతూ అణగారిన బతుకులకు అండగా నిలబడి వర్గపోరాటాన్ని ముందుకు నడిపించాడు ఆర్.కే. పీడిత ప్రజలకు, అందునా దళిత ప్రజలకు అండగా నిలబడి వారిని ఒక తాటిపై నిలబెట్టాడు. ఏ ఇంటి గడప తొక్కినా, ఏ అన్నను, అక్కను కదిలించినా 'గోపాలం పంతులు గారి' ఊసు లేకుండా ఉండేదే కాదు.

'మా బతుకులిలా ఉండేవా? ముందు ఎంత పెత్తనం, రెడ్ల ఇళ్ళ ముందు నుంచి పోటానికుందా? ఇప్పుడు గానీ పోతున్నాం. ఇదంతా గోపాలం మాష్టారు వచ్చినప్పటినుంచే' ఒక సందర్భంలో గుర్తు చేశాడు డానియేల్.

'నిజం! పార్టీ చేసిన కృషి కాబట్టి, లేదంటే పెద్ద కులపోళ్ళకు ఎదురు పడటం ఉందా? మంచం మీద కూర్చున్నవాళ్ళు కూడా లేవాల్సిందే! మా వైపు పార్టీ ఉందని గానీ కిమ్మనకుండా ఉంటున్నారు. లేదంటే వాళ్ళు పాడిందే పాట-ఆడిందే ఆట'. అప్పటి పరిస్థితులను కళ్ళకు కట్టినట్టు చెప్పారు ఏసోబన్న, మరియమ్మలు.

ఒక చల్లని సాయంకాలం. అప్పుడే చీకటి పడుతోంది. చలిగాలికి చీర గట్టిగా కట్టి వడివడిగా అడుగులు వేస్తూ ఊరి అంచుకు వచ్చేశాను. 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకొని మిరప చేలోంచి సన్నని కాలిబాట గుండా ఊళ్ళోకి దారి తీశాను. దొడ్డి దారిన ఇంట్లోకి ప్రవేశించాను. నా పని వీలయినంత తొందరగా అన్నం వండించుకొని తిరుగుముఖం పట్టాలి. ఎందుకంటే పక్కనే స్టేషన్, ఇంటిముందు బైపాస్ రోడ్డు. ఆ ఊరు బాగా పేరున్న గామాలపాడు. ఆ కుటుంబం బాగా పరిచయమున్న కుటుంబం. పార్టీని, అందునా యస్.వీ.ని అమితంగా అభిమానించే జంట ఆ ఇంటి వాళ్లది. నేనొచ్చిన పని ఇట్టే అర్థమైన ఇంటక్క వంట పనిలో నిమగ్నమైంది. అక్కకు సాయం చేస్తూ మాటలు కలిపాను. మాటల మధ్యలో ఇంటక్క 'గోపాలం పంతులుగారున్నారా? ఎట్టా ఉన్నారు? యేన్నాళ్ళయ్యింది చూసి. మా పెళ్ళి చేసింది గోపాలం పంతులుగారే. చిన్నప్పుడు పంతులు గారితో తిరిగేది. ఈయనైతే అస్సలు వదిలేవాడు కాదు. ఎప్పుడొచ్చినా పల్లెకే వచ్చేవాడు. ఎన్నిరోజులైనా మా ఇంట్లోనే ఉండేవాడు. అందర్నీ పోగేసి బడి చెప్పేవాడు. మాత్రలు కూడా ఇచ్చేవాడు' అని 'పంతులు గారి' గురించి అక్క ఇంకా ఇంకా చెప్పుకుపోతూనే ఉంది. వింటూనే కా. యస్.వీ.పై ఆ జంట పెంచుకున్న ప్రేమకు కళ్లు చెమ్మగిల్లి చలించిపోయాను.

బట్రుపాలెం తండాలో కూడా 'మా పంతులు గారెలా ఉన్నార'ని కలిసిన ప్రతిసారి సోమ్లా నాయక్ బాగా గుర్తు చేసేవాడు.



ఒక ముఖ్యమైన పని మీద జిల్లాకు వచ్చినప్పుడు జనం మిమ్మల్ని గుర్తు చేస్తున్నారు అని యస్.వీ. దృష్టికి తెచ్చినప్పుడు చిరు మందహాసంతో 'అట్టానా?' అని అప్పటి కష్టాలు, కడగండ్లు వాటి పరిష్కారానికి ప్రజల్లో పార్టీ చేసిన పోరాటాలు, అప్పటి గ్రామాలు, పరిచయస్తులు, నాయకులు అప్పటి పట్టణోద్యమ పరిస్థితిని (గుంటూరు, విజయవాడ) అంతా పూసగుచ్చినట్టు నాకు చెప్పాడు పంతులు గారు. విజయవాడ టౌన్‌లో సానుభూతిపరుల పేర్లను, ఇళ్ళను కూడా గుర్తుకు తెచ్చుకుంటూ ఇప్పుడు ఎలా ఉన్నారో? అని తపన పడ్డాడు. ప్రజలతో, కేడర్లతో నిరంతరం ఆత్మీయసంబంధాన్ని కలిగిఉంటూ, దూరంగా ఉన్నప్పుడు వారి యోగక్షేమాలను లెటర్స్ ద్వారా తెలుసుకునేవాడు. కా. యస్.వీ.లో ఉన్న ఆత్మీయత అటువంటిది. అందుకే యస్.వీ. అంటే అందరికీ చాలా అభిమానం. తను సీ.వో.గా పని చేసినప్పటి పరిచయస్తులు, సానుభూతిపరులను జిల్లాకు వచ్చినప్పుడు పిలిపించుకొని మాట్లాడేవాడు. వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపేవాడు. అది వారికి ఎంతో బలాన్నిచ్చే రాజకీయ టానిక్‌లా పనిచేసేది.

'పార్టీ లైను పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలనేవాడు. ఎన్ని సమస్యలొచ్చినా పార్టీ లైనును, పాలసీలను పదునుపెట్టుకోవాలి తప్ప పక్కన పెట్టకూడదనేవాడు. వాటికి కట్టుబడి ఉండాలి, ప్రజలకు అవి నేర్పాలి. అప్పుడే మన మీద మనకు, ఉద్యమంపై. సిద్ధాంతంపై నమ్మకం బలపడుతుంద' నేవాడు.

పార్టీలో వచ్చిన అంతర్గత సంక్షోభాలను చాలా సంయమనంతో పరిష్కరించిన వారిలో యస్.వీ. ఒకరు. ఆయన అందరి విశ్వాసాన్ని చూరగొన్నాడు. రెండు వేల సంవత్సరంలో గుంటూరు జిల్లా పార్టీ కమిటీలో అంతర్గత ఘర్షణలు వచ్చి పార్టీ రెండు గ్రూపులుగా అయిపోయింది. కాన్ఫరెన్స్ నిర్వహించినా సమస్య తెగని కారణంగా యస్.వి.నే వచ్చి మళ్లీ ప్లీనం నిర్వహించాడు. ఎవరి తప్పులు ఎంతున్నదో సీరియస్‌గా వారి దృష్టికి తీసుకుపోయాడు. పార్టీ రాజకీయ, నిర్మాణ పంథా పట్ల విశ్వాసం సన్నగిల్లిన చిన్న గ్రూపులో అరాచకంగా ఉన్న వారికి పార్టీలో స్థానం లేదని కరాఖండిగా చెప్పాడు. దాని తర్వాత చిన్న గ్రూపులో ఉన్న ముఖ్యమైన వారు తమ ఆచరణను మార్చుకోలేకపోయిన వారు అప్పటి రాష్ట్ర డీజీపీ ముందు సరెండర్ అయ్యారు.

ఏపీలో ఉన్న సీరియస్ నిర్బంధం వలన నీటి తావుల దగ్గర దళం మకాం వేయలేని పరిస్థితి. ప్రతిరోజూ నీళ్ళు మోసుకోవాల్సిందే. అందరం లైన్లో నిలబడగానే యస్.వీ. కూడా ఠంచనుగా వచ్చి లైన్లో నిలబడేవాడు. 'మేం ఉన్నాం గదా!' అన్నప్పుడు 'కొద్ది సేపేగా!' అని రెండు చేతుల్లో రెండు పది-పది లీటర్ల క్యాన్లు మోసేవాడు.

శత్రు దాడులు ఊపిరాడకుండా ఉన్న సమయంలో దక్షిణ తెలంగాణ రీజినల్ సెక్రటరీగా, ఆ తర్వాత ఏపీ రాష్ట్ర కమిటీ సెక్రటరీగా, పిదప ఎఓబి స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా

కల్మషం తెలియని కామ్రేడ్లీ బంధం
ఎర్రెర్రని అనుబంధం
అరుణ పతాకంలో ఆవిష్కరించుకుంటాం
విప్లవ వీరుల ఆశయాలను....
పోరాట పొత్తిళ్ళలో పదిలంగా, మురిపెంగా
పొదుపుకొని పోరాడుతాం
ఆశయాల సాధనకై తుది వరకు పోరాడుతాం.

## గఢ్‌చిరోలి రణభూమిలో...పోరు పరిమళాలు

రవళి

గడ్‌చిరోలీ రణభూమిలో
పుట్టిన బిడ్డలు వాల్లు
దోపిడిపై గన్నులెక్కుపెట్టిన
వీరాంగనలు వాళ్లు
బతుకు పోరులోనే
ఆయుధాలతో అక్షరాలు దిద్దినవాళ్లు
మార్క్సిజం లెనినిజం మావోబోధనల్ని
ఆచరణకు జోడిస్తూ
ఉద్యమ నిర్మాతలైన వాల్లు
మహిళా విముక్తికై
పితృస్వామ్యాన్ని సవాలు చేశారు
మనుధర్మ శాస్త్రాన్ని మట్టు బెట్ట
మార్గానన్వేషించిన ధరిత్రి బిడ్డలు వాళ్లు.
ఉగ్రులై ఉప్పెనై చురకత్తులై
ఉక్కు పిడికిళ్లను బిగించి
లేచినవాల్లు



సంఘటన అక్కడి ప్రజలను సంఘటితం చేయడానికి, వారిని పోరాటాలలో కదిలించడానికి తోడ్పడింది. పశ్చిమ చంపారన్‌లోని ఈ అటవీ ప్రాంతం గెరిల్లాజోన్‌గా అభివృద్ధి చెందింది. అక్కడ పెంపొందిన విప్లవోద్యమంతో దోపిడీ భూస్వాముల వద్ద గల అక్రమ భూములు, ఆయుధాలు ప్రజల స్వాధీనమయ్యాయి. విచక్షణా రహితంగా భూస్వాములు, ప్రభుత్వాలు కొనసాగించే అడవుల నిర్మూలనను ప్రజలు అడ్డుకొని వాటిని సంరక్షించారు. ప్రజలకు బెడదగా మారిన బందిపోట్లను తరిమికొట్టారు. ప్రజలపై తరచుగా దాడులకు దిగుతున్న పోలీసులపై, పోలీసు క్యాంపులపై గెరిల్లా దాడులు చేసారు. వారి నుండి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

ఎంసీసీ ఉత్తర బిహార్ కమిటీ ఏర్పడిన వెంటనే, కామ్రేడ్ చింతన్‌దా అందులో సభ్యుడయ్యారు. కానీ ఆ తరువాత జరిగిన ఉద్యమ విస్తరణలో భాగంగా ఏర్పడిన 3యు (ఉత్తర బిహార్-ఉత్తరప్రదేశ్-ఉత్తరాఖండ్) స్పెషల్ ఏరియా కమిటీ లో సభ్యునిగా ఎన్నికయ్యారు. 2004లో ఎంసీసీఐ, సీపీఐ (ఎంఎల్) (పీపుల్స్‌వార్) విలీనమైనప్పుడు ఐక్యపార్టీ కేంద్రకమిటీ సభ్యుడయ్యారు. ఆ క్రమంలోనే కేంద్ర కమిటీ ఏర్పరచిన ఉత్తర రీజినల్ బ్యూరో (ఎన్ఆర్‌బీ)లో భాగమయ్యారు. కానీ, 2011 తరువాత ఉత్తర్ రీజియన్‌లో పార్టీకి ఎదురైన నష్టాలతో ఆ బ్యూరో రద్దవడంతో అంతిమ శ్వాస వదిలే వరకు చింతన్‌దా సీసీఎంగా కొనసాగారు.

కామ్రేడ్ చింతన్‌దా స్కూల్ విద్యను మాత్రమే కాకుండా, మార్క్సిజాన్ని కూడా బోధించే ఒక మంచి టీచర్. ఆయన పార్టీ కేడర్లకు విద్య గరిపే బాధ్యతలు తీసుకున్నారు. ఉద్యమ ప్రాంతాలలో కేడర్లకు మార్క్సిస్టు తత్వశాస్త్రం, మార్క్సిస్టు అర్థశాస్త్రం, విప్లవ రాజకీయాలు బోధించారు. ఆయన బోధనా పద్ధతి సరళంగా, సహజంగా ఉండేది. జటిల విషయాలను సరళంగా వివరించేవారు. ఆయన మార్క్సిజాన్ని ఆచరణకు అన్వయిస్తూ వర్తమాన ఉదాహరణల ద్వారా వివరించేవారు. ఆయనకు ఇంగ్లీషు, హిందీ భాషలలో మంచి పట్టు ఉండేది. ఆ రెండు భాషల్లో వ్యాకరణం బోధించేవారు.

కామ్రేడ్ చింతన్‌దా ఉత్తర బిహార్‌లో మూడు సార్లు అరెస్టయ్యారు. మొదట 2005లో ఉత్తర బిహార్‌లో, చివరగా 2010లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో అరెస్టయ్యారు. జైలు నుంచి విడుదలైన వెంటనే ప్రతిసారీ ఆయన్ని తిరిగి అరెస్టు చేసారు. కాన్పూర్‌లో ఆయన అరెస్టు మరింత భయానకమైంది. అక్కడ తీవ్రమైన చిత్రహింసలకు గురయ్యారు. ఆయనను ఆ పాశవిక చిత్రహింసలు శారీరకంగా, మానసికంగా ప్రభావితం చేశాయి. పోలీసుల చిత్రహింసల కారణంగా ఆయన మూడుసార్లు మెంటల్ షాక్‌కు గురయ్యారు. 2010 నాటికి ఒక చెవి వినికిడి శక్తి కోల్పోయారు. జైలులో ఉన్నప్పుడు బోన్ (ఎముకలు) టీబీ వచ్చింది. అంతేకాకుండా ఆయనకు బీపీ, హెర్నియా, పైల్స్ జబ్బులు కూడా ఉండేవి. 2014లో విడుదల అయిన తరువాత ఇక గురుతరమైన బాధ్యతలేవీ చేపట్టలేకపోయారు. క్రమంగా తన శరీరంపైనా, మెదడుపైనా

అదుపు కోల్పోయారు. పోలీసులు, జైలు అధికారుల పీడన ఆయన శరీరాన్ని మరింతగా క్షీణింపజేసింది. మానసిక సంతులనం కోల్పోయారు. చికిత్స జరిగినప్పటికీ పూర్తిగా కోలుకోలేకపోయారు. తుదకు కామ్రేడ్ చింతన్‌దా అనారోగ్యం నుండి బయటపడలేకపోయి 2020 జనవరి 6వ తేదీన ఈ ప్రపంచానికి వీడ్కోలు పలికారు. భౌతికంగా ఇక ఆయన మనకు లేరు.

ఇవాళ కామ్రేడ్ చింతన్‌దా మన మధ్య లేరు. కానీ ఆయన జ్ఞాపకాలు, ఆదర్శాలు, ఆశయాలు మనకు ఉన్నాయి. ఆయన రాజకీయ కృషి, త్యాగం, అంకితత్వం, సాహసం మనకు ఎల్లప్పుడూ ప్రేరణను, మార్గదర్శకత్వాన్నీ అందిస్తూ ఉంటాయి. ఆయన స్మృతులు మనకు బలాన్నిస్తాయి. ఆయన అద్భుతమైన, అవిస్మరణీయమైన అనుభవాన్ని స్మరించుకుందాం.

కాన్‌పూర్ జైలు నుంచి విడుదల అయిన తరువాత కామ్రేడ్ చింతన్‌దా బిహార్-ఝార్ఖండ్ సరిహద్దు ప్రాంతానికి వెళ్లారు. అక్కడ అర్ధసైనిక బలగాలతో ఎదురుకాల్పులు జరిగాయి. ఫైరింగు, షెల్లింగు జరిగాయి. కానీ ఆయన భయపడలేదు, నిరాశపడలేదు. శారీరకంగా బలహీనంగా ఉన్నారే కానీ ఆయన గొంతు మహా శక్తిమంతంగా ఉన్నది. నిబ్బరంగా, వీరోచితంగా సమరంలో పురోగమించారు. పీఎల్‌జీఏ యోధులను ఉత్సాహపరుస్తూ శత్రువుపై దాడిలో పాల్గొన్నారు. 'కామ్రేడ్స్! అర్ధసైనిక బలగాలు సింహాలు కాదు. పీఎల్‌జీఏ యోధులు బతికి ఉన్న పులులు. చిరకాలం వర్ధిల్లుతారు. స్నేహితులారా, ముందుకు ఉరకండి, వారిని తుడిచిపెట్టివేయండి'. ఈ ప్రేరణను అందుకున్న పీఎల్‌జీఏ యువ యోధులు శత్రువుపై దునుమాడారు. అర్ధసైనిక బలగాలు వెనకడుగు వేయక తప్పలేదు.

కామ్రేడ్ చింతన్‌దా సరైన పద్ధతిలో స్వయం విమర్శ చేసుకునేవారు. తన వైపు నుంచి తప్పు జరిగిందని అర్థమయిన తరువాత దాన్ని అంగీకరించడానికి, సరిదిద్దుకోవడానికీ ఏ మాత్రం వెనుకాడేవారు కాదు. రోజువారీ జీవితంలో కచ్చితమైన క్రమశిక్షణ పాటించేవారు. తన తోటి కామ్రేడ్స్‌తో మంచిగా వ్యవహరించేవారు. జైలులోనూ, చివరికి స్పృహ లేని పరిస్థితి ఏర్పడే వరకు కూడా ఎంతో క్రమశిక్షణాయుతంగా ఉన్నారు. అవిశ్రాంతంగా చదివే, రాసే, మాట్లాడే శక్తిని మానసిక షాక్ వల్ల కోల్పోయారు.

**ఆయన జీవితం నుంచి కొన్ని ఉల్లేఖనలు, గుణపాఠాలు**

1. కామ్రేడ్ చింతన్ దోపిడీ కులంలో పుట్టి పెరిగి పీడిత ఆదివాసీ, దళిత, వెనుకబడిన శ్రామిక కులాల పక్షాన నిలబడ్డారు. విప్లవం కోసం తన యావత్ జీవితాన్ని అర్పించారు. దోపిడీ కుల అహంకారాన్ని ఈషణ్మాత్రం కూడా ప్రదర్శించేవారు కాదు. ఉత్తమ లక్షణాలు ఉన్న మంచి కమ్యూనిస్టు.



ఆ చరిత్ర పురోగమనంలో భాగమైనవాడిని
చరిత్రను నడిపించే ఛోదకశక్తిని
ఇక ఇప్పుడు
నేను ఎవరినంటే,
నేను కమ్యూనిస్టును - విప్లవ కమ్యూనిస్టును.

**– కామ్రేడ్ ఆర్.కే అమరుడైన తర్వాత తన డైరీలో దొరికిన కవిత**

## అమరుడు సాకేత్ యాదిలో....

**సుహాసిని**

సాయుధ సమరంలో వీరుడు సాకేత్
విప్లవ చుక్కాని ధీరుడు ఆర్.కే.
భౌతికంగా మన మధ్య లేని మన సాకేత్
నేర్పిన విద్యా బుద్ధులు, సిద్ధాంత రాజకీయాలు
అజరం, అమరం
ఎక్కడో పుట్టి జనంలో పెరిగి
దోపిడీ రహిత సమాజ స్థాపన కై
వర్గ పోరులో పీడిత ప్రజల పక్షాన నిల్చి...
భూమి భుక్తి విముక్తి కోసం
పేగు బంధాన్ని పెనవేసుకొని
ప్రజలే ప్రాణమని, జనమే గురువులనీ
వర్గ పోరులో.....
పోరాడుతూ వీరుడివైనావు
నీ ఆశయం ఉన్నతమైనది
హిమశిఖరాలను మించినది.

కూడా బలి తీసుకొంటున్నది. కరోనా రెండవ వేవ్‌లోనే విప్లవకారులు కొందరు కరోనా వ్యాధికి గురైనారు. ఈ కరోనా రెండవ వేవ్‌తో కామ్రేడ్ యాప నారాయణ అమరులైనారు. మానవాళికి వినాశకరంగా తయారైన కరోనాను లేదా అలాంటి మహమ్మారులను ఎదుర్కోవాలంటే ఈ భూ ప్రపంచంలో సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించాలి. మన దేశంలో సామ్రాజ్యవాదానికి ఊడిగం చేసే భారత అర్ధవలస-అర్ధభూస్వామ్య వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలనూ కూలదోయాలి. భారతదేశంలో దీర్ఘకాల ప్రజాయుద్ధం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారా కామ్రేడ్ యాప నారాయణకు మనం నిజమైన నివాళినర్పించగలం. ఆ కార్య సాధనకు మనమంతా దృఢంగా ముందుకు సాగాలి.

★

కవితలు

## నేను ఎవరినంటే ! ?

నేను
నేను ఎవరినంటే
పుట్టుకతో ప్రమేయం లేనివాడిని
మరణంతోనూ ప్రమేయం ఉండీ లేనివాడిని
మధ్యకాలంలో నేను,
నేనే!
గత నా మానవసారాన్ని ఆకళింపు చేసుకుంటున్నవాడిని
గతం వర్తమానంలోకి ఎగబాకిన వైనాన్ని అధ్యయనం చేస్తున్నవాడిని
వర్తమానం భవిష్యత్‌లోకి పురోగమించే గతిశీలతను విశ్వసించినవాడిని
అందుకే నేను
చరిత్ర పురోగమిస్తుందని నమ్మినవాడిని



2. దేశంలో ప్రతిష్ఠాకరమైన విద్యా సంస్థలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఏ విశ్వవిద్యాలయం లోనైనా ఆచార్యులు కాగలిగేవారు. కానీ సౌకర్యవంతమైన జీవితాన్ని వదిలిపెట్టి విప్లవ కమ్యూనిస్టుగా మారారు. కార్మికునిగా కార్మికవర్గానికి సేవ చేసారు. ఆయన త్యాగం, అంకితభావం ఆదర్శవంతమైనవి, అభినందనీయమైనవి.

3. భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేయడానికి ఏదీ అడ్డం రాకూడదని ఆయన భావించాడు. చివరి నిముషం వరకు సాయుధ పోరాట మైదానంలో దృఢంగా నిలబడ్డారు.

4. పదవి, డబ్బు ఆశ విప్లవానికి శత్రువులు. వీటి పట్ల ఆయన జాగరూకత కలిగి ఉండేవారు. తన వారసత్వ ఆస్తిని వదిలివేసి పార్టీలో, ప్రజలలో కార్మికునిగా జీవించారు. తన ఇంటిని, కుటుంబాన్ని త్యాగం చేసి సహచర కామ్రేడ్స్‌నే తన కుటుంబంగా భావించారు. వారి మధ్యనే ప్రాణాలు వదిలారు. కష్టకాలంలో తన కామ్రేడ్స్ వద్దకు వెళ్లారే తప్ప కుటుంబం వద్దకు వెళ్లలేదు. తన పరిస్థితులు, లక్ష్యాలకు అనుగుణంగా జీవించారు. పార్టీ బయట ఎవ్వరితో రాజీ పడలేదు.

5. మనం జీవించి ఉండకపోయినా ఈ ప్రపంచం మారుతుంది. మన జీవిత కాలంలోనే విప్లవం పరిపూర్తి కావాలని లేదు. అయితే దాన్ని పరిపూర్తి చేయవలసిన బాధ్యత మనకు ఉన్నది. మిగిలిన పనిని భవిష్యత్తు తరం నెరవేరుస్తుంది. ఆయన ఈ విషయాన్ని ఆకళింపు చేసుకుని తన యావత్తు జీవితం అమలు చేసారు.

6. నైజీరియా కవి, నాటక రంగ ప్రముఖుడు బోల్ షోయెంకా చెప్పిన మాటను ఆయన నిజం చేసారు. రెండు సంవత్సరాలకు జైలు నుంచి విడుదల అయిన తరువాత షోయెంకా తన జైలు జీవితం గురించి ఇలా అన్నారు – 'జైలుకు వెళ్లే ముందు దేన్నైతే నమ్ముతామో విడుదల అయిన తరువాత కూడా అదే నమ్ముతాం. అయితే ఈ నమ్మకం ఇంకా బలపడుతుంది'. మూడు సార్లు అరెస్టై, చిత్రహింసలకు గురి అయ్యి కూడా కామ్రేడ్ చింతన్‌దా నిరాశపడిపోలేదు, లొంగిపోలేదు, భయపడలేదు. ప్రాణం కన్న మిన్నగా పార్టీ రహస్యాన్ని కచ్చితంగా కాపాడారు. ఆయన వల్ల పార్టీకి ఏ రకమైన నష్టం కానీ జరిగినట్టుగా ఏ రాష్ట్రం నుంచి కూడా రిపోర్ట్‌లు లేవు. విడుదల అయిన ప్రతిసారీ ఆయన మరింత రాటుదేలి నిశ్చయంగా వర్గ పోరాటంలో, ప్రజా యుద్ధంలో భాగం అవుతూ వచ్చారు.

7. ఆయన జీవితంలో ఒక ప్రత్యేక లక్షణం ఉన్నది. అత్యంత కష్టతరమైన పరిస్థితులలో విప్లవంలో, ప్రజలలో నమ్మకం నిలబెట్టుకున్నారు. పార్టీ అధికారిక పంథాను అంటిపెట్టుకుని ఉన్నారు. వర్గ పంథా-ప్రజా పంథాపై, మార్క్సిజం-లెనినిజం-మావోయిజంపై బలంగా నిలబడ్డారు.

కామ్రేడ్ చింతన్‌దా గొప్ప ఉపాధ్యాయుడు, జనరంజకమైన ఉపన్యాసకుడు, ఉన్నత విద్యావంతుడు, అలుపెరుగని కార్యకర్త. ఆయనలో ఉన్న కార్మికవర్గ లక్షణాలు ఆయనను బలమైన కమ్యూనిస్టుగా, నిశ్చయమైన మార్క్సిస్టు-లెనినిస్టు-మావోయిస్టుగా నిలబెట్టాయి. మన ప్రియతమ కామ్రేడ్, సహచర యోధుడు, ఉపాధ్యాయునికి కేంద్రకమిటీ కన్నీటి నివాళి అర్పిస్తున్నాది. ఆయన ఆశయాన్ని పరిపూర్తి చేస్తామని శపథం చేస్తున్నది. కామ్రేడ్ చింతన్‌దా జీవితం నుంచి అవిరామ విప్లవ కృషిని, చొరవను, పట్టుదలను, నిబద్ధతను విప్లవ శ్రేణులన్నీ నేర్చుకోవాలి. ఆయన అమరత్వం కలిగించిన ఆవేదనను శక్తిగాను, కన్నీటిని దోపిడీ రాజ్యంపై క్రోధంగాను మార్చుకోవాలి. అమరవీరుల ఆశయాలను పరిపూర్తి చేస్తామని మళ్లీ మళ్లీ శపథం చేద్దాం,

**'కామ్రేడ్, చేతిలో ఎర్రజెండాతో, గుండెల్లో మీ జ్ఞాపకాలతో ముందడుగు వేస్తుంటాం మీ అమరత్వం కలిగించిన దుఃఖాన్ని దిగమింగుతూ మునుముందుకే సాగుతాం'.**

## సాంతస్కృతిక యోధుడు అమరుడు కామ్రేడ్ రాజ్ కిషోర్‌కు లాల్ లాల్ సలాం!



కామ్రేడ్ రాజ్‌కిషోర్ బిహార్ రాష్ట్రానికి చెందిన విప్లవ సాహిత్య, సాంస్కృతికోద్యమ ప్రధాన నాయకులలో ఒకరు. ఆయన అక్కడ విప్లవ మేధావుల సంఘాన్ని (క్రాంతికారి బుద్ధిజీవి సంఘ్) నిర్మించాడు. 1983లో ఏఐఎల్ఆర్‌సి ప్రథమ జాతీయ మహాసభలు ఢిల్లీలో జరిగాయి. కామ్రేడ్ రాజ్ కిషోర్ ఏఐఎల్ఆర్‌సి కార్యవర్గంలో సభ్యులుగా ఎన్నికయ్యారు.. 2002 జనవరి 13, 14 తేదీలలో హైదరాబాదులో ఏఐఎల్ఆర్‌సి 8వ మహాసభలు జరిగాయి. అందులో కామ్రేడ్ రాజ్ కిషోర్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కామ్రేడ్ రాజ్‌కిశోర్ 2001లో బిహార్ ప్రజా ప్రతిఘటన పోరాటాల వేదిక(ఎస్ఎఫ్‌పీఆర్)కు నాయకత్వం వహించాడు. ఆయన చివరిసారిగా 2012లో హైదరాబాద్‌లో జరిగిన విప్లవ ప్రజాస్వామిక వేదికలో పాల్గొని దాని ప్రధాన కార్యదర్శిగా



## కామ్రేడ్ యాప నారాయణ అస్తమయం



నీవు చెబుతున్నదంతా కామ్రేడ్ యాప నారాయణ తల కిందికి వంచి వింటాడు. తను మాట్లాడేటప్పుడు నీ కళ్ళలోకి చూసి మాట్లాడతాడు. మాటకు అనుగుణంగా చేతులు ఆడించడం లయగా ఉంటుంది. ఆయన ఎల్లప్పుడు ఎదుటివారికి సహాయం చేయాలనే ఆలోచనతోనే ఉంటాడు. పార్టీ రహస్యాలను అవసరం మేరకు అవసరమైన వారితోనే చర్చిస్తాడు. మాటల వొరవడిలో పడి రహస్యాలను ఎక్కడ బహిరంగపర్చడం ఉండదు. ఆచరణకు సంబంధించి తన మాటల్లోనే చెప్పాలంటే "నిరంతరం ఏదో పని చేయాలనే కోరిక ఉంటుందని" అంటాడు. అలా ఆయన ఎప్పుడు ఏదో పనిలో నిమగ్నం అయి ఉండేవాడు. ఈ కార్యాచరణ అంతా విప్లవం కోసమే. విప్లవం తప్ప ఆయనకు మరోధ్యాస లేదు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం దెబ్బతింటూ వచ్చింది. తన ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని రోజు మందులు వాడడంతో పాటు ఉదయం పూట వ్యాయామం చేసేవాడు. అయినప్పటికీ, ఆయన ఆరోగ్యం క్షిణిస్తూ వచ్చింది. చివరకు కరోనా మహమ్మారి తాకిడితో అప్పటికే ఆస్తమా, బ్రాంకైటీస్, రక్తపోటుతో బాధపడుతున్న కామ్రేడ్ యాప నారాయణ గుండెపోటుతో తుది శ్వాస ఆగిపోయి ప్రాణాలను కోల్పోయాడు. శతృవు ఎన్‌కౌంటర్స్‌లో కా. హరిభూషణ్‌ను, హత్య చేయాలనే పథకాలు అన్ని విఫలమైనాయి. కానీ కరోనా మహమ్మారి ఆయనకు ఎలాంటి అవకాశం యివ్వకుండా బలి తీసుకొంది. సామ్రాజ్యవాదులు సృష్టించిన కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాపితంగా లక్షలాది మందిని బలిగొన్నది. చివరకు విప్లవకారులను

ఉన్న ఆజానుభావుడు మిలింద్ పక్కన 'అధూరా ఆశయోంకో పూరా కరూంగీ' (అసంపూర్ణ ఆశయాలను పూర్తి చేస్తాం) అన్న ముద్రలో కామ్రేడ్ ఎంజిలాను చూస్తుంటే విప్లవోద్యమ త్యాగాలు వృధాపోవనే భరోసా కలుగుతోంది. ఆయన పార్థివ శరీరాన్ని మోస్తూ రాజూరా గ్రామ వీధుల వెంట నడిచి శ్మషాన వాటిక చేరి ఆయన భౌతికకాయానికి నిప్పంటించాక చితిమంటలలోనుండి ఎగిసిపడుతున్న అగ్నికీలల ప్రకాశవంతమైన వెలుతుర్లలో అమరుడు మిలింద్ బొగ్గుగని కార్మికుల వినువీధులలో విన్పించిన విప్లవ నినాదాలే హోరెత్తుతున్నాయి. అక్కడ కన్నీళ్లతో నిల్చిన ఆయన మిత్ర బృందంలోని ప్రతి ఒక్కరిలో మిలింద్ రూపమే, ఆయన చెప్పిన మాటలే, ఆయన విన్పించిన విప్లవ సందేశాలే పదే పదే పొటమరిస్తున్నాయి. కామ్రేడ్ మిలింద్ అమర్ రహే!

కామ్రేడ్ దీపక్‌ను సురక్షితంగా గమ్యం చేర్చే బాధ్యతలలో నిమగ్నమై అత్యంత అంకితభావంతో ఆయనను కాపాడడానికి తుదివరకూ పోరాడి అసువులు బాసిన వీరగెరిల్లాలంతా చిరస్మరణీయులే. నాయకత్వ రక్షణ బాధ్యతలు నెరవేరుస్తున్న ఆ కంపెనీకి నాయకత్వం వహిస్తున్న కామ్రేడ్ లోకేష్‌తో పాటు ఆ దాడిలో అసువులు బాసిన ఉత్తర గడ్‌చిరోలీ డివిజనల్ కమాండర్ ఇన్ చీఫ్ కామ్రేడ్ మహేశ్, కంపెనీ పార్టీ కమిటీ మెంబర్ కామ్రేడ్ దిలీప్, కసంసూర్ ప్రాంత దళ కమాండర్ కామ్రేడ్ సన్నూ, ప్లాటూన్ పార్టీ కమిటీ మెంబర్ కామ్రేడ్ ప్రమోద్, కోర్చీ ప్రాంత దళ కమాండర్ కామ్రేడ్ కిషన్, ఆక్షన్ టీం మెంబర్ కామ్రేడ్స్ ప్రకాశ్, బండులతో పాటు 4 కంపెనీ సభ్యులు కోసా, లచ్చులతో పాటు మరి కొంత మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. వీరంతా మర్దిటోలలో తమను అనేక బ్యాచీలుగా చుట్టుముట్టిన సీ 60 కమాండోలతో, సీఆర్‌పీ బలగాలతో తెగించి పోరాడి నలుగురు కమాండోలను గంభీరంగా గాయపరిచి తుదివరకు నాయకత్వ రక్షణలో నిలిచి అసువులు బాసిన వీరయోధులే. వారి అంకిత భావానికి, అమరత్వానికి రెడ్‌శల్యూట్స్ తెలియచేద్దాం. నవయవ్వన ప్రాయంలోని వారి త్యాగాలు వృధా పోవనీ, వారి ఆశయాల పరిపూర్తికై భారత ప్రజలు కృత నిశ్చయంతో పోరాడుతారనీ, ప్రజల ప్రజాస్వామిక విప్లవాన్ని జయప్రదం చేసి తీరుతారని నినదిద్దాం.

> రాజకీయాలలో వినయం (హనెస్టీ) బలంతో సిద్ధిస్తుంది.
> వాగాడంబరత (హిప్రోకసీ/పాఖండీ) బలహీనత ఫలితం' - లెనిన్
> సమాజ హృదయమే సాహిత్యం - మాక్సిం గోర్కి
> తత్వశాస్త్రాన్ని తరగతిగదుల నుండి విముక్తి చేయండి - మావో



ఆయన విప్లవ ప్రజలకు తన సందేశాన్ని వినిపించాడు. ఆయన ఒక గొప్ప సాంస్కృతిక సైనికుడిగా సాహితీ కళా రంగాలలో అందించిన విప్లవ సేవలు చిరస్మరణీయమైనవి. కామ్రేడ్ రాజ్‌కిశోర్ తన 89వ యేట, డిసెంబర్ 22న తీవ్ర అనురోగ్యంతో తన స్వగృహం చంపారన్‌లో మరణించారు. ఆ సాంస్కృతిక యోధుడికి చేతనా నాట్య మంచ్ వినమ్రంగా తలవంచి విప్లవ జోహార్లర్పిస్తున్నది.

ఏఐఎల్ఆర్‌సిలో చేరడానికి పూర్వం ఆయన బిహార్‌లో క్రాంతికారీ నవజనవాదీ సాంస్కృతిక సంఘ్ బాధ్యతలు నిర్వహించారు. బిహార్ ప్రజల జనజీవితాలతో అత్యంత సన్నిహితంగా పెనవేసుకుపోయిన వ్యక్తిత్వం ఆయనది. కామ్రేడ్ రాజకిశోర్ ఒక మంచి వక్త. ఆయన శ్రోతలకు చెప్పదలచుకున్న విషయం చాలా సరళంగా, సులువుగా అర్ధమయ్యే రీతిలో వివరించేవాడు. ఆయన తన 'కంచు'కంఠంతో ఉత్తరాది శైలీలో నినాదాలు యిచ్చే తీరు ప్రజల్ని ఎంతగానో ప్రభావితం చేసేది. వీటన్నింటికీ మించి గొప్ప కార్యదక్షత కల కామ్రేడ్ అమరుడు రాజకీశోర్. మార్క్సిజం, లెనినిజం, మావోయిజంతో చివరి కంటా కొనసాగారు. ఆ రాష్ట్రంలోని అగ్రకుల పెత్తందారీ భూస్వామ్య శక్తులకు, వారి ప్రైవేట్ సైన్యాలకు వ్యతిరేకంగా అణగారిన ప్రజలు నిరంతరం చేసిన పోరాటాలతో మమేకం అయ్యారు. ఆ క్రమంలో ఆయన కుల, వర్గ పోరాటాలు జమిలిగా కొనసాగాల్సిన ఆవశ్యకతను అర్ధం చేసుకున్నారు. తన కుల చిహ్నమైన 'సింగ్' పదాన్ని తన పేరు నుండి వదులుకున్నానని, ఇక నుండి రాజ్ కిషోర్‌గా కొనసాగుతానని ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

ఒకవైపు ఏఐఎల్ఆర్‌సిలో కొనసాగుతూనే మరో వైపు అఖిల భారత ప్రజాప్రతిఘటనా వేదిక, రివల్యూషనరీ డెమోక్రాటిక్ ఫ్రంట్ సంస్థల తరఫున కూడా దేశమంతటా పర్యటించి ప్రజల్ని విప్లవ సందేశాలతో ఉత్తేజితుల్ని చేసారు. నిరంతరం ప్రజా ఉద్యమాల ఆచరణలో మునిగితేలినవాడు రాజ్ కిషోర్. ఎన్నడూ ఎలాంటి రాజ్య నిర్బంధానికి వెరవలేదు. పోలీసులు ప్రయోగించిన చిత్రహింసల ఫలితంగా ఒక కాలు విరిగినా, తప్పుడు కేసులతో వేధించినా ఆయన తన కార్యకలాపాల నుండి వెనుకంజ వేయలేదు. దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ శక్తులు పరమ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ దేశ ప్రజల సాంస్కృతిక వైరుధ్యాన్ని ధ్వంసం చేస్తూ విప్లవోద్యమాలను తుదకంటా నిర్మూలించడానికి కంకణం కట్టుకున్న వేళ మన ప్రియమైన ప్రజా సాంస్కృతిక యోధుడు మన మధ్య లేకపోవడం మనకు పెద్ద లోటు. ఆ లోటును పూరించుకోవడానికి ఆయన అందించిన ఆశయాల వెలుగులో వేనవేల సాంస్కృతిక యోధులను సృష్టించుకుంటూ ఆయన కలలు కన్న నూతన ప్రజాస్వామిక సంస్కృతి నిర్మాణానికి పూనుకుందాం.

## కామ్రేడ్స్ దీపక్‌దా, మహేశ్, లోకేష్, దిలీప్ సహ మర్దిటోల అడవిలో వీరోచితంగా పోరాడి అసువులుబాసిన 27మంది వీరయోధులకు విప్లవజోహార్లు



13 నవంబర్ 2021 మహారాష్ట్రలోని గడ్‌చిరోలీ జిల్లా విప్లవోద్యమ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజుగా మిగిలిపోతుంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు జిల్లా గడ్‌చిరోలీలోని ధనోరా తాలూకా గ్యారపత్తి పోలీసు స్టేషన్ పరిధిలోకల మర్దిటోల అడవిలో 10 గంటలకు పైగా జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ దీపక్ (మిలింద్ బాబూరావ్ తేల్తుంబ్డే) సహ 27 మంది కామ్రేడ్స్ అమరులైనారు. శతృవుతో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీరయోధులకు వినమ్రంగా తలవంచి విప్లవ జోహార్లు చెపుదాం. చెరిగిపోని అమరుల జ్ఞావకాలలో మునిగిన వారి బంధు మిత్రులంతా ఈ విషాదకర సమయంలో నిబ్బరంగా నిలువాలనీ వారి ఆదర్శాలను నిలుపాలనీ కోరుకుందాం.

కామ్రేడ్ దీపక్‌దా 5 ఫిబ్రవరి 1964లో యవత్‌మాల్ జిల్లా వణీ తాలుకా రాజూర్‌లో పేద కార్మిక కుటుంబంలో శ్రీయుతులు బాబూరావు, అనసూయలకు ఏడవ సంతానంగా జన్మించాడు. ఆయన హైస్కూల్ విద్య పూర్తి చేసి ఐటిఐలో ఫిట్టర్ కోర్సులో శిక్షణ పొందాడు. ఆ తరువాత మొదట బల్లార్‌పుర్ పేపర్ మిల్లులో అప్రెంటీస్‌గా ఆ తదుపరి వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్‌లో కార్మికుడిగా చేశాడు. ఆ క్రమంలో మొదట గని శ్రామిక ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ఆ తదుపరి భారత గని కార్మికుల ఫెడరేషన్ నాయకులలో ఒకరిగా ఎదిగివచ్చి కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక మిలిటెంట్ పోరాటాల ద్వార కృషి చేశాడు. ఆ క్రమంలో ఆయనకు 1982నాటికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు లెనినిస్టు) (పీపుల్స్‌వార్)తో పరిచయాలు ఏర్పడినాయి. కార్మికవర్గంలో పనిచేస్తూ విప్లవ రాజకీయాలతో రాటుతేలుతున్న కామ్రేడ్ మిలింద్ 1992లో పూర్తికాలం విప్లవకారుడిగా బాధ్యతలు చేపట్టాడు. కొంత కాలం ఆయన నౌజవాన్ భారత్ సభకు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడు. ఈ క్రమంలోనే ఆయన తను ప్రేమించిన కామ్రేడ్ ఎంజిలాను వివాహమాడాడు.



సీనియర్ నాయకత్వ కామ్రేడ్‌ను విప్లవోద్యమం కోల్పోయింది. నేడు దేశంలో సామ్రాజ్యవాదానికి నమ్మినబంటుగా నిల్చిన బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెంపొందుతున్న కార్మిక, కర్షక, విద్యార్థి, దళిత, ఆదివాసీ ప్రజాఉద్యమాల నేపథ్యంలో అన్ని రంగాలలో రాజకీయంగా, నిర్మాణపరంగా, సాంస్కృతికంగా, సైనికంగా మంచి పట్టు ఉన్న కామ్రేడ్ దీపక్ అమరుడు కావడం ఈనాటి పరిస్థితులలో భారత విప్లవోద్యమానికి తీవ్రమైన లోటు. ఆ కామ్రేడ్ పీడిత వర్గాల, ప్రత్యేకంగా సాంఘిక ప్రజా సముదాయాల – దళితుల, ఆదివాసీల, మహిళల, మత మైనార్టీల – అభిమాన నాయకుడు. ఆయన పీడిత ప్రజల, పార్టీ కేడర్ల అపార విశ్వాసాన్ని చూరగొన్న నాయకుడు. అలాంటి నాయకుల అవసరం ఈనాడెంతో ఉంది. కానీ, అలాంటి వారినే భారత దోపిడీ పాలక వర్గాలు లక్ష్యంగా చేసుకొని అంతమొంది స్తున్నాయి. వారు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ, వారు అందించిన రాజకీయాలు, నెలకొల్పిన ఆదర్శాలు సదా విప్లవాభిమానులను ప్రేరేపిస్తుంటాయి. వారు అనుసరించిన మార్గంలో ఆయన విప్లవ వారసులుగా మనం వారి ఆశయాల సాధనకై తుదివరకూ పోరాడుతామని శపథం చేద్దాం.

కామ్రేడ్ దీపక్ గురించి మనం ఒక మాట కచ్చితంగా చెప్పుకోవాలి. ఆయన భారత విప్లవోద్యమ నాయకులలో ఒకరిగా సీపీఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యుడిగా ఎదిగిరావడం వెనుక ఆయన బాబా సాహెబ్ అంబేద్కర్ బంధువు కావడమే కారణం అంటూ అవాకులు, చవాకులతో మీడియా వార్తలు రాస్తున్నది. ఆయన బాబాసాహెబ్‌కు దూరం బంధువే కావచ్చు, అంతకన్నా అనేక రెట్లు అధికంగా ఆయన్ని అభిమానించేవాడు. ఆయన బోధనలను నరనరాన జీర్ణించుకున్నాడు. వాటిలోని కొరవలను మార్క్సిస్టు అవగాహనతో అర్థం చేసుకున్నాడు. తాను నమ్మిన మావోయిజం మార్గంలో భారత పీడిత ప్రజలకు అంకితం అయ్యాడు. అంతేకానీ అంబేద్కర్‌తో ఉన్న చుట్టరికంతో ఆయన విప్లవోద్యమంలో గొప్ప నాయకుడు కాలేదు. అలా రాయడం ఆయన స్వయం కృషిని, మేధా సంపన్నతను, అంకితభావాన్ని, పోరాట దృఢ దీక్షను, విప్లవ సంకల్పాన్ని శంకించడమే. నిజానికి ఇది బ్రాహ్మణీయ హిందుత్వ దుష్ట ఆలోచనే తప్ప మరేం కాదు. నిజం చెప్పాలంటే ఈరోజు భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఆ పార్టీలో పునాది వర్గాల నుండి, శ్రామిక కులాల నుండి ఎదిగివచ్చిన వారే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. ఇది ఆ ఉద్యమం, ఆ వ్యక్తుల గొప్పతనమే తప్ప ఆ పార్టీలో బూర్జువా పార్టీలలో లాగా పలుకుబడులతో పదవులను అలంకరించడం అనుకుంటే ఆ వర్గాలను, కులాలను బ్రాహ్మణీయ అల్ప దృష్టితో కించపర్చడం తప్ప మరేం కాదు.

కామ్రేడ్ మిలింద్ పార్థీవ శరీరం స్వగ్రామం రాజూరాకు చేరాక అక్కడికి ఆయన బంధు మిత్రులంతా చేరుకున్నారు. నిర్జీవంగా, ఆపాదమస్తకం నెత్తుటి గాయాలతో పాడెపై పడుకొని

హిందుత్వ శక్తులు కామ్రేడ్ దీపక్ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హత్యకు పథకం రూపొందించి తన సోదరుడు ప్రముఖ మేధావీ ప్రొ. ఆనంద్ తేల్తుంబ్డే సహ అనేక మంది మేధావులను గైడ్ చేశాడంటూ చేసిన కల్పిత ఆరోపణలు జగద్విదితమే. మన దేశంలో బ్రాహ్మణీయ కుట్రలకు నగ్నమైన నమూనాగా నిలిచిన నయా పేశ్వాయిల భీమా కోరేగాం విధ్వంసానికి ఆయనే సూత్రదారి అంటూ అనేక కట్టుకథలతో, తప్పుడు ఆరోపణలతో కొనసాగిస్తున్న దుష్ప్రచారం, ప్రజాస్వామికవాదులపై, రచయితలపై, కళాకారులపై, వకీళ్లపై, ఆదివాసీ శ్రేయోభిలాషులపై చేసిన/చేస్తున్న దాడులు, వారి ఇండ్లపై జరుగుతున్న సోదాలు, వారి అక్రమ అరెస్టులు దేశ ప్రజలకు తెలిసినవే. వారందరినీ అర్బన్ మావోయిస్టులంటూ తలోజా జైలులో నిర్బంధించడం, వారి వయస్సులు, అనారోగ్యాలనైనా పరిగణనలోకి తీసుకోకుండా బెయిల్‌లు నిరాకరిస్తూ వారిని మృత్యువు ఒడిలోకి నెట్టడం చూస్తున్నాం. వారి పట్ల బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు 84 యేళ్ల వయోవృద్ధుడు కామ్రేడ్ స్టాన్ స్వామి మరణంపై సహ్యాద్రి పేరుతో మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి స్పందన కామ్రేడ్ దీపక్‌లోని మానవీయ సంవేదనకు అద్దంపడుతోంది.

ఒక పక్క అర్బన్ మావోయిస్టులపై దాడులు కొనసాగిస్తూ మరోపక్క అడవులలో గత మూడేళ్లకు పైగా రాజ్యం ఆయన్ని ఒక ముఖ్య లక్ష్యంగా చేసుకొని దాడులను ముమ్మరం చేసింది. ఆయన అనేక పోలీసు దాడులలో గెరిల్లాలకు నాయకత్వం వహిస్తూ శతృవును ప్రతిఘటిస్తూ సురక్షితంగా బయటపడగలిగాడు. కానీ తన బాధ్యతల రీత్యా గడ్‌చిరోలీ నుండి దాదాపు 40 మందికి పైగా సహచరులతో యంయంసీ వెళ్తున్న క్రమంలో దారిలో 13 నవంబర్ రోజు ఆయన శతృవు వలలో చిక్కాడు. పోలీసులు రాకెట్ లాంచర్లు, మోర్టార్లు సహ ఆధునిక ఆయుధాలతో వారిని చుట్టుముట్టి తూటాల వర్షం కురిపిస్తున్న సమయంలో ఎంతో ధైర్యంగా నిలిచి దాదాపు 10గంటలు రణరంగంలో నిబ్బరంగా బలగాలను గైడ్ చేస్తూ పోరాడుతూ కామ్రేడ్ దీపక్ వీరమరణం పొందాడు. భారత కార్మికవర్గ అగ్రగామి దళ శీర్ష నాయకులలో ఒకరైన కామ్రేడ్ మిలింద్ బాబూరావు తేల్తుంబ్డే తను నమ్మిన ఆశయాల సాధన కోసం దృఢంగా పోరాడుతూ అమరుడయ్యాడు. గడచిన ఎనిమిదేళ్లకు పైగా కామ్రేడ్ దీపక్ రక్షణ సిబ్బందిలో ఉంటూ ఆయనను కంటికి రెప్పలా చూసుకుంటూ నిల్చిన కామ్రేడ్ భగత్‌తో పాటు ఆయనకు వైద్యం, కంప్యూటర్ పనులలో సహాయకురాలుగా ఉంటున్న కామ్రేడ్ యోగితా ఆయనతో పాటే ఆ దాడిలో నేలకొరిగారు. వారిద్దరూ ఆ ప్రాంత ఆదివాసీ భూమి బిడ్డలే. ఈ దేశ నూతన చరిత్ర నిర్మాణంలో దళితులు, ఆదివాసులే ముందుంటారనీ వీరి త్యాగాలతో మరోసారి నిరూపిత మవుతోంది.

కామ్రేడ్ దీపక్ అమరత్వంతో నిస్సందేహంగా పార్టీ వివిధ రంగాలలో అనుభవమున్న ఒక



కామ్రేడ్ మిలింద్ కార్మికరంగంలో పనిచేస్తూన్న క్రమంలో 2000లో జరిగిన మహారాష్ట్ర రాష్ట్ర పార్టీ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. విదర్భలోని అనేక పట్టణాలలోని కార్మికులను, విద్యార్థి–యువకులను ఎంతో చాకచక్యంగా అనేక సంఘాలలో ఆయన సంఘటితం చేశాడు. ముంబాయిలో విద్యుత్ కార్మికుల, ససూరత్ బట్టల మిల్లుల కార్మికులతో ఆయనకు విస్తృతంగా సంబంధాలు ఉండే. అక్కడ నౌజవాన్ భారత్ సభ కార్యకర్తలతో కలిసి అనేక సమ్మెలలో పాల్గొని నాయకత్వం వహించాడు. 2005 నాటికి విదర్భలోని కార్మిక, విద్యార్థి, యువజన సంఘటిత శక్తికి కేంద్రబిందువుగా చంద్రపుర్‌ను నిలపడంలో ఆయన పాత్ర విశిష్టమైనది. ఆ సమయంలో విదర్భ విద్యార్థులలో విప్లవ బీజాలు బలపడకూడదనీ చంద్రపుర్ పోలీసులు చేపట్టిన కేంపెయిన్ ‘మిషన్ మృత్యుంజయ’ పేరుతో విద్యార్థులపై నిఘా పెంచారు. అయినప్పటికీ విద్యార్థులను సంఘటితం చేయడంలో ఆయన దక్షత అనుపమానమైనది. ఫలితంగా, చంద్రపుర్, బల్లార్‌పుర్, రాజురా మున్నగు పట్టణాల నుండి విద్యార్థులు, యువకులు, కార్మికులు విప్లవోద్యమంలో సంఘటితమయ్యారు. ఒకవైపూ పట్టణరంగ బాధ్యతలు నిర్వహిస్తూనే మరోవైపూ అడవి ఉద్యమాన్ని అర్థం చేసుకుంటూ పార్టీ అప్పగించిన బాధ్యతల రీత్యా 20008లో కామ్రేడ్ మిలింద్ అటవీ ఉద్యమానికి బదిలీ అయ్యాడు. అప్పటినుండి ఆయన దీపక్‌గా విప్లవప్రజలలో తన విప్లవ కృషిని కొనసాగించాడు. 2008–2021 మధ్య ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లో వివిధ స్థాయిలలో పని చేస్తూ భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహించాడు. 2008 తర్వాతి నుండి మహారాష్ట్ర విప్లవోద్యమంలో ఒకదాని వెంట ఒకటి భారీ నష్టాలు చోటుచేసుకొని అది 2012 నాటికి తీవ్రంగా దెబ్బతింది. ఆయన జీవిత సహచరి కూడ 2011లో పోలీసుల అరెస్టుకు గురై దాదాపు దశాబ్దకాలం అనేక తప్పుడు కేసులను ఎదుర్కొంటూ కటకటాల వెనుకే గడపక తప్పలేదు. అప్పటికే ఆయనను రాజ్యం లక్ష్యంగా చేసుకొని ఎడతెరిపి లేని దాడులు కొనసాగిస్తున్న ఫలితంగా ఆయన ఆమెను చివరివరకూ ప్రత్యక్షంగా కలువలేకపోయాడు. తన మల్లియను కలవడానికి ఆయన తుదివరకూ చేసిన ప్రతి ప్రయత్నం విఫలమైంది.

మహారాష్ట్ర విప్లవోద్యమాన్ని పునర్వికసింపచేయడానికి తుదివరకూ ఆయన ఎంతగానో శ్రమించాడు. మహారాష్ట్ర విప్లవోద్యమాన్ని తిరిగి పునరాభివృద్ధి చేయడం ఆయన జీవిత లక్ష్యాలలో అత్యంత ప్రాముఖ్యత కలగిన విషయంగా ఉండింది. కానీ, అది అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఆ ఆశయాన్ని ఆయన రాజకీయాలతో, ఆదర్శాలతో చైతన్యవంతులై వందలాది కార్మికులు, విద్యార్థులు, అభిమానులు, మిత్రులు తప్పక నెరువేరుసస్తారని ఆశిద్దాం.

2013లో గడ్‌చిరోలీ జిల్లాలో జరిగిన అనేక నష్టాలతో అక్కడి ఉద్యమాన్ని త్వరలోనే ఇక సమూలంగా నిర్మూలిస్తామని పోలీసులు సవాళ్లు విసురుతున్నపుడు ఆ ఉద్యమాన్ని కాపాడు

కోవడానికి ఆయన అనేక నూతన రూపాలలో ప్రజలను సంఘటితం చేయడానికి పార్టీని సంసిద్ధం చేశాడు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాడుతున్న ఆదివాసీ ప్రజలను విప్లవ రాజకీయాలతో సుసంఘటితపరుస్తూ కోర్చీ తహశీల్ జెండేపార్, ఆగ్రీ, మసేలీలలో ప్రాయోజిత గనుల తవ్వకాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించాడు. యువతను సంఘటితం చేశాడు. వారిని ప్రజా మిలీషియాలో తీర్చిదిద్దాడు. మరోవైపు, గ్రామపంచాయతీల సర్పంచులను సమీకరించి ప్రజా ప్రతినిధులుగా ప్రజల అడవులను రక్షించడానికి ముందుకు రావాలనీ కోరాడు. వారిని సంఘటితపరిచి వారితో నిరహారదీక్షలు జరిపించాడు. వారి దీక్షా పోరాటాలు ముంబాయిలో విధానసభలో పెద్ద చర్చలకు దారితీశాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ప్రాయోజిత గనుల తవ్వకాన్ని నిలిపివేసింది. గడ్‌చిరోలీ జిల్లాలోని 25కు పైగా స్థలాలలో 40వేల ఎకరాలకు పైగా భూభాగంలో గనుల తవ్వకాలను చేపట్టడానికి ప్రభుత్వం రూపొందించిన పథకానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితపర్చడంలో ఆయన ఎనలేని కృషి సలిపాడు. ఆ కృషి ఫలితంగా గడ్‌చిరోలీ జిల్లాలోని ఆదివాసీ గ్రామాలన్నిటా పెసా చట్టం ప్రకారం గ్రామసభలు ఏర్పడి చట్ట ప్రకారం అడవులపై ఆదివాసులకు హక్కులు దక్కాయి. గడ్‌చిరోలీ ఆదివాసీ ప్రజల పోరాట ఫలితంగా మహారాష్ట్రలోని నందుర్‌బార్ సహ అన్ని జిల్లాల ఆదివాసులకు అనేక ప్రయోజనాలు చేకూరాయి. మరోవైపు దేశవ్యాపితంగా ఆదివాసులను పెసా – గ్రామసభల విషయంలో జాగరూకులను చేయడంలో ఆ జిల్లా ఉద్యమం చుక్కానిలా పనిచేసింది. 2018 నాటికి దేశంలోని ప్రబల ఆదివాసీ ప్రాంతాలలో ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్‌లలో పత్థల్‌గఢీ ప్రజా పోరాట రూపాన్ని సంతరించుకుంది.

కామ్రేడ్ దీపక్ 2013లో కేంద్రకమిటీ సభ్యుడయ్యాడు. 2016లో నూతనంగా ఏర్పడిన యంయంసీ జోన్‌కు ఆయన ప్రత్యక్ష నాయకత్వం వహిస్తూనే దెబ్బతిన్న మహారాష్ట్ర ఉద్యమాన్ని తిరిగి బలోపేతం చేయడానికి అకుంఠిత దీక్షతో పూనుకున్నాడు. కామ్రేడ్ దీపక్ మార్క్సిస్టు మూల గ్రంథాలను అధ్యయనం చేయడంతో పాటు అంబేద్కర్ రచనలను ఔపోసన పట్టాడు. భారతదేశానికి ప్రధానంగా కుల నిర్మూలకు బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని సోదర కామ్రేడ్స్‌కు విశదీకరించడంలో ఆయన ఎంతగానో శ్రద్ధ కనపరిచేవాడు. ఆయనకు కార్మికుల సమస్యలపై మంచి పట్టు ఉండింది. భారత దళిత ప్రజల విముక్తి విషయంలో కుల నిర్మూలనకై జరుపాల్సిన అన్ని రకాల ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక కృషిపై మంచి స్పష్టత ఉండింది. భారతదేశ ఆదివాసులకు ప్రభుత్వాలు చట్టాల రూపంలో ఇస్తున్న అమలుకాని హామీల అమలుకు వారిని కదలించడంలో మంచి అనుభవాన్ని సంపాదించాడు. వ్యవసాయ ప్రధాన దేశమైన మన భారతదేశంలో, వ్యవసాయ విప్లవమే ఇరుసుగా సాగే భారత నూతన ప్రజాతంత్ర విప్లవంలో రైతుల పట్ల, వ్యవసాయ సమస్యల పట్ల లోతైన అవగాహన ఉండింది.



ఆయన ఢిల్లీలో రైతులు కొనసాగిస్తున్న వినాశకర సాగు చట్టాల వ్యతిరేక పోరాటంపై రాసిన అనేక వ్యాసాలే అందుకు ప్రబల నిదర్శనం. ఆయన మన దేశంలో, ప్రపంచంలో జరుగుతున్న పర్యావరణ వినాశనం గురించి ఎంతగానో ఆందోళన చెందేవాడు. పర్యావరణంపై ప్రత్యేక అధ్యయనాన్ని చేపట్టాడు. కానీ, ఆయన ప్రాజెక్ట్ పూర్తి కాకముందే ఆయన్ని రాజ్యం పొట్టనపెట్టుకుంది.

కామ్రేడ్ దీపక్ అత్యంత విప్లవ క్రమశిక్షణ కలిగిన కామ్రేడ్. ఆయనకు పెద్దగా అనారోగ్య సమస్యలు లేవు. హెల్త్‌కేర్ విషయంలో కడు జాగ్రత్తగా ఉండేవాడు. ఆయన 57 ఏండ్ల వయసులో రోజూ ఉదయాన్నే తప్పనిసరిగా వ్యాయామం చేసేవాడు. దానికి ముందే ఆయన ఏమాత్రం అవకాశం ఉన్నప్పటికీ రోజూ ఉదయాన్నే రెండు గంటలు తప్పనిసరి మార్క్సిస్టు మూల గ్రంథాలను (క్లాసిక్స్) అధ్యయనం చేసేవాడు. ఆ టైం అతను చాలా ప్రైం టైంగా భావించేవాడు. ఆ సమయంలో సాధారణంగా ఆయన ఎవరితోనూ వెచ్చించడానికి సిద్ధపడకపోయేవాడు. చదవడం, నోట్సులు తయారుచేసుకోవడం, ఆ తదుపరి సహచరులతో సదరు విషయాలపై చర్చించడం ఆయన దినచర్యలో ఎంతో ఆసక్తితో చేసే పనులు. ఆయన మాంసాహారాన్ని అమితంగా ఇష్టపడేవాడు. బ్రాహ్మణీయ హిందుత్వ ప్రభుత్వాలు గోమాంసంపై నిషేధాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రకటించనపుడు కొంతలో కొంతైనా పేద దళితులకు, ఆదివాసులకు, ముస్లిం సహోదరులకు దొరికే పౌష్ఠికాహారాన్ని బ్రాహ్మణీయ శక్తులు అందకుండా చేస్తున్నాయనీ మండిపడేవాడు.

కామ్రేడ్ మిలింద్ సాహితీ రచనలో మంచి ఆసక్తి కల్గినవాడు. విప్లవోద్యమంలో చేరిన తరువాతే ఆయన అనేక ప్రజా సమస్యలపై, ఉద్యమంలో అసువులు బాసిన సహచర కామ్రేడ్స్‌పై జలపాతంలా రచనలు చేసేవాడు. భావస్ఫోరకమైన కవిత్వాలతో పాటు పాటలు రాసేవాడు. రాయడమే కాదు పాడేవాడు కూడా. ఆయన జ్వాలాముఖి పేరుతో రచనలు చేసేవాడు. ఇటీవలి సంవత్సరాలలో తన తల్లి మరణించిన వార్త విన్న తరువాత ఆయన అమితంగా ప్రేమించే ఆ మాతృమూర్తి స్మృతిలో తన కలం పేరు *అనసూయ* గా మార్చుకున్నాడు. ఆయన తన కుటుంబంలో తనకన్నా ముందరి సోదరిని, ఆనంద్‌ను ఎంతో ప్రేమించేవాడు. ఆయన తన విప్లవ సహచరులతో వాళ్లను తరచుగా గుర్తుచేసుకునేవాడు. తనకన్నా చిన్నవాడు ఆదివాసులపై పరిశోధనా పత్రం (పీహెచ్‌డీ)తయారు చేసే క్రమంలో గడ్‌చిరోలీ చేరి మలేరియా వాతపడగా తక్షణమే బయటికి చేర్చినప్పటికీ దక్కకుండా పోయిన ఆయన జ్ఞాపకాలను తన గుండెల్లో భద్రంగా దాచుకున్నాడు. వాల్లందరి గురించి ఆయన అంతరంగంలో చెదిరిపోని అమరజ్ఞాపకాలెన్నో......! అన్నీ ఆయనతోనే, ఆయనలోనే ఉండిపోయాయి.

భారత దోపిడీ పాలకవర్గాలు ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, వర్తమాన

ఛాయలే అగుపడడం లేదు. అది ఆమె ధైర్యాన్నీ సాహసాన్నీ తెలుపుతోంది. సదా చిరునవ్వుతో మా మధ్య తచ్చాడడం ఆమెకు మామూలైంది. పోలీసుల దాడులు తీవ్రమవుతున్నాయి. ఇక ఆ చిన్న ప్రాంతంలో ఉండడం చాలా కష్టమవుతోంది. దానితో, మేమిక ఆ ప్రాంతాన్ని వదలి వెళ్లాలనుకున్నాం. కానీ, ఎటు చూసినా పోలీసులు క్యాంపులు వేసి ఉన్నారు. దానితో, రాత్రికి రాత్రే ఆ ప్రాంతాన్ని వదలి దూరం వెళ్లాలనే నిర్ణయానికి రాక తప్పలేదు. మేమంతా మా మా కిట్లతో బయలుదేరాం. మాతో మా మున్నీ నడుస్తోంది. ఆమె కూడ సోనీదీతో ఒక చిన్న కిట్టు మంజూరు చేయించుకుంది. అందులో తన బట్టలు, ఇతర రోజువారి సామానులు సర్దుకుంది. గెరిల్లాల మధ్య మున్నీ. బులి...బులి అడుగులతో మున్నీ. కష్టజీవి మున్నీకి నడక సమస్య కావడం లేదు. ఆమెకు ఆకలి ఇబ్బంది కాలేదు. కాల్పులు భయాన్ని కలిగించలేదు.

నడకలో గెరిల్లాలు కాస్తా నడుం వాల్చి రెస్ట్ తీసుకుంటే, చిన్నారి మున్నీ మాత్రం అడవిలో ఎర్రచీమల కోసం ఇటు అటు వెతుకుతూ విరామం లేకుండా జీవిక సముపార్జనలో గడిపేది. అది ఆమెకు జీవితం నేర్పింది. ఎవరైనా అడవిలో ఏదైనా ఆకో, అలమో సేకరించుకు రావడానికి వెళితే, మున్నీ వారి వెంట వెళ్లేది. మకాం వేశామంటే ఇక పొయ్యి రాళ్లు పెట్టడం, కర్రలు ఏరుక రావడం, నీళ్లకు వెళ్లడం మున్నీ కార్యక్రమాలలో భాగమయ్యాయి. ఆమెకు అవేవీ ఇబ్బంది కలిగించడం లేదు. పైగా, తను ఇష్టంగా, నవ్వుతూ అందరితో పాటు శ్రమలో పాలు పంచుకునేది. గతంలో ఎన్నడూ ఎరుగని ప్రేమ, ఆప్యాయత, ఒక మనిషిగా గుర్తింపు ఆమెలో వ్యక్తిత్వాన్ని పెంచుతున్నాయి. బాధ్యతలను గుర్తింపచేస్తున్నాయి. ఆమె ఎన్నడూ కంట నీరు పెట్టింది లేదు. కన్నవారిని తలచుకున్నది లేదు. తన ఊరు వదలి, ఆ ప్రాంతం వదలి అనేక మైళ్ల దూరం నడిచి వచ్చినప్పటికీ ఆమెలో ఏ కొత్తదనం లేదు. పైగా, అవన్నీ తను....సోంతం చేసుకుంటున్నది.

గెరిల్లా జీవితం ఆ చిన్నారికి రోజూ ఒక పరీక్ష అవుతుందని మేమనుకుంటున్నాం. కానీ.... మున్నీలో మాత్రం అలాంటి భావనేది మచ్చుకైనా అగుపడడం లేదు. ఒక వైపు ఆకలి, గెరిల్లా కదలికల రహస్య కదలికలు.......మరోవైపు పోలీసుల దాడులు. ఇవన్నీ మున్నీలో ఒక కొత్త జీవితాన్ని అనుభవింపచేస్తున్నవి. పాత జీవిత చేదు జ్ఞాపకాలు ఆమెకు కలలో కూడ రాకుండా ఉండడానికి ఆమెను కొత్త జీవితం తీర్చి దిద్దుతుంది. ఆ జీవిత ఛాయలు కూడ ఇక ఏ ఆడపిల్లకు సోకకూడదంటే, మున్నీ ఎంచుకున్న మార్గం........ఆ మార్గంలో మున్నీ......ఎన్ని కష్టాలైనా.....తాను అనుభవించిన మానసిక క్షోభ ముందు దిగతుడుపే. మున్నీ ఎంచుకున్న ముక్తి మార్గంలో అవన్నీ భరించక తప్పదు. మున్నీ మాతో, మా మున్నీగా వర్ధిల్లాలనీ కోరుకుందాం. ఏ ప్రహార్లైనా ఆ పసిదాన్ని ఏమీ చేయలేవనీ ఆశిద్దాం. తన జీవితమే ఆమెకొక పెద్ద ప్రహార్. ఈ పోలీసుల ప్రహార్లను ఎదుర్కోకుండా క్షణ క్షణం అనుభవించే వర్గ సమాజ



వంటింటి కుందేళ్లం కాము
పిల్లల్ని కనే యంత్రాలం అంతకన్నా కాం
మను బోధనల మట్టుకు కట్టుబడి పడి ఉండే
భర్తకు బానిసలం అసలే కాదు
అన్నిట్లో చిన్న చూపే, అంతటా వివక్షే!
అబలలం కాదు మేమనలలం
అంటూ బతికు పోరులో నడుం బిగించినవాళ్లం
సమానత్వ సాధనకై
పీడిత ప్రజల విముక్తికై
ఉద్యమమే ఊపిరిగా
పోరు శంఖమూది
యుద్ధ భేరిని మోగించిన వీరయోధాలు వాళ్లు.
నీతి నియమాలు లేని
మానవత విలువలు కానరాని
సిగ్గూ శరము ఏకోశాన లేని
నరహంతక పశు పాలకులు
దేహాన్ని సరుకుగా మార్చి
అర్ధ నగ్నాలతో కూడిన అందాల పోటీలూ
కేబరే డ్యాన్సులూ
నైట్ క్లబ్బులలో రతిక్రీడలు
నీలి చిత్రాల ద్వారా
పొంగు వ్యాధులను వ్యాపింపచేస్తూ
వావీ వరుసలు లేని
శృంగార సంబంధాలు
కుళ్లు సంస్కృతిని
ధ్వంసం చేసి

ప్రజా సంస్కృతిని పాదుకొల్ప
జనం మధ్య రణం కోసం నిల్చిన
వీర వనితలు వాళ్ళు.
శ్రామిక సౌందర్యానికి
ప్రతి రూపం వాళ్ళు
సామాజిక క్రమశిక్షణకు
అనుపమాన వీరవనితలు వాళ్లు
రేపటి మంచికి
మార్గదర్శకులు వాళ్లు
వాళ్ల మార్గం సాయుధం
వాళ్ల లక్ష్యం దోపిడీ విముక్తం
వాళ్లకు ఆదర్శం
అసువులు ధారపోసిన
రణితలు, రజితలు, విజ్జోలు,
జైనీలు, సోనీలు, సాగెన్‌లు
వాళ్లను అనారోగ్యం అడ్డుకోలేదు.
అలుపు, అలసట అన్నీ
జనం మధ్య మటుమాయం
శతృవు విసిరే లొంగుబాటు
ఎంగిలి మెతుకులకు
కక్కుర్తి పడే రకాలు కాదు
వారి దారి సుగమం కాదు
పెను తుఫానులతో అల్లుక పోయినది
అయితేనేం! ఆశయ సాధనలో
జన సంద్రంలో అలలు అలలుగా
ఆటు పోట్లను అధిగమిస్తూ



మకాం మార్చడం శ్రేయస్కరం అని కమాండర్ భావించి ఇక ఇక్కడి నుండి వెళ్దాం అనే కాషన్ ఇచ్చాడు. కొద్ది దూరం వెళ్లాక అక్కడి టెర్రయిన్ పరిశీలించిన కమాండర్ ఇచ్చిన ఆజ్ఞపై ఫైరింగ్ ఆర్క్‌లు చూసుకొని అందరం అక్కడే కూచుండిపోయాం. ఉదయాన్నే 4 గంటలకు వెళ్లిన ఆంబుష్ బ్యాచ్ కోసం కవర్లలో కూచుండి ఎదురు చూస్తూన్నాం. అప్పటికి మధ్యాహ్నం రెండవుతోంది. కానీ, పోలీసులు అడ్వాన్స్ కావడానికి సాహసించడం లేదు. ఆకాశంలో హెలీకాప్టర్ చక్కర్లు కొట్టడం మొదలైంది. గాయపడిన కోబ్రా కమాండోలను కిల్లింగ్‌జోన్ నుండి ఆస్పత్రికి తరలించారు. మున్నీ చూపులన్నీ ఆకాశంలో చక్కర్లు కొడుతున్న హెలీకాప్టర్ పైనే నిలిచాయి. ఇక ఆ రోజంతా ఎవరికీ తిండి లేదు. చిన్నారి మున్నీకి కూడ గెరిల్లాలతో పాటుగా ఆరోజు ఉపవాసం తప్పలేదు. మున్నీని ప్రేమించే గెరిల్లా స్నేహితులలో ఒకరు తమ కిట్లో నుండి బిస్కెట్ పాకెట్ తీసి మున్నీ చేతిలో పెట్టారు. కానీ, తాను ఆ బిస్కెట్ పాకెట్ తీసుకోవడానికి నిర్ద్వంద్వంగా నిరాకరిస్తూ – 'మీరంతా ఖాళీ కడుపులతో ఉంటే నేనెలా తింటాను' అంటూ తనకు గెరిల్లాల పట్లగల మక్కువను చాటుకుంది. ఖాళీ కడుపుతో ఉన్నప్పటికీ ఆ చిన్నారి వాలకంలో తేడా పెద్దగా లేదు. మున్నీ జీవితంలో అలాంటి ఆకలిగొన్న రోజులు ఎన్ని గడిచిపోయాయో! పైగా దెబ్బలతో, తిట్లతో! ఈ ఒక్క రోజు అదీ తనతోనున్న అందరితో పాటుగా అన్నం లేకుండా ఉండడం ఏ లెక్కలోది అన్న చందంగానే ఆ అమ్మాయి ముఖం మాకు జవాబు చెపుతోంది.

పోలీసులు పక్కా సమాచారంతో రావడంతో వారు నింపాదిగా కాల్పులు జరుపుతూనే ఉన్నారు. అలాంటి పరిస్థితులలో మేమింకా కాల్పులు జరుపుతూ ఉండడం గెరిల్లా యుద్ధ నియమం ప్రకారం అపాయకరమైనది అంటూ కమాండర్ ఆలోచించి మా కామ్రేడ్స్‌ను వెనక్కి పిలువాలని నిర్ణయం తీసుకున్నాడు. మా గెరిల్లాలు వెనక్కి రావడంతో వెలుతురుండగానే మేం మరో మకాంకు దారి తీశాం.

మేం వెళ్లాలనుకున్న మరో మకాం పెద్దగా దూరం లేదు కానీ, చీకటి పడిపోవడంతో కొండ దారులలో అక్కడికి చేరేసరికి మాకు కొంత ఎక్కువ టైమే పట్టింది. మకాం చేరాక గెరిల్లాలంతా విశ్రాంతి తీసుకోసాగారు. ఉదయాన్నే మళ్లీ మేం మరో మకాంకు బయలుదేరాం. నడక, అలసటలతో పాటు ఆకలితో ఉండడంతో గెరిల్లాల ముఖాలపై నీరసం స్పష్టంగా అగుపడుతోంది. కానీ, ఆ చిన్నారి ముఖంపై అలాంటివేవీ ఛాయలకే రావడం లేదు.

కొత్త మకాం చేరి రెండు రోజులవుతోంది. మళ్లీ ఇక్కడ మా మకాం పై పోలీసుల దాడి జరగనే జరిగింది. దాడి జరగడం అంటే ఇక ఆ రోజు ఎవరికీ తినడానికి తిండి దొరుకదని గుర్తు పెట్టుకోవలసిందే! వరుసగా మాపై కొద్ది రోజులలోనే నాలుగు దాడులు జరిగాయి. పోలీసులు విపరీతంగా ఆర్టిలరీతో షెల్లింగ్ చేస్తున్నాడు. కానీ, మున్నీ ముఖంలో భయం

తెలియని తల్లి ప్రేమను తల్లిని మరిపించేలా పంచుతోంది. సోనీదీ రోజూ నియమిత పద్ధతిలో మున్నీకి చదువు చెపుతోంది. మున్నీ కూడ ఎక్కడున్నా చదువు టైంకు ఠంచన్‌గా సోనీదీ వద్దకు వచ్చి చేరిపోతోంది. మున్నీకి అక్షరాభ్యాసం క్రమం తప్పకుండా జరుగుతోంది. అంతా సవ్యంగా జరిగిపోతున్న టైంలో పోలీసులు మా మకాం వైపు వస్తున్న సమాచారం మాకు చేరింది.

పోలీసుల సమాచారం చేరిన వెంటనే గెరిల్లాలంతా ప్రతిఘటనకు సిద్ధం కాసాగారు. హఠాత్తుగా గెరిల్లాలంతా మరోలా తయారవుతుంటే మున్నీకి ఏమీ పాలుపోవడం లేదు. మున్నీ వాలకం చూసిన సోనీ 'మన మకాం వైపు పోలీసులు వస్తున్నారు. వారు మనల్ని శతృవులుగా భావిస్తారు. వారికి మన గురించి తెలిసిందంటేనే మనపై వారు కాల్పులు జరుపుతారు. కాబట్టి నీవు అల్లరి చేయకూడదు'. అనడంతోనే మున్నీ మౌనం దాల్చింది. రెండు, మూడు గంటలు గడిచిపోయాయి. వాతావరణం అంతా ఏ చప్పుడు లేకుండా నిశ్శబ్దంగానే ఉంది.

పోలీసుల గురించి ఆరా తీయగా వారు మా మకాం పక్క నుండి వెళ్లి ఊళ్లో ఆగారనీ, విశ్రాంతి తీసుకుంటున్నారనీ తేలింది. మొత్తం కంపెనీ బలగాలన్నీ అలర్ట్ అయ్యాయి. ఎందుకంటే పోలీసులు దగ్గరి గ్రామంలోనే రాత్రి మకాం చేశారు. మా సమాచారంతో వచ్చారా, లేదంటే వారి గాలింపు చర్యలలో భాగంగా వచ్చారా, ఇదమిద్ధంగా చెప్పలేని పరిస్థితి. నమ్మించి ఉదయాన్నే దాడి చేస్తారా, కూడ చెప్పలేం. దానితో, ఉదయాన్నే 4 గంటలకు శతృవు రావడానికి అవకాశం ఉన్న దారులలో కాపలా ఉండడానికి కమాండర్ గెరిల్లాలతో కొన్ని బ్యాచులను తయారుచేసి తరలించాడు. ఎందుకంటే నేరుగా మా మకాంపై పోలీసుల దాడిని నివారించడానికి అలాంటి అదనపు జాగ్రత్తలు, రక్షణ చర్యలు చేపట్టడం సాధారణమైనదే.

మా అంచనా సరైందిగానే తేలింది. ఉదయాన్నే పోలీసులు మా మకాం వైపు రాసాగారు. కానీ, మేం ముందస్తుగా వారిని ఎదుర్కోవడానికి పంపిన మా గెరిల్లా బ్యాచు హఠాత్తుగా వారిపై కాల్పులు ప్రారంభించింది. ఇరువైపులా కాల్పులు జరుగుతున్నాయి. పోలీసులు మోర్టార్ షెల్లను కురిపిస్తున్నారు. కాల్పులలో ఇద్దరు కోబ్రా కమాండోలు తీవ్రంగా గాయపడ్డారు. దానితో వారు మరింత దూకుడుగా ముందుకు రావడానికి సాహసించడం లేదు. దారిలో జరుగుతున్న కాల్పుల శబ్దాలు మకాంలో ఉన్నవారికి స్పష్టంగా వినపడుతున్నాయి. పోలీసులు మోర్టార్ షెల్లను వినియోగిస్తుండడంతో చెవులు గడలు పడేలా భారీ శబ్దాలు విన వస్తున్నవి. అయినప్పటికీ మున్నీ ముఖంలో ఎలాంటి ఆందోళన కానీ, భయం కానీ ఎంత మాత్రం అగుపడడం లేదు. ఆమె సోనీదీతో మామూలుగానే ఎప్పుడున్నట్టే ఉండింది.

ఉదయాన్నే కాల్పులు ప్రారంభం కావడంతో మకాంలో ఉన్న వారికి వంట చేసుకోవడానికి అవకాశం చిక్కలేదు. మకాంలో గంట సేపు ఉన్న తర్వాత ఇక అక్కడ ఉండడం కన్నా మరోచోటికి



లక్ష్యాన్ని సాధించి తీరే
పోరాట ప్రతిరూపాలు వాళ్లు
వారికే నా రెడ్‌శల్యూట్!

గడ్‌చిరోలీ జిల్లా ఏటపల్లి, భామ్రగఢ్ తాలూకాలలోని గ్రామాలైన పోట్టావీ జేవెలీ, కోయిందుడ్, గోపనార్‌లలో పుట్టి పెరిగి ఉద్యమంలో అడిగిడిన నలుగురు విప్లవ వీరవనితలు కామ్రేడ్స్ రణిత (హిచ్చామి) ఏసీఎస్, కామ్రేడ్ రజిత (ఉసెండి) డీవీసీఎమ్, కామ్రేడ్ రాంకో (నోరోటి) డీవీసీఎమ్, కామ్రేడ్ సృజనక్క (ఆర్కే) ఆర్‌సీఎమ్‌ల జ్ఞాపకాల స్మృతిలో మన పీఎల్‌జీఏ 20వ వార్షికోత్సవాల సందర్భంగా......

## సాహస యోధులు

–లహర్

మైనింగ్ మాఫియా గ్యాంగుల
దళారీ పాలకుల కిరాయి మూకల
కుట్రలు, కుహనాలు, నక్కజిత్తులతో
మిమ్ములను హత్య చేసి
తూటాల తూట్లతో
ఛిద్రమైన మీ శరీరాలను చూసి
సంబరపడి వేసే కేరింతలు
వారి పిరికిపందల చేష్టలు
ఎన్నో రోజులు సాగవు!
జాంబుర్‌ఖూడా, జీరగూడెం
గుర్తుంచుకోండి!
కోబ్రమెండ కొండ అడవంతా
అనేక వలయాలుగా చుట్టుముట్టీ
కిరాయి కాకి మూకల గుళ్ళ వర్షం మధ్య
అసమాన ధైర్య సాహసాలతో

గాయాలతో నెత్తురు మయమైనా
మీరు శత్రువును గేలి చేస్తూ, దునుమాడుతూ
ప్రజల కోసం ప్రాణ త్యాగంతో
యుద్ధభూమిలో చూపిన నిరుపమాన సాహసం
విప్లవం వర్ధిల్లాలి-విప్లవం వర్ధిల్లాలి అంటూ మీరిచ్చిన నినాదాలు
నేల నాలుగు చెరుగుల ప్రతిధ్వనిస్తున్నాయి!
భవిష్యత్ తరాలకు ప్రేరణయై
ఎర్ర యోధుల కవాతుకు కాషనై
పసికందుల కళ్ళల్లో చెరగని చిత్రాలై
నిత్యం పోరుకు పురికొల్పుతాయి!
మీ త్యాగాల నెత్తురు పులుముకుని
వేలాది వీరులు ఉదయిస్తారు!
సూర్జాగఢ్ నుండి షయాద్రి పర్వత
శిఖరాలను తడుముతూ
అరేబియా సముద్ర తరంగాల వలె
ప్రజాయుద్ధంలో ప్రజలు పోరు కెరటాలవుతారు!
దోపిడీ పాలకుల షౌధాలను ధ్వంసం చేసి
మీ కళల షౌధాలను నిర్మిస్తారు
మీ త్యాగాల ఫలాలను సాధిస్తారు

**రచన : 26 ఏప్రిల్ 2021.**

**(29/3/2021న ఉత్తర గఢ్‌చిరోలీలోని కోట్రమెండ అడవిలో శత్రు బలగాలతో హోరాహోరీగా పోరాడుతూ అసువులు బాసిన యోధుల స్మృతిలో...)**

పోస్టు మోడర్నిజం విధ్వంసకరమైనదే కానీ నిర్మాణాత్మక స్వభావం కలిగింది కాదు. ప్రశ్నిస్తుందే కానీ సమాధానం చెప్పదు. అది ఐక్యతను కోరుకోదు. విచ్ఛిన్నాన్ని ప్రోత్సహిస్తుంది. అది వర్గాలను గుర్తించదు పీడిత వర్గాల ఐక్యతకు భంగకరం. ఇది ఇజం కాకపోయినా ఇజం పేరుతో ముందుకు వచ్చింది.



రువ్వడానికి మేథో మధనం చేసేవారికి కొదువ ఉండదు. ఒక్క విషయం వారంతా ఆలోచిస్తే బాగుంటుంది. అసలు ఈ దేశంలో ఈ చిన్నార్తులకు ఇంతటి దుర్దశ ఎందుకు దాపురించిందనేది ఎవరికీ పట్టదు. వారిని విప్లవం నెడుతుందేంటో ఆ విజ్ఞులు వివేచిస్తే చిటికెలో వారికి ఈ పిల్లలే సమాధానం చెప్పగలరు. ఏ మోదీ, అమిత్‌షాలకు ఏ 'సమాధాన్'ల అవసరం ఉండదు. అపుడు మనం గమాసాన్ గురించి ఎందుకాలోచిస్తాం? అంటూ కమాండర్ తన భావాలను మాతో పంచుకున్నాడు.

పార్టీలో ఎంతో అనుభవం ఉన్న సోనీదీ చిన్నారి మున్నీని తన ఒడిలోకి తీసుకొని ప్రేమగా తలనిమురుతూ మాతృ వాత్సల్యంతో – 'నీవు చాలా చిన్నదానివిరా తల్లీ. నువు మరి కొంత కాలం ఇంట్లోనే ఉండాలమ్మా. నువు పెద్దయ్యాక మేం తీసుకెల్లడానికి వస్తాం. ఇపుడే అంటే అడవిలో గెరిల్లా జీవితం చాలా కష్టంరా బుజ్జీ. మేం మీ అమ్మా, నాన్నలకు నచ్చ చెపుతాం. సరేనా' చిన్ని మెదడు అర్థం చేసుకునేలా ముద్దు ముద్దుగా చెప్పింది.

మున్నీ మాత్రం సోనీదీ మాటలు వింటున్నంత సేపూ తల అడ్డంగా తిప్పుతునే ఉంది. ఆమెకు ఆ ఇల్లు ఒక నరకకూపం. అదొక చిత్ర హింసల కొలిమి. ఆమె తిరిగి అక్కడికి వెళ్లడానికి ససేమిరా అంటోంది. 'కిం కర్తవ్యం' ఇక మా వంతైంది. సోనీదీకి ఎటూ దిక్కు తోచడం లేదు.

మున్నీ మాలో కలిసిపోయింది. చిన్నారిని బలవంతంగా వెనక్కి పంపలేకపోయాం. అదే జరిగితే ఈ పాడు రోజుల్లో ఆ చిన్నారి ఇంకే అఘాయిత్యానికి పూనుకుంటుందోనన్న భయం మాలో లేకపోలేదు. మనం కూడా కాదంటే ఈ భూమ్మీద అన్నార్థులకు, శరణార్థులకు, దీనులకు, హీనులకు, బడుగు, బలహీన వర్గాలకు, వంచితులకు, పతితులకు, భ్రష్టులకు, కష్ట జీవులకు, కర్మయోగులకు, నమ్ముకున్నవారికి, నిరుపేదలకు, దళితులకు, ఆదివాసులకు దిక్కెవరు? దేశభక్తులకు, జాతీయవాదులకు, పోరాటకారులకు, లౌకికవాదులకు, మత మైనార్టీలకు, మేధావులకు, రచయితలకు, కళాకారులకు తోడెవరు? మనకు అండ ఎవరు?? మనం చేసే పోరాటం ఎవరి కొరకు? మన త్యాగాలు ఎందుకోసం? అనే సవాలక్ష ప్రశ్నలు నా మనసును తొలుస్తున్నాయి.

మున్నీ గెరిల్లాలందరితో చాలా కలుపుగోలుగా ఉంటుంది. అందరితో అట్టే స్నేహం చేసేస్తోంది. అందరికి తన చిన్ని చిన్ని చేతులతో ఉరుకులు, పరుగులతో, నవ్వులు వెదజల్లుతూ చిన్న చిన్న పనులలో సహాయపడుతోంది. గెరిల్లాలకు ఒక బుజ్జి స్నేహితురాలు దొరికింది. ప్రతివాళ్లు మున్నీతో రోజులో కాసేపైనా గడుపకుండా ఉండడం లేదు. మున్నీ అందరితో ఎంత గడుపుతున్నా సోనీదీతోనే తన జీవితం పెనవేసుకుపోతోంది. తాను కూడ మున్నీకి

పంచుకుంటున్నాం. 'తల్లి లేని మున్నీ ఎన్ని కష్టాల మధ్య తన బాల్యాన్ని గడుపుతోంది. అదే తల్లి ఉంటే ఆ పాప పెంపకం ఇలా ఉండేదా! తల్లి ఎంత మురిపెంగా బిడ్డను పెంచుకునేదో కదా!' అంటూ మీనాతో నేనడంతో మా ఇద్దరిలో ఒకే రకమైన భావాలు చోటుచేసుకున్నాయి.

అసలు ఇందులో పాప తప్పేముంది? ఎందుకు ఆ చిన్నారితో ఇంత నిర్దయగా వ్యవహరిస్తున్నారు? దీనికి బాధ్యులెవరు? అంటూ మీనా ఎంతో ఉద్వేగానికి లోనైంది.

'అక్కా, ఈ ప్రపంచంలో ఆడపిల్లలకు దిక్కే ఉండరక్కా. నా అనేవాళ్లే కరువక్కా. ఆడదానికి ఈ భూమ్మీద చోటే లేదక్కా. వాళ్లను చేరదీసి గౌరవ మర్యాదలతో (మాన్-సమ్మాన్) వ్యవహరించే నాధుడే కరువక్కా. ఇంట్లయినా, బయటైనా ఆడదంటే అందరికీ లోకువే అక్కా. ఆట పాటల వయసులో ఈ పిల్ల ఇంతటి దుర్మార్గాన్ని భరిస్తోందక్కా. ఈ పిల్ల జాగాలో మగాడే ఉంటే వాడికి ఎంత ప్రేమ, ఎంత సానుభూతి దొరికేదో మరి! వాడికి ఏ లోటూ రాకుండా చూడకపోదురంటావా! వాన్ని చదువులో వేసేవాళ్లు కారా!' అంటూ తన గుండెను చీల్చుకుంటూ వస్తున్న బాధను ఆక్రోశంగా వెల్లడించిన మీనా ముందు నేను నా మనసును పరిచాను.

నిజం మీనా. నువ్వంటున్నది అక్షరాల నిజం. కానీ ఈ దుస్థితికి కేవలం పాప తల్లి తండ్రులనే బాధ్యులను చేయలేం కదా! నిజం చెప్పాలంటే మనం ఉంటున్న ఈ పాడు సమాజమే అందుకు కారణం మీనా. వేల ఏండ్లుగా ఈ సమాజాన్ని పితృస్వామ్యం పట్టి పీడిస్తుందమ్మా. మన ఆదివాసుల్లోనూ దీని విష బీజాలు నాటుకున్నాయి తల్లీ. ఆ పాపానికి కూతుళ్లు, కోడళ్లే ఏం కర్మ! మహిళలంతా ఏ మినహాయింపూ లేకుండా బలవుతున్నారు. కాకపోతే, ఈ లోతులు అర్థంకాని అమాయక మహిళలు పితృస్వామ్య ఆచరణనే కొనసాగిస్తుంటారు. దాని ఫలితమే మన ఈ మున్నీ కష్టాలు. ఈ మున్నీ లాంటి తల్లి లేని మున్నీలు, అమ్మ ప్రేమ కోసం అణువణువునా తన్లాడే ఆడపిల్లలు సమాజంలో కోకొల్లలు. కనీసం ఒంటినిండా గుడ్డకు నోచుకోని, పిడికెడన్నానికి ముఖం వాచి కొంపలో అర్వచాకిరీ చేసే వాళ్లకు మన దేశంలో లెక్కలేదు మీనా. తమ స్వార్థం కోసం మనుషులు ఎంత నైచ్యానికి దిగుతారో మనం ఊహించలేం కామ్రేడ్. వాస్తవంగా పిల్లల్ని సరిగా చూసుకోలేని తండ్రులు వాళ్లకు జన్మనివ్వడం ఎందుకనిపిస్తోంది నాకు'.

చిన్నారి మున్నీకి ఆరేళ్లు దాటలేదు. ఆమెను మనం మన వెంట పెట్టుకోవడానికి పార్టీ అనుమతించదు. పీఎల్‌జీఏ నిబంధనావళి ప్రకారం 16 సంవత్సరాలు పూర్తయినవారే సాయుధం కావడానికి అర్హులు. పిల్లలను మన జనతన సర్కార్ స్కూల్లో చేర్చుదామంటే పోలీసులు వాటిని నడువనివ్వడమే లేదు. మనతో ఈ చిన్నారి అగుపడిందంటే, మనమేదో సంఖ్య పెంచుకోవడానికి చిన్న పిల్లలతో ఆయుధాలు పట్టిస్తున్నామనీ దేశ విదేశీ మీడియా గగ్గోలు పెడుతుంది. ఐక్యరాజ్య సమితి వరకు సమస్య వెళుతుంది. ఇక అనాధల తరఫున వకాల్తా పుచ్చుకొని మనపై రాళ్లు



## 'ప్రజాయుద్ధమే' జయిస్తుంది!

– లాహర్

ప్రజాయుద్ధపు జ్వాలలు
దేశవ్యాప్తంగా దావానలంలా వ్యాపిస్తున్న వేళ
ప్రజా విముక్తి గెరిల్లా సేన
20 ఏళ్ల ఉత్సవాలను
ఆనందోత్సవాలతో జరుపుతున్న వేళ
దోపిడీ పాలక వర్గాలు
మా ప్రజాయుద్ధం గెలువలేదంటూ
నిత్యం మానసిక యుద్ధం చేస్తూ
ఇంటికి రండి, లొంగిపొండంటున్నారు
మరోవైపు ఫోర్స్ సరిపోదు
ఆయుధాలు సరిపోవంటారు
అదనపు బలగాలు కావాలంటారు!
ఆధునిక ఆయుధాలతో
రాకెట్, మోర్టార్ ఆటో తుపాకులతో
గ్రామాలపై, గూడాలపై దండయాత్ర సాగిస్తారు
ఓ పటాక పేలిస్తే
తోకముడిచి పరుగుదీస్తారు
కోయ కమాండోలు, బూబిట్రాప్స్ భయంతో
క్యాంపుల నుండి బయటకు వెళ్లరు
ప్రజాయుద్ధపు ధాటికి అదిరిపోతారు
కాని మీరు గెలువలేరంటూ
నిత్యం ప్రగల్భాలు పలుకుతారు!
దోపిడీ వర్గాలు ఆపరేషన్ 'సమాధాన్'లో

‘ప్రహార్’ దాడులుచేసి
మిమ్మల్ని పూర్తిగా నిర్మూలిస్తామంటారు
అడవంతా జల్లెడపట్టి
ఎర్రతివాచీ పరిచినట్లుగా
పోలీసు క్యాంపులు వేసి
ప్రజాయుద్ధాన్ని అణచివేస్తాం
జనతన సర్కార్‌ను రూపుమాపుతామంటారు!
కాని మీరు సల్వాజుడుం నాయకులు
ప్రజాశత్రువులైన మహేంద్రకర్మకు
ఝీరంఘాటిలో ప్రగతి పటంలో గుర్తించుకోండి!
ఆపరేషన్ గ్రీన్‌హంట్‌కు
గట్టి దెబ్బ ఇచ్చిన
మా ముకురం ఎదురు దాడిని చూడమంటాం!
సాహసోపేతంగా మా పీఎల్‌జీఏ
బలిమెల రిజర్వాయర్‌లో
దాడిచేసి గ్రేహౌండ్స్‌ను హతమార్చిన
మా పోరాట సామర్థ్యాన్ని
బుర్కపాల్‌లో చూయించిన మా యుద్ధ నైపుణ్యాన్ని
సమాధాన్‌కు మినప వద్ద ఇచ్చిన గట్టి జవాబును
మా పీఎల్‌జీఏ పోరాట పటిమను వినమంటున్నాం!
ప్రజాయుద్ధపు గతిశీలతను
దోపిడీ వర్గపు కిరాయి పోలీసు మూకలు
అధికారం చేపట్టిన నాయకులు, అధికారులు
అర్థం చేసుకోలేరు!
నేడు ప్రపంచవ్యాప్తంగా
కొరోనా మహమ్మారి తదుపరి



పెట్టడం లేదు. ఆయనా మానవ మాత్రుడే కదా! సాటివారి పట్ల నవనీతం లాంటి మనసుండబట్టే మావోయిస్టులమయ్యాం. ప్రపంచ బాధే మా బాధగా మలచుకున్నందుకే మాకు ఈ ‘వనవాసం’ తప్పడం లేదిపుడు. ఇలాంటి సున్నిత మనస్కులు ఈ కుళ్లిన సమాజంలో ఉండకూడదనేమో కానీ మాపై యేడాది గడువుతో *‘ప్రహార్’* దాడి మొదలైంది. నాలో నేను, నన్ను నేను విశ్లేషించుకుంటుంటే, మాలో ఆ ప్రాంత భాష తెలిసిన నాకన్నా వయసులో పెద్దదైన మా సోనీదీదీ రెండడుగులు ముందుకు వేసి ఆ పాప వద్దకు చేరుకొని ‘బుజ్జీ, ఒంటరిగా ఎటెళ్తున్నవమ్మా’ అంటూ తల్లి మనసుతో మమకారంగా కనుక్కొంది.

చిన్నారి మా అందరి ఆలోచనలను పటాపంచలు చేస్తూ ముసినవ్వుతో ‘మీ దగ్గరికే వచ్చానక్కా’ అంటూ బంతి మా కోర్టులోకే విసిరే సరికి ‘అబ్బా’, అని పైకి అనేవాళ్లు అనేసినా అనకుండా మనసులో అనుకోని వారు మాత్రం లేరు. ఇక మరో ప్రశ్న సోనీదీదీ అడగక తప్పలేదు.

‘మున్నీ, మా దగ్గరికి ఎందుకమ్మా’ అంటూ మరింత మురిపెంగా పాపను అక్కున చేర్చుకొని మా సోనీదీ అడిగింది. .(దండకారణ్యానికి తెలుగు సంస్కృతి దిగుమతి అవుతున్నట్టే, అన్నల్ని ‘దా’ గా, అక్కల్ని ‘దీ’ గా వ్యవహరించడం ఝార్ఖండ్‌కు దిగుమతైన బంగాలీ సంస్కృతి)

ఆ పాప ఇక తన వృత్తాంతాన్ని నింపాదిగా చెప్పసాగింది. ‘నేను మీతోనే ఉంటాను. నన్ను ఉంచుకోండి’ ఆ మాట విన్న నా కళ్ల నుండి జలజలా కన్నీరు కారసాగింది. పాప చెపుతూనే పోతుంది. ‘నాకు మా అమ్మ లేదు. మా అమ్మ నా చిన్నపుడే చనిపోయిందట! మా నాన్న మరో అమ్మను తెచ్చిండు. కానీ ఆ చిన్నమ్మ నన్ను అమ్మలా చూడడం లేదు. ఇంట్లో చాకిరంతా చేస్తాను. అయినా, చిన్నమ్మ నన్ను రోజూ బాదుతునే ఉంటుంది. తిండి కూడ నాకు కరువే’ అని ఆ చిన్నారి చెపుతుంటే దాని అవతారమే అవన్నీ చెప్పకనే చెపుతున్నాయనీ నా మనసులో నేననుకున్నాను.

‘మా నాన్న ఆ అమ్మను ఏమనడు. నా ఈ బాధ చూసి మా మామ నన్ను తనతో వాళ్లింటికి తీసుకెళ్లాడు. అక్కడా మా అత్త మా అమ్మకన్నా మెరుగ్గా చూసేదేమీ కాదు. మామా ఇంట్లోనూ దెబ్బలు తప్పేవి కావు. కడుపు నిండా అన్నమైనా దొరికేది కాదు’ శరీరం దెబ్బలు భరిస్తుంది కానీ కడుపు ఆకలి భరించదుగా అన్పించింది నాకు. ఆ పాప చెప్తున్న మాటలు నాలో అనేక ఆలోచనల దుమారాన్ని లేపుతూ నా మనసును కకావికలం చేస్తున్నవి.

‘ఇక నేనెక్కడికి వెళ్లాలి!? ఎవరితో ఉండాలి!! నాకు ఏమీ అర్థమవడం లేదు’ అంటూ ఆగిన ఆ చిన్నారి కళ్ల నుండి ఆగకుండా కన్నీళ్లు కారుతునే ఉన్నవి. మనసున్న వారెవరైనా చలించిపోవల్సిందే, ఆ బుల్లి బుల్లి మాటల వెనుక దాగిన బడబాగ్నుల్ని అర్థం చేసుకోగలిగితే!

పాప మాటలకు చలించిపోయిన నేనూ, మీనా మా భావాలను ఒకరితో మరొకరం

ముక్కున వేలేసుకొని చూస్తున్నవారూ లేకపోలేదు. ఆ చిన్నారి దగ్గరవుతుంటే ఆమె ముఖం మా అందరికి మరింత స్పష్టంగా అగుపడుతోంది. పాప ముఖంపై గాయాలున్నవి. పాత గాయాల మచ్చలూ పాప ముఖాన్ని కమ్మేసినవి. ఒంటి మీది గుడ్డలు చిరిగిపోయి ఉన్నవి. ఇక జుట్టు చూస్తుంటే దాన్ని సంస్కరించేవాళ్లు పాపకు కరువయ్యారన్న ఫీలింగ్ చూస్తున్నవారికి అట్టే కలుగుతుంది. అమ్మాయి ఆకారం చూస్తుంటే ఎంతో దైన్యంగా ఉంది. ఆ పిల్ల ఎదుగుదలకు కావలసిన పౌష్ఠికాహారం కరువయ్యాయనీ ఎవరూ చెప్పాల్సిన అవసరమే లేదు. ఆ పిల్ల ఒంటి మీద చలిని కాపాడడానికి చిరిగిన ఫ్రాక్ లాంటిదే ఓ శాలువా ఉంది. ఆ పాపను చూస్తుంటే ఈ ప్రపంచం మీది పేదరికమంతా తానే మోస్తున్నట్టుంది. 24 జనవరి జాతీయ బాలికా దినం సందర్భంగా ఈ పాపను ప్రదర్శనకు పెడితే లేద సెల్ఫీ క్రేజీ పెంచుతున్న మోదీజీ ఈ అమ్మాయితో దిగిన ఓ సెల్ఫీ ట్వీట్ చేస్తే ఆయన ప్రతిష్ట గత ఏ ప్రధాన మంత్రి నోచుకోని విధంగా విశ్వాంతరాలలో, పృధ్విపై దశ దిశల వ్యాపిస్తుందనిపించింది నాకు.

మా మధ్యకు చేరిన చిన్నారిని సోదర కామ్రేడ్సంతా చాలా సానుభూతితో చూస్తున్నారు. మాలో కూడ బాల్యంలో ఆ దీనావస్థను అనుభవించినవారు ఉన్నారు. వాళ్ల కళ్లు చెమ్మగిల్లడం నాకు స్పష్టంగా అర్థమైంది. ఆ అమ్మాయిని చూస్తున్న మాలో ఎన్నెన్నో ప్రశ్నలు పొటమరిస్తున్నాయి. వాళ్లందరిలాగే నేనూ విస్తుపోక తప్పడం లేదు. నా ఆలోచనలు ఎక్కడికో వెళ్లిపోయాయి. నా పల్లె, నా బాల్యం, నాకు తెలిసిన నా అన్నవాళ్లు ఎవరూ లేని అనాథలు నా ఆలోచనలలో నిండిపోయారు. మేం ఆదివాసులం, అర్ధనగ్న జీవితాలంటూ కలాలు సాగించే కవుల కలం ఆకలి తీర్చే జీవితాలు.....అపార ప్రాకృతిక వనరులకు అడవులు నిలయమంటూ పొగిడే జగం మిధ్యావాదులకు కొదువ లేదు. మమ్మల్ని మూలవాసుల స్థానం నుండి వనవాసుల స్థాయికి దించిన దుష్ట బ్రాహ్మణవాదం మా అడవులను, మమ్మల్ని క్షణ క్షణం బలితీసుకుంటు న్నాయి. ఆయనెవరో బ్రిటిష్ పెద్దమనిషి మాత్రం భారతదేశం సుసంపన్నమైనదే, కానీ భారతీయులు పేదవారని కారణాల్లోకి వెళ్లండని కవి మనసుతో చెప్పింది స్కూల్లో చదువుకున్నది ఎందుకో ఆ అమ్మాయిని చూడగానే గుర్తొచ్చింది. నా పక్కనే ఉన్న మా మీనా రెండడుగులు నా వైపు వేసి ముందుకు వంగి.......

'అక్కా ఆ చిన్న పిల్లా.... ఇంత పెద్ద అడవిలో..... ఒంటరిగా వచ్చింది కదూ'....అంటూ తన ఆశ్చర్యాన్ని నాతో షేర్ చేసుకుంది.

మీనా నాకన్నా వయసులో చిన్నది. పదే పదే అక్కా అంటూ ఆ చిన్నారి గురించి తన ఆలోచనలు నాతో పంచుకుంటున్నది. నేనూ ఊం....ఊం.....అంటూ వింటూనే రెప్పార్పకుండా ఆ బాలినే చూస్తున్న.

మా ప్రయాణం నిలిచిపోయింది. ఎండ వేడెక్కుతుంది. కమాండర్ సైతం వెళ్దామని తొందర



సామ్రాజ్యవాదపు ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రమై
పీడిత, తాడిత ప్రజలు
రైతులు, కార్మికులు, మహిళలు, దళితులు
ఆదివాసీలు, విద్యార్థి, యువకులు
తమ బాధలకు, ఇక్కట్లకు విముక్తి మార్గమైన
విప్లవోద్యమపు ఉదయ భానుని
ఎర్రటి గోళాన్నే చూయిస్తున్నారు.
ప్రజాయుద్ధభేరి నాదాలను
వింటున్నారు పల్లవి పాడటానికి!
తోడురావటానికి సిద్ధమౌతున్నారు!
బైలడిల్లా పర్వత శ్రేణులు మొదలుకొని
మాడ్ కొండల మీదుగా
సరండా అడవుల వరకు
తూర్పు కనుమలు మొదలుకొని
హిమాలయ పర్వతాల నుండి
పశ్చిమ కనుమల వరకు
పీఎల్‌జీఏ మార్చింగ్ పాట పలుకుదాం!
ప్రజలే తప్పక గెలుస్తారని
ప్రజాయుద్ధమే జయిస్తుందని
భూనభోంతరాలు మారుమోగేలా నినదిస్తూ
ముందుకే మునుముందుకే సాగుదాం!
(నోట్: పీఎల్‌జీఏ 20వ వార్షికోత్సవాల సందర్భంగా రాసిన కవిత)

ఇది కథ కాదు

# ఒక చిన్నారి

హిందీ మూలం: బాలీ

అనుసృజన: సాధన

**(-ఈ యధార్థ గాధ దేశంలోని ఒక గెరిల్లా జోన్‌లో వాస్తవంగా జరిగింది. ఆ వాస్తవ ఘటనకు ఒక మహిళా గెరిల్లా అక్షర రూపమిచ్చింది).**

వసంత ఋతువు ప్రవేశించింది. వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. మధ్య రాత్రి నుండి తెల్లారి ఉషోదయం వరకూ చలిగా ఉంటూ చద్దర్ కప్పుకుంటే బాగుండుననే ఫీలింగ్ కలుగుతుంటే తెల తెలవారుతుండగా సూర్యోదయంతో ఉదయభానుడి లేలేత కిరణాలు క్రమంగా వేడెక్కుతూ పోతుంటే పెరుగుతున్న ఉష్ణోగ్రతతో శరీరానికి ఉబ్బరింత మొదలవుతోంది. చలికి అడవులలోని సెలయేళ్లలో ఊటలు తగ్గుతుండగా, చెట్ల ఆకులు పసుపు రంగులోకి మారిపోతూ అపుడే అక్కడక్కడ ఒక్కొక్క ఆకు కొమ్మల నుండి రాలడం మొదలైంది. తొలకరి వర్షాలతో మొలచి పెరుగుతున్న గడ్డి ముదురు ముఖం దాలుస్తోంది. తొలకరితో పచ్చరంగు సంతరించుకొని ముస్తాబైన అడవి తన అందాన్ని గ్రీష్మానికి చూపాలనుకోకపోవడంతో దాని వన్నె తగ్గుతోంది. ఆకురాలు కాలం శతృవుకు తన మనుషుల వేటను కొనసాగించడానికి ఎంతో అనువైన కాలంగా ఉంటుంది. అందుకే సైనిక విశ్లేషకులు, అపార అనుభవాన్ని గడించిన పోలీసు ఉన్నతాధికారులు ఈ కాలంలోనే కమ్యూనిస్టు గెరిల్లాలను రూపుమాపడానికి ఎంతో అనుకూలంగా ఉంటుందనీ తమ ప్రహార్ దాడుల రూపకల్పనకు పూనుకున్నారు. వేలాది సైనిక బలగాలతో సమరభేరీ మోగించారు. సైనిక కేంపెయిన్ ప్రారంభమైంది.

పోలీసులు ప్రారంభించిన ప్రహార్ దాడి మధ్యనే మా గెరిల్లా దళానికి పార్టీ ఒక అత్యంత ముఖ్యమైన పనిని అప్పగించింది. దీని కోసం కొంత నిలకడగా ఉండి పనులు పూర్తి చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. కానీ, చుట్టిముట్టి అణచివేసే దాడుల మధ్య ఒకే దగ్గర ఎక్కువ రోజులు ఉండడం కూడ ఆత్మహత్యా సదృశ్యంగానే ఉంటుంది. రెండు, మూడు రోజులకు ఒకసారి మకాంలు మార్చుకుంటూ పనులు పూర్తిచేసుకోవలసి వస్తోంది. అందులో భాగంగానే ఆ రోజు కూడ మా మకాం మార్చుకునే కార్యక్రమంలో భాగంగా మా ప్రయాణం సాగుతోంది. మేం మారాలనుకున్న కొత్త మకాం కాస్తా ఎక్కువ దూరంలో ఉండడంతో సాయంత్రం ఐదు గంటలకే కామ్రేడ్సందరూ తిని బయలుదేరారు. రాత్రి రెండు గంటలవరకూ మా ప్రయాణం సాగింది.



ఏకధాటిగా అంత దూరం, అందులోనూ రాత్రివేళ, వెలుతురు సహాయం లేకుండా నడిచేసరికి అందరూ అలసిపోయారు. చేరాల్సిన మకాం మాత్రం ఇంకా చేరలేదు. అక్కడికి చేరాలంటే మరో రెండు గంటలు నడవాల్సిందే! కానీ, మేం వెళ్లాల్సిన మకాంకు దగ్గరి ఊరికి మాత్రం చేరుకున్నాం. ఆ స్థితిలో ఇంకా నడవడం అంటే అందరికి ఒక పరీక్షలాగే ఉంది. ఈ విషయాన్ని గమనించిన మా కమాండర్ అక్కడే కాసేపు విశ్రాంతి తీసుకొని ఉదయాన్నే తిరిగి నడక సాగిద్దామని నిర్ణయించాడు. దానితో కామ్రేడ్సంతా తమ బరువులు దించుకొని సేద దీర సాగారు. ఆ ఊరి పరిసరాలలోనే తాత్కాలిక మకాం చూసుకొని, గెరిల్లా నియమం ప్రకారం వెంటనే తమ తమ ఫైరింగ్ ఆర్క్‌లు చూసుకొని పాలీత్తీన్ షీట్లు పరుచుకొని నిద్రకుపక్రమించాం. ఎంత అలసటైనా, ఎంత రాత్రి అయినా, ఎంత లోతట్టు అడవైనా యుద్ధ నియమం ప్రకారం సెంట్రీ ఉండాల్సిందే! ఇంకేం? ఎవరి సెక్షన్‌వాళ్లు వాళ్ల సెంట్రీలను నియమించుకున్నారు.

ఆ రోజు పున్నమి. ఆకాశంలో నక్షత్రాలు మిణుకు మిణుకుమంటుంటే, ఆ ప్రాంతమంతా పున్నమి చంద్రుడి వెలుతుర్లలో పిండి ఆరబోసినట్టుగా ఉంది. రెండు గంటలు గడిచే సరికి ఊరి కోళ్లు కూయడం మొదలైంది. ఇంకేం, అవి మునిమాపు వేళ ఎప్పుడు పడుకున్నాయో కానీ, వాటి విధిగా అవి అందరికీ తెల్లారుతుందన్న సంకేతాలను తమ కూతలతో వినిపిస్తున్నాయి. పల్లె ఆడపడచులకు ఆ కూతలే పనికి పురమాయిస్తుంటాయి. పొద్దుతో పోటీ పడే శ్రమజీవులకు ఉదయాన్నే వినిపించే కోడి కూతల నుండి రాత్రి వేళ ఆకాశంలో అగుపడే గోరుగొయ్యలే గడియారంలా వారి పనులకు సమయాన్ని నిర్ణయించే పని చేస్తుంటాయి. ఇంట్లో తల్లులతో పాటు ఆడ పిల్లలు కూడ ఆ ఉదయాన్నే ఏ కాలమైనా లేవాల్సిందే. మున్నీ కూడ బహుశా ఆ టైంలోనే లేసి ఉంటుంది. ఊరి పరిసరాలలోనే మేం మకాం వేయడంతో ఆ పాప మా రాకను పసి గట్టి ఉంటుంది.

ఉదయాన్నే లేచిన కామ్రేడ్సంతా తమ తమ సామానులు సర్దుకొని యధావిధిగా నడకకు సిద్ధమవుతుంటారు. మేమూ మా ముందరి గమ్యానికి వెళ్లడానికి వీపుకు కిట్లు తగిలించుకొని బయలుదేరాం. నడుస్తూ పోతున్న మా దళానికి కొద్ది దూరంలోనే ఒక చిన్న పాటి కొండ తగిలింది.ఆ కొండ చిన్నదే కానీ, నిటారుగా ఉండడంతో ఎక్కేసరికి అలసటతో మొసపోయక తప్పలేదు. కమాండర్ కూడ అలసిపోయాడు. దానితో, కాసేపు విశ్రాంతి తీసుకొని వెళ్దామని కమాండర్ కాషన్ ఇవ్వడంతో అంతా ఎక్కడివారక్కడే కూచుండిపోయారు.

దూరంగా ఒక ఐదారేళ్ల చిన్నారి మా వైపు వస్తున్నట్టుగా గమనించాం. ఆ పాప వెంట వేరే ఎవరూ లేరు. మాకు తెలిసిన ఆ గ్రామస్థులు కూడ పాప వెంట ఎవరూ రావడం లేదు. అంత దట్టమైన అడవిలో ఆ పాప వెంట ఎవరూ తోడు లేకుండా ఒంటరిగా మా వైపు రావడం చూస్తున్న మేమంతా విస్తుపోక తప్పడం లేదు. అందరి కనుబొమ్మలు ముడుచుకుంటున్నాయి.

ప్రహార్‌ల నుండి ఎవరికి ఎలాంటి విముక్తి లభించదు.

నోటు: ఝార్ఖండ్‌లో పీఎల్‌జీఏ గెరిల్లాలకు ఎదురైన ఒక వాస్తవ ఘటనకు అక్షర రూపం ఇది. మున్నీలను మనమే చేరదీయాలి. మున్నీలను మనమే కాపాడుకోవాలి. చిదిమివేస్తున్న వారి బాల్యాన్ని మనమే తీర్చిదిద్దాలి. మున్నీల భవిష్యత్తు విప్లవోద్యమంతోనే ముడిపడి ఉంది. ఏ జాతీయ బాలికా దినాలు మున్నీలను పరిరక్షించలేవనీ, ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లు తేటతెల్లం చేస్తోన్నవి. వెట్టి చాకిరీ విముక్తి కోసం నోబుల్ బహుమతి గ్రహీతల వద్ద మున్నీల జీవితాలకు శాశ్వత పరిష్కారాల మార్గాలు ఏవీ లేవు. విముక్తి పేరుతో ఈ దుర్నీతి వ్యవస్థకు వారిని శాశ్వితంగా కట్టిపడేయడం తప్ప. దోపిడి ఉన్నంత వరకు, పితృస్వామ్యం ఉన్నంత వరకు మన చుట్టూ మున్నీలు ఉంటునే ఉంటారు. వారి విముక్తి కోసం చేసే ప్రతి ప్రయత్నాన్ని ప్రహార్‌లు అడ్డుకుంటునే ఉంటాయి. వాటిని శాశ్వతంగా ఓడించేవరకూ మనకు మున్నీలు ఎదురవుతూనే ఉంటారు. శతృవు చేసే దుష్ప్రచారాన్ని లెక్కచేయకుండా సోనీ దీదీలు వారిని చేరదీస్తునే ఉంటారు.

~ ✶ ~

విప్లవంలో విధ్వంసం, నిర్మాణం రెండూ ఉన్నట్టే
విప్లవ సాహిత్యంలో కూడా ఉంటాయి.
విప్లవ సాహిత్యోద్యమం సామ్రాజ్యవాద, ప్రపంచీకరణ,
హిందుత్వ శక్తుల భావజాలాన్ని ధ్వంసం చేయాలి.
అదే సమయంలో నూతన ప్రజాస్వామిక శక్తుల
ఆవేదనకూ, ఆశలకూ అక్షరరూపం కల్పించాలి.
ఇది నేటి తక్షణ ఆవశ్యకత.